ఆంధ్రసచిత్ర వారపత్రిక

17-4-70

40 పై



CHAKRAVARTHI CHITHRA

చక్రవర్తి చిత్రసమర్పించు

మరోప్రపంచం

నిర్మాతలు: అక్కినేని - ఆదుర్తి దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు



శ్రీపిలింస్

NVKR

ఉత్తరాలు

కథలు


మీరు యీమధ్య ప్రచురించిన "బ్రెయిన్ డ్రెయిన్ కథ. . . . . ." అనుకథ చాలా బాగుంది. రచయిత శ్రీ శర్మ ఉన్నదున్నట్లు సున్నితమైన హాస్యంతో చెప్పారు. వారికి, ప్రచురించిన మీకు మా ధన్యవాదాలు. అయితే నేను యిక్కడ రీసెర్చి లైఫ్ ఎలా వుంటుందో రాయదల్చుకున్నాను. దానినిబట్టి మాలాంటి వాళ్ళు ఫారిన్ పోవాల్సి ఎందుకు కోరుకుంటారో, రీసెర్చి చేయాలంటే ఎందుకు భయంగా వుంటుందో తెలుసుకోవచ్చు.

మనదేశంలో రీసెర్చిని అభివృద్ధి చేయాలని రెండు సంస్థలు పెట్టేరు. ఒకటి సి. యస్. ఐ. ఆర్., రెండు యు. జి. సి. సంస్థ. వీళ్ళపని రీసెర్చి చేయాలని వున్నవాళ్ళకి స్కాలర్‌షిప్స్ ఇవ్వడం, యూనివర్శిటీస్‌కి రీసెర్చికి ధనసహాయం చేయడం, రీసెర్చిలాబ్స్ కట్టడం మొదలయినవి. వీళ్ళ యిచ్చే స్కాలర్‌షిప్స్ సంఖ్య చాలా లిమిటెడ్. అందుచేత రీసెర్చి చేద్దామని అని అనుకున్న వారందరికీ యీ స్కాలర్‌షిప్స్ రావు. అయితే గైడ్స్ ఇన్‌ఫ్లూయన్స్‌ని బట్టి వస్తూ వుంటాయి. వీళ్ళు యూనివర్శిటీలకి యిచ్చేవి చాలా తక్కువ వుంటాయి. అందుచేత ఎవరైనా రీసెర్చి చేద్దామని ముందరకి వస్తే వాళ్ళకి స్కాలర్‌షిప్స్ యిచ్చేవాళ్ళు లేరు. కొన్ని యూనివర్శిటీలలో యం. యెస్సి ప్యాసయ్యి రీసెర్చి చేయాలని ముందుకు వస్తే యిచ్చేది రు. 150. దానినిబట్టి మన యూనివర్శిటీలు ఎంత అధ్వాన్న స్థితిలో ఉన్నాయో తెలుస్తుంది. యీ మాటయాభయి రావడానికి కూడా చాలా తంటా వుంటుంది. దీనిని చూసి ఎవరైనా మంచి స్టూడెంట్, రీసెర్చిమీద ఇష్టం ఉన్నవాడూ ముందరకు రాగలడా! అయితే యీ యూనివర్శిటీలు చాలా గొప్పగా చెప్పుకుంటాయి వాళ్ళదగ్గర జరిగే రీసెర్చిని గురించి. నీళ్ళ దగ్గర ఏదైనా రీసెర్చి జరుగుతుందంటే నేను పేర్కొన్న పై సంస్థల ధర్మం మూలాన్ని.

రీసెర్చి స్కాలర్ లైఫు విచిత్రంగా వుంటుంది. అతనికి స్కాలర్‌షిప్ నాలుగు నెలలకు ఒకప్పుడు, ఆరు నెలలకు అంతా ఒకసారి వస్తూ వుంటుంది. నెల నెలా జీతం రాకపోతే ఎంతకష్టంగా వుంటుందో అందరికీ తెలుసు. ఇంక రీసెర్చి స్కాలర్ పరువు, అభిమానం మొదలయినవి ఏమైనా వుంటే అవన్నీ కాశీలో వదిలేసి మరీ జేరాలి రీసెర్చిలో. తన గదిలో చిన్నపని జరగాలన్నా [ఊడవడం మొదలయినవి], తనబిల్స్ ప్యాసవ్వాలన్నా, తన స్కాలర్‌షిప్ రావడంలో నుగులు, లేకుండా చూసుకోవాలన్నా, వర్కుషాప్స్‌లో పని జరగాలన్నా, యీరీసెర్చిస్కాలర్స్‌ప్యూన్ దగ్గరనుండి వైస్‌ఛాన్సలర్ వరకు అందరి కాళ్ళూ పట్టుకోవాలి. ఇకపైగా క్లరికల్ జాబ్ చాలా చేయాల్సి వుంటుంది. యీ రీసెర్చి స్కాలర్స్ అటు స్టాఫులోకిరారు, ఇటు స్టూడెంట్స్‌లోకి రారు. మధ్యములు. అందుకే వీళ్ళంటే గౌరవం అనేది ఎక్కడా వుండదు. యిచ్చే స్కాలర్‌షిప్ సాధారణంగా మూడేళ్ళు వుంటుంది. ఇందులో సగం టైము వీళ్ళచుట్టూ వాళ్ళచుట్టూ తిరగడంలోను, ప్రాబ్లమ్ సెటిల్ చేసుకోవడంలోనూ సరిపోతుంది. అందుకే రీసెర్చి స్కాలర్ లైఫు హోపర్‌బర్డెన్ లైఫు. నిత్యచింతతో బతుకుతాడు. దీనికితోడు ఇండియాలో ఉన్న రీసెర్చి గైడ్స్ 80 శాతం సరిగా వుండరని ప్రతీతి. [ఇది కరెక్టు కాకపోవచ్చు.] వీళ్ళలో చాలా మందికి రీసెర్చి చేసినంత మాత్రాన్న వాళ్ళకేం లాభాల్రావు. వాళ్ళకి పై పోస్టులు కావాలంటే కావల్సింది రికమెండేషన్‌నే. అందుచేత వీళ్ళు సరైన శ్రద్ధ తీసుకోరు.

పోని ఇంత కష్టపడి, రాత్రింబగళ్ళు పనిచేసి

Family members have different hobbies.
Yet they all spend time with
MAGAZINES
every day



Which other medium attracts all ages and all tastes so unfailingly?

Reading is a good habit parents try to encourage. Today it is easier to do this because there are Newspapers and Magazines which cater to all interests and levels of education and to all pockets

So, while the head of the home is deep in the columns of his Financial Magazine, his missus is learning a new knitting pattern from her favourite women's magazine. Junior Miss of course wants to keep up with the world of films and glamour, while you can't tear her brother away from his all-absorbing 'Comics'.

Newspapers and magazines are a world within this world and mean so much to so many. Your selling message has the best chance of reaching every literate family unit at all possible levels of age, income, interests and education.

There is a newspaper or magazine to reach every reader in his language at the lowest cost per thousand

Address through the Press —it costs far less

IENS

Inserted in the interest of providing information for better advertising value by
THE INDIAN & EASTERN NEWSPAPER SOCIETY

everest/180a/IENS

ఉత్తరాలు

పి హెచ్ డి. సంపాయిస్తే వాళ్లకు దొరికేది ఏమిటి? వీళ్ళకు సరైన ఉద్యోగాలు వుండవు. వున్నా వాటికి రికమెండేషన్లు కావాలి మన దేశంలో కొన్ని రీసెర్చి లాబ్స్ వున్నాయి వీటిలో వుద్యోగాలు కావాలనుకుంటే, రావాలనుకుంటే, పెద్ద రికమెండేషన్లు వుండాలి సెలక్షను బోర్డులో మన వాళ్ళు ఎవరైనా వుండాలి వీటిని వదిలితే బయట దొరికేవి లెక్చరర్ జాబ్స్ వీటికి పరిశీలనా అధికారులు రీసెర్చి అంటేను, సైన్సు అంటేను సరిగ్గా తెలిసిన మినిస్టరులు, మాట్లాడ్డం కూడా చేతకాని, కాస్త కూడా సభ్యత చూపించని జిల్లా పరిషత్తు ప్రెసిడెంట్లూ, కొందరు రాజకీయవేత్తలూ, వర్తకులు మొదలయినవారు ఇంక ఇక్కడ ఎంత అందంగా సెలక్షను చేసుకుంటారో చెప్పక్కర్లేదు

ఇలాంటి పరిస్థితుల్లో ఇండియాలో రీసెర్చి చేయడానికి ఎవడు సాహసిస్తాడు? నాలాంటివాళ్లకు రిసెర్చి చేయడానికి విదేశాలకు పోవాలని ఎందుకు వుండదు. అంతేకాదు మళ్ళీ రావడానికి కూడా భయం వేస్తుంది.

భవానీశంకరం[రీసెర్చిస్కాలర్] [హైదరాబాదు]

* * *

* జవాబు

నా రచన బ్రెయిన్ — డ్రెయిన్ చదివిన పాఠకులలో ఇద్దరో ముగ్గురో మాత్రమే పత్రికా ముఖంగా ఉత్తరాలు వ్రాసినా చాలామంది వ్యక్తిగతంగాను, ఉత్తరాల ద్వారాను వారి భావాలను తెలియజేసారు. అందులో విద్యార్థులు, నిర్దేశకులు [గైడ్లు] కూడా ఉన్నారు దరిదాపుగా వీరందరు కూడా వారిపేరచ్చయి పెద్దవాళ్ల దృష్టిలోకి వెళ్లటం ఇష్టంలేనివాళ్లే

నాకు తొమ్మిది సంవత్సరాలుగా దేశంలో జరుగుతున్న రీసెర్చితో పరిచయం ఉంది. పోతే గత రెండు సంత్సరాలుగా నేను విద్యార్థి దశ గడిచి నిర్దేశకుడిగా ఉంటున్నాను అందుచేత ఉభయ పక్షాలవారి ఉద్దేశాలు తెలుసుకోడానికి అవకాశం కలిగింది అయితే నా రచనలో బాధ్యతాయుతులైన రీసెర్చి స్కాలర్స్, స్వార్థపరులైన నిర్దేశకుల గురించే మాత్రమే వ్రాసాను అందుచేత నేను నాణానికి రెండోవైపు కూడా చూపించి ఉండాల్సిందని సాటి నిర్దేశకులు చివాట్లు వేశారు

1967వరకు అమెరికాకు ఇమిగ్రేట్ అయిన వారిని చూస్తే అందులో 80 శాతం విద్యార్థులుగా దేశం వదిలినవాళ్లే ఇక్కడ రీసెర్చికి సరియైన అవకాశాల్లు లేకపోవడంచేత, అధికారులకి విదేశీ డిగ్రీల మీద మోజు తగ్గకపోవడంచేత ఎక్కువమంది పై దేశాలకి వెళ్తున్నారు. వాళ్ల కారణాల్లో అక్కడి ఉద్రేకపూరితమైన వాతావరణం అక్కడనుంచి కుటుంబానికి ఎక్కువ డబ్బు పంపడానికి వీలవడం మొదలైనవి ఉన్నా దేశంలో పలుకుబడిగల సగటు వ్యక్తులు పెద్దపదవులు అలంకరించటం, శక్తిమంతుల నిస్సహాయత, నిస్పృహ, అన్నింటికంటే ముఖ్యముగా తమతో అనుసరణ ఉన్నట్లు దేశం ప్రవర్తించక పోడం, నిజమైన 'పని' చెయ్యటానికవకాశం లేకపోవడం ముఖ్యం.

డ్రెయినయే వాటిల్లో ఎక్కువగా విద్యార్థుల డ్రెయిన్ ఉండటం చేత వారి ఇబ్బందుల గురించి మాత్రమే వ్రాసాను. వారికి దేశం కల్పించలేకపోతున్న సరైన వాతావరణం గురించి వ్రాసాను నేను అతిశయోక్తులు వాడానని ఉపోద్ఘాతంలో చెప్పుకున్నది, చెప్పిన విధానంలోనే కాని చెప్పిన విషయంలో కాదని మనవి చేస్తున్నాను.

ఉదాహరణకి నెలనెలా స్కాలర్‌షిప్పులు రాక రిసెర్చి స్కాలర్సిబ్బంది పడటం అప్పులు ముష్టెత్తడం సర్వసాధారణం కాని కిళ్ళీబడ్డీ దగ్గర ముష్టెత్తడం అతిశయోక్తి కొత్తగా చేరిన విద్యార్థులని తమ గొడుగులోకి తీసుకోవాలని పబ్లిష్ ఆర్ పెరిష్ సూత్రం వర్తించే సంస్థల్లో గైడ్లు తాపత్రయం పడటం సర్వసాధారణం [అధికారంలో ఉన్నవారికి చాలా ఎక్కువమంది, చిన్నవాళ్లకి అతి కొద్దిమంది స్టూడెంట్సుండటం సాధారణం] అయితే ఆడపిల్లల ద్వారా ప్రచారం చేయించటం అతిశయోక్తి రెండు మూడు పాతపేపర్సులోని విషయాలు కలిపి కొత్త పేపర్లు వ్రాయటం 'పేపరు మిల్లు' తిప్పేవారి ఆచారం ట్రేసింగ్‌షీటు పద్ధతి అతిశయోక్తి ఫారిన్ జర్నల్సులో పడ్డ పేపర్లకెక్కువ విలువనివ్వటం నిజం మారకం రేటు అతిశయోక్తి

అయితే రిసెర్చి స్కాలర్సంతా మంచివాళ్లు' అని నిర్దేశకులంతా చెడ్డవాళ్ళు అని నేను మాత్రం ఎల్లా అంటాను వెళ్ళిపోతున్న వాళ్ల కారణాలు వ్రాసాను అంతే! ఇంకా దేశంలో శక్తున్న నిర్దేశకులు రిసెర్చి స్కాలర్సు మిగిలున్నారు కనుకనే దేశంలో రిసెర్చి యింకా సాగుతోంది అయితే శక్తున్న నిర్దేశకులకి ఉత్సాహం ఉన్న రిసెర్చి స్కాలర్స్ కాక వారివంతుకి 'రిసెర్చిని స్టాప్‌గాప్'గా వాడుకునే విద్యార్థులు రావటం 'వారికి చెంచాలతో తినిపించాల్సి రావటం' కూడా అప్పుడప్పుడు జరిగి నిర్దేశకుల దృష్టి కూడా విదేశాలవైపు తిరిగేలా చేస్తుంది నిర్దేశకుడెంత తక్కువ సహాయం చేస్తే రిసెర్చి స్కాలర్స్ అంతగా స్వంతకాళ్ళపై నిలబడగలుగుతారనేది సత్యమే అయినా అంత సదుద్దేశంతోనే నిర్దేశకులు సహాయం చెయ్యటం మానేస్తున్నారా? అన్నది ప్రశ్న.

డా. కె. వి. ఎస్. శర్మ,
లెక్చరర్, సివిలింజినీరింగ్ శాఖ
ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సు బెంగుళూరు

* * *

నేల నింగి కథ వాస్తవానికి చాలా దగ్గరగా ఉన్నది రచయిత రసజ్ఞ గారికి నా అభినందనలు కార్టూనులు చాలా బాగున్నవి. 'పిచ్చివాళ్ళ లోకం' చాలా బాగుంది 'అపరాజిత' సీరియల్ అద్భుతముగా ఉన్నది

చెన్నాడి మహేశ్వరరెడ్డి, [ఆలత్తూరు]

* * *

వేణుగోపాల్‌గారి 'వంచన' కథ చాల బాగుంది వంచన కథలో రచయిత గోవిందుకు అన్యాయంగా ఉన్న ఒక కన్నును పోగొట్టాడు గోవిందుకు కండ్లుండి వుంటే కథ చాలా రసవత్తరంగా నడిచేది.

ఆర్. నాగరాజు, అయిజ.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 17—4—'70
శ్రీ సాధారణనామ సం॥ చైత్ర శుద్ధ ఏకాదశి
సంపుటము : 63 సంచిక : 31

స్థాపితము:
1908


ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26 00
6 మాసముల చందా	13 00
3 మాసముల చందా	6 50

విషయానుక్రమణిక


రాజ్యసభ ఎన్నికల విషయంలో
ఆంధ్రలో జరిగిన
బహుమతి
అతని నోరు మూయించేదెట్లా?
కొత్త కాంగ్రెసు
యువ తుర్కులు
భూమి గరిష్ట పరిమితి
కనిష్ట పరిమితి
పుండు మీద
జ్యోతిబాసుపై హత్యా ప్రయత్నం

రాజ్యసభ ఎన్నికలు, డబ్బుసంచులు, గెలుపు...

"రాజ్యసభ ఎన్నికలలో డబ్బు సంచుల ప్రభావం" అని పురోగమన వాది అయిన ఒక ఢిల్లీపత్రిక అన్నది. కాంగ్రెసు పార్టీలో రెండుపక్షాలూ వోడిపోయి, రెండు కమ్యూనిస్టు పార్టీలవారూ తమ పరిస్థితిని అభివృద్ధి చేసుకున్నారని [కుడిపార్టీ ఒక సీటు, ఎడమపార్టీ మూడుసీట్లు] ఈ పత్రికే అన్నది. మరి డబ్బు సంచులు ఎవరివి? రష్యావా లేక చైనావా?

అధికారంలో ఉన్న కాంగ్రెసువారి బలం రాజ్యసభలో 97 నుంచి 83 కి తగ్గింది. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెసు వారికి ఒక సీటు పోయి 41 మిగిలాయి. జన సంఘానికి 5 సీట్లు పెరిగి బలం 15కి పెరిగింది. ద్రా ము.క బలం 5 నుంచి 6 కి పెరిగింది తక్కిన పార్టీలు తమ బలాలని నింపు కున్నారు.

పే ద రి క ం...

ఇదంతా జరుగబోయేదానికి సూచనలు కావచ్చు. కాంగ్రెసులో చీలికలు కమ్యూనిస్టు కీ జనసంఘం వారికి లాభదాయకం అవుతాయి ఎన్నికలు గెలిచింది సోషలిజమ్ కాదు, పేదరికం బహిష్కరణ అంతకన్నా కాదు విజం చెప్పాలంటే భాంకుల జాతీయం చేసినా, దారిద్ర్యాన్ని పారదోలాలని చూసిన మేడమ్‌గాంధిగారు అంతగా నెగ్గుకు రాలేక పోయారు.

కులం, మతం, వర్గం,—ఇవే రాజకీయాలలో బలమయినవి.

శాసన సభలకి ఎన్నిక అయినవారు ఇతర సభ్యులనీ ఎన్నుకునే పద్ధతులని బట్టి దేశ ప్రజల భావాలని ధోరణులని అనుమానించలేమని కొందరు అంటారు. ప్రజలు విధానాలను బట్టి సభ్యులని ఎన్నుకుంటారని వారు వాధిస్తారు,

మేడమ్ గాంధిగారి కాంగ్రెసు ప్రకటించే విధానాలు ఆ పార్టీ గెలుపుకి బాగా తోడ్పడుతాయని వారి సిద్ధాంతం. నేటి దాకా దేశంలో నిలకడకి కాంగ్రెసు పార్టీయేఅధికంగా తోడ్పడుతూ వచ్చింది. ఈ రెండు కాంగ్రెసు పార్టీలలో ఏ పక్షం గెలిచినా సంతోషించ తగ్గ విషయమే. అయితే, ఈ సందర్భంలో వెలువడే వ్యాఖ్యానాలు అవి కనిపించేటంత సామాన్యమయినవి కావు.


'మతం' — కులం

ఇంతకి ముందే అన్నట్లు వోట్లు పడేది మతం కులం—వీటివల్లనే, అటువంటి పాట్లవల్లనే. ఇవి కమ్యూనిస్టులలో కూడా లేకపోలేదు. బీహారులో బీహారుకి చెందని వ్యక్తి ఎన్నికలో గెలవటం కష్టం. ఇక బీహారులో చూస్తే వోట్లు కులం ప్రకారం పడ్డాయి. కాయస్థులు కాయస్థులకీ, అలాగ. భారతదేశం మొదటి రాష్ట్రపతి ఒక బీహారీ కాయ స్థకులస్థుడు. ఆయన వీలయినంతదాకా ఉద్యోగాలకి బీహారీ కాయస్థులనే ఎన్నుకునేవారు., వీరి తర్వాత బీహారుకి చెందక పోయినా కాయస్థుడు. బాబూ రాజేంద్ర ప్రసాదుగారు గాంధి తత్వం వారు కారని ఎవరూ అనలేరు. ఆయన రెండు దశాబ్దాల పయిన రాష్ట్రపతిస్థానాన్ని అలంకరించారు.

ఆర్థిక సిద్ధాంతాల సంగతి ఇవి ఇంకా భారత దేశంలో అంతముఖ్యం కాలేదు. ఎన్నికలకి సంబంధించినంత వరకూ. ఒకవేళ అయినా తేలికగా బాంకుల చేత అప్పులు ఇప్పించడంవంటి విధానాలు అంతగా నెగ్గకపోవచ్చు అప్పులు తీసుకుని ఎగ్గొట్టేవారిని శిక్షించేదెవరు ?

హె చ్చ రి క

ఏది ఏమయినా రాజ్య సభ ఎన్నికలు కాంగ్రెసుకి హెచ్చరిక అయికమత్యంలోపిస్తే నశించిపోయే



శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారి మంత్రివర్గంపై ప్రతిపక్షాలు తెచ్చిన అవిశ్వాస తీర్మానం 97 వోట్ల తేడాతో వోడిపోయింది అవిశ్వాస తీర్మానానికి అ ను కూ లం గా 62 వోట్లు, ప్రతికూలంగా 159 వోట్లు తటస్థంగా ఒక వోటు వచ్చాయి.

ప్రమాదం తప్పదని హెచ్చరిక.

కాంగ్రెసులోని పోట్లాటలవల్ల జనసంఘం, కమ్యూనిస్టులు లాభం పొందుతున్నారు. ఇటీవల మేడమ్‌గాంధిగారి కాంగ్రెసు నిలబెట్టిన అభ్యర్థులని ఎవరినీ ద్రా. ము. క. గాని, కమ్యూనిస్టులుగాని బలపరచలేదు. 1972 లో జరుగనున్నవానికి ఇవి సూచనలు వంటివి. భారతదేశంకోసం కాక పోయినా కాంగ్రెసు కోసమయినా ఇరువయిపుల వారూ, అందులోనూ మేడమ్‌గాందిగారు, పరిస్థితిని తిరిగి పరిశీలించి చూడటం మంచిది. భారతదేశం నిలబడాలంటే అయికమత్యం తప్పదు. అయికమత్యానికి త్యాగం కావాలి. మేడమ్ ఇందిరా గాంధిగారు తమ పిడివాదాన్నీ, అహంకారాన్నీ, చెడు సహవాసాన్ని [ఉద్యోగాలని వేటాడే వారి సహవాసాన్నీ] వదులుకోవాలి. అన్నిటికన్నా ముఖ్యం ఆమెతమ కొత్త సహచరులు [అంటే డాంగేవర్గం కమ్యూనిస్టుల] తీవ్ర విమర్శని ఎదుర్కొన వలసి రావచ్చు. నేటి పరిస్థితిని చూస్తే అయికమత్యం అంత తేలిక కాదనిపిస్తుంది. దీనికి అడ్డుపడేది ఎవరంటే, ప్రధానమంత్రికన్నా బాబూ జగజీవనరావ్, లాలా గుల్జారీలాల్‌నందాలే చీలిక వారికి తోడ్పడింది.

మ హా జ రు

ఒకప్పుడు జనాదరణ అంటే పండితనెహ్రూ ఆదరణే, దీనిని పొందటానికి డా. అన్సారీ ఒక నాటకం ఆడేవారు. ఏడాదికొకసారి పార్లమెంటులోని మహమ్మదీయు లందరిచేతా ఒక మహాజరు పెట్టించేవారు. కాంగ్రెసు పట్లా, అందులోనూ నెహ్రూపట్లా తమ దృఢవిశ్వాసా తెలుతూ ఈ మహాజరు పెట్టేవారు. ఈవిధంగా డా. అన్సారీ పయికి రాగలిగారు.

ఇటువంటి మహాజరు ఒకటి ఈ మధ్యనే వెలువడింది. దీనిమీద సంతకం పెట్టిన వారిలో కొందరు శ్రీ జయప్రకాశనారాయణ, ఆయన శిష్యుడు డా. జె. జె. సింగ్ [మాజీ రామ్‌పూర్ దివాన్] కర్‌నెల్ జెయిడీ, శ్రీ డాకోస్టా, శ్రీ బద్రుద్దీన్ తయాబ్‌జీ. తూర్పు భారతదేశ ప్రాంత దేశంలో సింధు నదీ జలాల పప్పందం వంటిది ఒకటి చేసుకోవాలని ఈ మహాజరు అంటున్నది. సింధునదివలేకాక 'గంగానది భారతదేశం గుండెల మీదుగా ప్రవహిస్తుంది. గంగానదీజలాలలో జోక్యం చేసుకొనటం పాకిస్తాన్ ధ్యేయాలలో ఒకటి. 'ఫరుకాబారేజి' విషయమయి పాకిస్తాన్ లేదీస్తున్న గొడవ అంతరార్థం ఇదే. భారతదేశండబ్బుతో తన తూర్పు ప్రాంతం నదులని అభివృద్ధి చేసుకొనటం కోసం పాకిస్తాన్ వేస్తున్న ఎత్తులలో పప్పందం కావాలనటం ఒకటి.

పాకిస్తాన్‌తో స్నేహం ఉండవలసిందే కాని భారతదేశపు స్వాతంత్ర్యం దెబ్బతినే మేరకి మాత్రం కాదు.

అంతా నాయకులే

ఈ మహజరు పెట్టుకున్న వారందరూ నాయకులే. వారికి అనుచరులు మాత్రంలేరు. వారంతా పాకిస్తాన్ ఎత్తులకి తోడ్పడుతున్నారు.

కర్నల్ జయిదేకి రాజ్యసభ టిక్కెట్టు దొరక లేదని గమనించాలి.

పరిపాలకులు, సిద్ధాంతాలు

కొంతకాలం క్రితం బాబూజగజీవనరావ్‌గారు పరిపాలకులు రాజకీయ సిద్ధాంతాలకి లోబడి ఉండాలని అన్నారు. అప్పటినుంచి పరిపాలక వర్గాలని ఎందరో విమర్శిస్తున్నారు. పరిపాలకులు సిద్ధాంతాలకి లోబడితే ఏమవుతుందో పశ్చిమబెంగాల్‌ని చూస్తే తెలుస్తుంది. పరిపాలక వర్గాలలోకి గుట్టుగా ప్రవేశించిన కమ్యూనిస్టులకోసం పరిశీలన ఒకటి ఇప్పుడు జరుగుతోంది.

'డిగాల్' చివరిసారి అధికారంలోకి రాకముందు ఫ్రాన్సు పరిస్థితి ఎలాగ ఉండేదో నేడు భారతదేశం పరిస్థితి కూడా ఆవిధంగానే ఉందని చెప్పవచ్చు. అప్పుడు ఫ్రాన్సులో రాజకీయపరిస్థితి అల్లకల్లోలంగా ఉండేది. అయినా ఫ్రాన్సు ముందంజ వేసింది. ఆర్థిక పరిస్థితి మెరుగు పడింది. దీనికి కారణం రాజకీయవాదులు పరిపాలనని చెడగొట్టకుండా ఉండటమే. యుద్ధానంతరం యూరప్ పునరుద్ధరణానికి పరిపాలక వర్గమే కారణం.

ఇదంతా జరుగుతూ ఉండగా స్వేచ్ఛా సమాజాన్ని నాశనం చెయ్యాలనే వారి ప్రయత్నాలకి తక్కువ లేదు. పరిపాలక వర్గాలు వీరి ద్వేషానికి ప్రథమ లక్ష్యాలు. నిలకడగా ఉండే ప్రభుత్వం వీరివల్లనే వీలవుతుంది.

ఇం. సి. స.

ఇండియన్ సివిల్ సర్వీస్ [ఐ. సి. ఎస్.] వారి ప్రత్యేక హక్కులు ఏమిటి? సుమారు 14000 రూపాయల విలువ కల పింఛను. ఐ.సి.ఎస్.స. స. వారి కోసం ఉద్యోగాలని రిజర్వు చెయ్యటం ఎప్పుడో ఆగిపోయింది.

విచిత్రమేమిటంటే ప్రతి మంత్రిగారూ, ఇం. సి. స. కి చెందిన కార్యదర్శే కావాలంటారు. ఇం. సి. స. కి చెందిన కార్యదర్శి కన్నా ఎక్కువ పనిచేసే ప్రభుత్వోద్యోగి ఉండడని ఈ విలేఖరి తనకి ఉన్న వ్యక్తిగత పరిచయాలని బట్టి చెప్పగలడు.

ఇటీవల శ్రీ మధూలిమాయే ఇం. సి. స. 'రేఖా చిత్రం' ఒక దానిని వర్ణించారు. వీరిని 19—24 సంవత్సరాల వయస్సులో ఎన్నుకుంటారట. వారికి గుర్రపు స్వారీ బాగా రావాలిట. వారికి ఎందులోనూ సంపూర్ణమయిన ప్రవేశం లేదట కాని వారికి అన్నీ తెలుసుట. కళాశాలలు వదిలి వేసిన తర్వాత విద్యాభ్యాసంతో వారికి సంబంధం లేకపోయినప్పటికీ వారు విశ్వవిద్యాలయానికి 'వయిస్ చాన్సలర్'లు అవుతారుట. జడ్జీలు, గవర్నర్లు అవుతారుట. 1947 తర్వాత రాయబారులు ఇంచుమించు అందరూ ఇం. సి. స. వారేట.

యంత్రం

వారికి ఇంగ్లీషు బాగా మాట్లాడటం వచ్చుట. వారి వేషభాషలు నాగరికంగా ఉంటాయిట. కర్జన్ ప్రభువు భారత ప్రభుత్వాన్ని 'ఏమీ చెయ్యని ఒక అద్భుత, మహాయంత్రం' అని వర్ణించాడుట. ఇం. సి. స. వారు ఈ యంత్రాన్నే నడుపుతున్నారుట. వారు 'కాడిల్లాక్' కారులాగ్ 'అంతస్తు చిహ్నాలు' మాత్రమేట. ఇం. సి. స. కార్యదర్శులు లేకపోతే మంత్రులు కోపగించుకుంటారుట.

ఇదంతా బాగానే ఉంది. మరి శాసనసభ [పార్లమెంటు] సభ్యుడి రేఖాచిత్రం ఎలాగ ఉంటుంది? వారిలో కొందరు పండితులు వేలిముద్ర మాత్రమే వెయ్యగలరు కాని వారికి సాధ్యంకానిదంటూ లేదు. ప్రస్తుతం నేపాల్‌లో భారతదేశం రాయబారి ఎన్నికలలో ఓడిపోయిన మాజీ పార్లమెంటు సభ్యుడు రాజస్థాన్ గవర్నరు మాజీ సభాపతి. శ్రీయుతులు గోపాలరెడ్డి, ఖండూభాయిదేశాయి, నిత్యానంద కనుంగో, కె. సి. రెడ్డి— అంతా రాజకీయవాదులే, మాజీ పార్లమెంటు సభ్యులే.


సదుపాయాలు

పార్లమెంటు సభ్యుల అద్దెలు తక్కువ. వైద్య సదుపాయాలు. టెలిఫోన్ సదుపాయాలు, ప్రయాణం సదుపాయాలు ఎక్కువ. వారి దినసరి బత్తెం మీద ఆదాయంపన్ను లేదు. ఇది తరుచు పెరుగుతూ ఉంటుంది.

వారికి మూడేళ్ల కొకసారి కార్లు, స్కూటర్లు దొరుకుతాయి. వారు ఢిల్లీలో ఉండటం అనేది ఎన్నికల మీద ఆధారపడి ఉన్నా న్యూఢిల్లీలో ఎందరో పార్లమెంటు సభ్యులు ఇళ్ల స్థలాలు కొనుక్కున్నారు. పారిశ్రామిక లైసెన్సుల సిఫారసు చేసే అలవాటు వారికి ఉంది. ఈ సిఫారసులని కాదనే కార్యదర్శిని వారు తీవ్రంగా విమర్శిస్తూ ఉంటారు. వీరే భారతదేశ ప్రజలని ఉద్ధరించేవారు.

బాబూ జగజీవనరావ్, మధూలిమాయేలకి న్యూనతాభావం ఎక్కువ. భారతదేశంలో ఇంకా కొందరు మేధావులు ఉన్నారనీ, వీరిని అధికారం చెడగొట్టలేదనీ తెలుసుకుని భయపడుతున్నారు.

పరిపాలక వర్గం వారిని ఎవరయినా ఖండిస్తే సర్దార్ పటేల్ వారి పక్షం వహించేవారు. వారి పరంపరలో ఉన్న శ్రీ వై. బి. చవాన్ పరిపాలకులని ఇతరులు విమర్శించినప్పుడు వాపక్షాన్ని అంతగా మాట్లాడలేదు. ఇది శోచనీయం...



ప్లాట్‌ఫారం టిక్కెట్ల ధర పెరగటంవల్ల ప్రజలు మిమ్ము స్వాగతం చెప్పడానికి పూలదండలతో ప్లాట్‌ఫారం మీదికి రాలేదండీ.



"ఓ విశ్వంభరాప్రభో ! విను. కథ చెబుతాను. నీవు తప్పితే, మా సందేహాలు తీర్చేవాడు ఎవరు?' అంటూ బేతాళుడు కథ ప్రారంభించాడు మరొకటి.

పూర్వం నేపాళదేశంలో యశఃకేతువనే రాజు వుండేవాడు. అతనికి శశిప్రభ అనే కుమార్తె వుండేది. ఆకన్య రతీదేవికికూడా అలంకారప్రాయురాలు.

ఒకమారు వసంతోత్సవంలో ఆకన్య పూవులు కోస్తుండగా, మనస్స్వామి అనే విప్రకుమారుడు చూచాడు. ఆమె సౌందర్య ప్రవాహంలో కొట్టుకొనిపోతున్న మన్మథుడు పొట్టమీది ముద్దుముడతలమీది రోమరాజి అనే తీగను పట్టుకొని కొట్టుకుని పోకుండా ఆగాడా అనిపించింది. ఆమె కుసుమాయుధుని కాంతి — సర్వస్వానికి కోశంగాను, ఆకోశం ఎవరూ విప్పకుండా, దొండపండ్లవంటి అధరాలనే సిందూరంతో స్మరుడే ముద్రవేశాడా అన్నట్టుగాను వుంది.

శశిప్రభను చూచీ చూడగానే, మనస్స్వామిపై మన్మథుడు దాడిచేయగా శరీరమంతా స్వేదసిక్తమయింది. మోహమనే కీకారణ్యంలో దారితప్పినట్లయింది. పులకలు పొడసూపగా విశ్రమించాడు.

ఇలావుండగా వుత్సవంలో ఏనుగు మదమెక్కి కోపంతో మావటివాడిని చంపి, తొండం గుండ్రంగా తిప్పి, చెట్లు పెకలించివేస్తూ, ప్రళయఝంఝామారుతాలతో కొట్టుకొనివచ్చే ప్రళయమేఘంలాగ వచ్చిపడి, గిరిగుహనుంచి, మహాగంభీర విభ్రమాలతో తోసుకొనివస్తున్న సెలయేటి సవ్వడితో భయంకరంగా ఫీంకరించింది.

ఆ ఏనుగు వస్తుండగా చూచి శశిప్రభ భయపడి అడుగులు తడబడగా, మొలనూలి గజ్జెలు, గంటలు కదలి శబ్దిస్తుండగా, పరుగెత్తింది, బెదురు చూపులతో. దైవమిచ్చిన అవకాశం ఇదేనను కొని ఆ విప్రకుమారుడు ఆమెను ఏనుగు బారి నుంచి రక్షించాడు. ఆ కన్య క్షణం సేపు విలాసంగా నిలబడి తన అంతఃపురానికి వెళ్ళిపోయింది.

అతడు మన్మథుడు బాణాల వర్షం కురిపించగా, ఆ బాణాల రెక్కల గాలికి వణికి పోయినట్టుగా వణికిపోతూ, విరహానలం భరించాడు. మన్మథుని బాణాల రంగులాగే పాలిపోయిన దేహకాంతితో

క్షీణ చంద్రుడు మిత్ర గృహం (సూర్య సమీపం) చేరేటట్టు, జీవించే వుద్దేశంతో ఒక మిత్రుని యిల్లు చేరాడు.

ఆ మిత్రుని పేరు మూలదేవుడు. చంద్రునితో సహా కొలువు దీరివున్న మూలదేవుడిలాగ, ఈ మూలదేవుడు శశి అనే మిత్రునితోపాటు ఉన్నాడు. చుట్టూ ధూర్తులు మూగి వున్నారు. మనస్స్వామి నిట్టూర్పులు విడుస్తూ, అతనికి నమస్కరించాడు. పాలిపోయిన ముఖంతో వున్న అతనిని చూచి మూలదేవుడు నవ్వుతూ, 'నీకు కందర్పసర్పం కాటు వేసిందిలే.' అన్నాడు.

మనస్స్వామి తన యావద్వృత్తాంతమూ అతనికి చెప్పాడు. అతడు మనస్స్వామికి స్త్రీ రూపకారిణి అయిన యోగ ఘుటికనుయిచ్చి, కన్యకను చేసి, తానొక వృద్ధుడయ్యాడు. ఆ సుందర కన్య రూపధారిఅయిన విప్రకుమారుణ్ని పిలుచుకొని యశఃకేతువు ఆస్థానానికి వచ్చారు.

వృద్ధఋషి రూపంలోవున్న ఆ మూల దేవునికి రాజా యథోచితంగా సత్కారం చేశాడు. రాజుతో మూలదేవుడు సవినయంగా ఇలా విన్నవించాడు :—

'రాజన్, నా పుత్రునికిఇచ్చి కోడలిని చేసుకొందామనే వుద్దేశంతో నేను ఈ కన్యను పిలుచుకొని వచ్చాను. నా కుమారుడు తరుణుడు. ఎక్కడికో వెళ్లిపోయాడు. వాడిని వెదకడానికి బయలు దేరాను. నీవు జగద్రక్షా దక్షుడైన ప్రభువవి. ఈ కన్యను నీవద్ద ఉంచుకు పెడతాను. నేను తిరిగివచ్చేవరకు రక్షించు' అని, క్షణంసేపు దంభంతో కళ్లుమూసుకున్నాడు, ధ్యాన మగ్నుడివలె.

నరనాథుడు తన కుమార్తె శశిప్రభను పిలిపించి, ఆమెకు ఆ కన్యను అప్పగించి 'ఈమె బ్రాహ్మణుడు కుదువ పెట్టిన కన్య. జాగ్రతగా కాపాడుతల్లీ' అని హెచ్చరిక చేశాడు. రాజకుమార్తె అతనిని అంతఃపురానికి పిలుచుకొని పోయింది.

మునివేషధారి అయిన మూలదేవుడు వెళ్లి పోయాడు.

అంతఃపురంలో వుంటూ వుండగా, ఆ మనస్స్వామి, కూటకన్యకా రూపధారి ఆలోచిస్తూ ఇలా అనుకున్నాడు:—

'ఆహా! ఈ ధూర్తప్రముఖుడు నాకెంత ఉపకారం చేశాడు? ఈ కళ్లతోనే ఈ సుముఖిని చూడగలిగాను!'

కొంతకాలానికి శశిప్రభకు ఈ కన్య అంటే చాల నమ్మకం కలిగింది. అది చూచి మనస్స్వామి ఒకనాడు ఇలా అన్నాడు: — 'సఖి, ఎందుకు ఎప్పుడూ నిట్టూర్పులువదులుస్తూ, ఉద్విగ్నలాగ కనిపిస్తావు? చెప్పు' అని ప్రశ్నించాడు.


ఆ చక్కని నడుముగల సుందరి కన్నీరు ధారకట్టి చనుకట్టుపై ముత్యాలదండలాగ పడుతుండగా, ఇలా అన్నది: 'సఖి, నేను ఉద్యానంలో వసంతోత్సవంలో ఏనుగుకు భయపడినప్పుడు, ఒక యువకుని చూచాను. ఆయన ఆకారవిశేషాలు చెప్పడానికి నా సంకల్పం కూడా సమర్థం కాదు. అతని చూపులబారికి నేను పాముకాటు విషంతో మూర్ఛపడినట్టు, ధైర్యం కోల్పోయాను. ఆ యువకుడు నన్ను ఇప్పుడు స్వప్నంలో కలుసుకొన్నాడు. సఖి, నా అంగాలన్నీ చెమర్చి పులకాంకురితాలయాయి. ఇవి ఏమో సూచిస్తున్నాయి.'

ఆ మాటలు విని మనస్స్వామి తను ధన్యుడి నయ్యాననుకుంటాడు. వెంటనే యోగ ఘుటికను వెలుపలికితీసి, పురుషాకారంతో నిలబడ్డాడు. శశిప్రభ అతనిని గుర్తుపట్టి, అమృతవర్షం కురిసినట్టుగా సంతోష లజ్జలు ముప్పిరిగొనగా, అతడు కౌగిలించుకోగానే కంపంపుట్టి, మదనాహతి అయింది.

అప్పుడు వారిద్దరూ తమ మనోరథాలతో అభ్యసించినవి, హృదయం కోరినవి, మన్మథుడు ఏమేమి ఆదేశించాడో — అట్టివి క్రీడలుచేశారు. ఆమె గాఢాలింగనంలో నలిగిపోయినా, మనస్సులో సుధను నింపుకొని, వెంటనే సంతాపాన్ని వదలిపెట్టింది. అతడు రాత్రులు ప్రియుడుగావుంటూ, పగలు కన్యకగావుండేవాడు. కొంతకాలానికి ఆమె గర్భవతి అయింది.

ఇలావుండగా శశిప్రభ మేనమామ కూతురు మృగాంకవతిని యశఃకేతువు మంత్రి కుమారునికి నిశ్చయించారు. ఆ పెండ్లికి మేనమామ ఆహ్వానంపై శశిప్రభ తన దొంగ చెలితోపాటు తండ్రి ఆజ్ఞతో వెళ్లింది.

అక్కడ మంత్రి కుమారుడు ఆ కూట కన్యకను చూచి, మన్మథోన్మాదంతో తెలివి కోల్పోయాడు. రాజు మూర్ఖుడు. మంత్రి సుతుడు ఆమెపై చాల అనురక్తుడయి



వుండడం చూచి, ఆమెను అతనికి సభ్య వాక్కుతో దానంచేశాడు.

అప్పుడు ఆ కూట కన్యక ఇలా అన్నది:—'రాజా, ఇదేమి క్రమం? నన్ను విప్రుడు నీ వద్ద న్యాసంగా పెట్టాడు. ఆ న్యాసాన్ని నీవు మరొకరికి దానం చేస్తున్నావు. సరే. నీవు రాజువు. బలవంతుడివి. నీకు నేను ఎప్పుడూ స్వాధీననే. కాని, ఈ మంత్రి పుత్రుడు మాత్రం తీర్థయాత్ర చేసి నన్ను తాకాలి.'

ఆ మాటలకు అందరూ సరే నన్నారు.

...బృహత్కథామంజరి

మంత్రి పుత్రుడు తీర్థయాత్రకు బయలు దేరాడు. మనస్స్వామి స్త్రీ రూపంతో మంత్రి కుమారుని భార్యతోపాటు మంత్రి కుమారుని భవనంలో వున్నాడు. కొన్నాళ్లకు మంత్రి కుమారుని భార్యకు కూడా బాగా విశ్వాసం కలిగించి, తన ఆకృతి తెలియజేసి, రాత్రి పగలూ ఆమెతోనే గడిపాడు.

ఇంతలోగా మూలదేవుడు తిరిగి వచ్చి, రాజుతో, తను న్యాసం పెట్టిన కన్యను అప్పగించవలసిందని కోరాడు. రాజా భయపడిపోయాడు. శాపభయంతో వణికి పోయాడు. నోటమాట లేక పోయింది. మంత్రులతో ఆలోచించాడు. అతని కుమారుని కోసం తన కుమార్తెను అప్పగించాడు. మూలదేవుడు తన కుమారుడు వీడేనని మిత్రుడు శశిని చూపాడు. రాజా అతనికి తన కుమార్తెను దానం ఇచ్చివేశాడు.

మూలదేవుడు మహా మతిమంతుడు. శశితోను, రాజకుమారితోను తన నివాస స్థలానికి బయలుదేరాడు. దారిలో వారిని మనస్స్వామి కలుసుకొని, తన సంగతంతా చెప్పాడు.

'ధూర్తేశ్వరుడా, నీ అనుగ్రహంతో నా కోరిక నెరవేరింది. నృపాత్మజను నాకు అప్పగించు. నేను గాంధర్వవిధితో ఈమెను పెళ్లాడాను. నానుంచే ఈమె గర్భం ధరించింది' అన్నాడు మనస్స్వామి మూలదేవునితో.

ఆ మాటలకు శశి అన్నాడు గదా :— 'అది ఎలా కుదురుతుంది? రాజా స్వయంగా ఈమెను నాకు దానంచేశాడు. కన్యలు జనకాధీనలన్న పెద్దలమాట నీవు వినలేదా?'

ఇలా వారిద్దరికీ వివాదం పెరిగింది. మూలదేవునికికూడా సంశయం కలిగింది. ఏమి నిర్ణయించాలో, ఎవరు నిర్ణాయకులో తెలియక తల వంచుకొని నిలబడ్డాడు.

బేతాళుడు ఈ కథచెప్పి, 'వసుధాధిపా, ఆమె ధర్మంగా ఎవరిభార్య? నా సంశయం పోగొట్టు.' అని కోరాడు.

'ధర్మంప్రకారం శశి ఆ రాజకుమారి భర్త. మనస్స్వామి ప్రచ్ఛన్న కాముకుడు మాత్రమే. అతనికి రాజా ఆమెను దానం చేయలేదు.' అని రాజా ధర్మ సందేహం తీర్చాడు.

బేతాళుడు రాజు సమాధానంవిని ఎగిరి మళ్లీ చెట్టెక్కాడు. రాజా అతనిని మళ్లీ దించి గరుడవేగంతో బయలుదేరాడు.

(ఇంకా ఉంది)

డాక్టర్ కబుర్లు

స్టాఫిలోకోక్కస్! (స్టాఫ్)

ఇది ఒక రకం సూక్ష్మ క్రిమి పేరు. బహువచనంలో ఇంగ్లీషులో 'స్టాఫిలోకోక్కయి' అంటారు. పొట్టిచేసి 'స్టాఫ్' అంటారు కూడా...

ఈ క్రిములు చాలా ప్రమాద



కరమయినవని కొందరు అనుకుంటారు. ప్రమాదకరమయినవే కాని అంత ప్రమాదకరమయినవి కావు! అవి ఎప్పుడూ మన చర్మంమీద, ఊపిరి వెళ్ళే దారుల వంటిభాగాలలోనూ నివాసం చేస్తూనే ఉంటాయి...

అవి పెద్ద పెట్టున ఊపిరితిత్తులలోకీ, గుండెలోకీ, మెదడులోకీ, మూత్రపిండాలలోకీ, నెత్తురులోకీ వెళ్ళినప్పుడే — లేదా పెద్ద పెట్టున చర్మాన్ని ఆక్రమించినప్పుడే పెద్ద ప్రమాదం అయిపోతాయి...

ఆంటిబయోటిక్స్ (పెన్సిలిన్ తరగతి మందులు) వాడటం మొదలుపెట్టినప్పుడు అవి ఈ క్రిములని చంపేవి, లేదా వాటి సంతానం ఏర్పడకుండా చూసేవి. కాని, ఈ మందుల వాడకం అత్యధికం కావటంతో క్రిములు వాటికి అలవాటు పడి అదుపులో ఉండటం మాని వేశాయి...

అందుకనే కొత్త ఆంటిబయోటిక్స్ ఎప్పటికప్పుడు కనిపెట్టి వాడుతూ ఉండాలి. అంతే కాదు, వాటిని మోతాదులో వాడుతూ ఉండాలి, లేదా ఎన్నో ప్రాణాలు నష్టపోతాయి.

(కాపీరయిటు)


క్రూక్స్
లాక్టో-కేలమైన్
వేనిషింగ్ క్రీమ్ రూపములో?
అవునండి!
వేనిషింగ్ క్రీమ్ రూపములో
క్రూక్స్ లాక్టో-కేలమైన్, మీ చర్మమును ఎండ,
గాలి మరియు దుమ్మునుండి రక్షించును.
కేలమైన్ మరియు విచ్ హాజల్ కలిసి
మీ చర్మమును శుభ్రపరచి, మచ్చలు,
మరకలు లేకుండా చేసి దానికి పట్టు
వలె మెరుగులు దిద్దును.
క్రూక్స్
లాక్టో-కేలమైన్
సంపూర్ణ
సౌందర్య
సాధనము
CROOKES
Lacto-Calamine
ఇప్పుడు
మిని సైజులో కూడా లభిస్తోంది
క్రూక్స్ ఇంటర్‌ఫ్రాన్ లిమిటెడ్, బొంబాయి-25
lam.CIL.LC.12 Tl

క్రూరమైన పగ


కాన్పూర్ ఇంటర్ కాలేజి ప్రిన్సిపాల్ వీరేంద్ర కుమార్ తివారీ, ఆయన భార్య, నెలల పసిగుడ్డును ఎవరో దారుణంగా హత్య చేశారట. పక్కింటి వాళ్లు ఆయన ఇంటిలో ఏదో దుర్వాసన వస్తోందని పోలీసులకు తెలియజేస్తే వాళ్లొచ్చి తలుపులు పగలకొట్టి లోపలికెళ్లి చూశారట. తివారీ చావు బ్రతుకుల మధ్య స్పృహలేని స్థితిలో పడివున్నారట. ఆయన భార్య చనిపోవడమేగాక, ఆమె శరీరం కుళ్లిపోయి కూడా వుందట. పక్కనే పసిగుడ్డు శవం కూడా ఉందట. తివారీ ఆసుపత్రిలో చేర్చాక చనిపోయారట. కొన్ని నెలల క్రితం తివారీ కుటుంబం మొత్తం స్పృహతప్పిన స్థితిలో ఆసుపత్రిలో చేర్చబడిందట అప్పుడు (ఆ సందర్భంలో) ఆయన ముగ్గురు పిల్లలు చనిపోయారట. చావుకు కారణం విష ప్రయోగమని తేలిందట. ఇప్పుడు ఆ కుటుంబంలో మిగిలినవారూ చనిపోయారు. ఆ కుటుంబం మీద రెండుసార్లు పగబట్టి కసి తీర్చుకున్నవారెవరో, అంత క్రూరమైన పగ ఎందుకు పెట్టవలసివచ్చిందో తెలియవలసివుందింకా.

* * *

ఆరణి సైదాపేటలో వీరప్ప అనే అతని రెండో భార్య తన భర్తతో నిత్యం తగువులు భరించలేక దానికన్నా యిదే నయంలా విషం త్రాగి నిండు ప్రాణం తీసుకుందట.

ప్రాణం తీసిన తేనెటీగలు

ఇంటి ఎదురుగా వున్న తేనెపట్టును ఎవరో చెదర గొట్టారట. అసమయానికి యింట్లోంచి బయటకు వచ్చిన ఒంటి ఇల్లాలును విజృంభించి కుట్టాయట ఆ తేనెటీగలు. దాంతో ఆమె అక్కడికక్కడే పడి విలవిల తన్నుకుని, చనిపోయిందట. ఇది అజ్మీర్‌లో జరిగింది.



ఒక వారం విపరీతం
ఘటోత్కచుడు

కానిస్టేబిల్ చెవి కొరికిన యువకుడు

శిరస్సే తేటనీర అని పెద్దలనే మాటను మనం పెడచెవిని పెట్టుంటాము. ఢిల్లీలో 21 వ తేదీ శనివారం సాయంత్రం అజిత్‌సింగ్ అనే అతను, అతని సోదరుడూ వచ్చే పోయేవారిమీద హోలీ పండుగ రంగు చల్లుతున్నారట. అది చూసి డ్యూటీలోవున్న పోలీసు కానిస్టేబుల్ వారించాడట. దాంతో మా పనికి నీ అడ్డేమిటి? వేరే పని చూసుకోమన్నే చెవి కెక్కదా ఏమీ' అంటూ గమ్మున అతని ఎడమ చెవి కొరికేశాడట అజిత్‌సింగ్. పోలీసు కానిస్టేబుల్ మాత్రం చెవి ముక్క వూడిపోతున్నా ఏమాత్రం తొందరపడలేదట. రక్తం కారుతున్నా లక్ష్యపెట్టకుండా అతన్ని చట్టబద్ధంగా అరెస్టు చేశాడట. అతని నేర్పుకు పోలీసు శాఖ తనికో నూరు రూపాయల బహుమతిచ్చింది. వాట్సార్ — చెవికి నూరేనా.

* * *

కట్నం పుచ్చుకోకుండా పెళ్లి చేసుకుంటాం అని కంకణం కట్టుకూర్చున్నవారిని పెళ్లాడేకన్నా నేరుగా అంతో యింతో కట్నం అడిగి, యిస్తే చేసుకున్న వారితో సంబంధమే సర్వదా శ్రేయస్కరం అనిపిస్తుంది. సికిందరాబాదులో బ్రహ్మానందం అనే ఆయన తన కుమార్తెకు పోయిన జనవరి నెలలో (పోయిన ఏడు) వివాహం చేశారట. ఆనాటినుంచీ కట్నం తేలేదని, తెచ్చినది చాల్లేదని అత్తింటివారంతా ఆమెను నానా బాధలూ పెట్టేవారుట. మొన్న డిశంబరు 12 వ తేదీన బ్రహ్మానందం తన కూతురికి ఆ కట్నాల పేర వో వెయ్యి రూపాయలు, జనవరిలో వో ఎనిమిది వందల రూపాయలూ యిచ్చాడట. అయినా వాళ్లకి చాలలేదని, తన కూతురు వసంతను వారు హత్య చేశారని ఆయన పోలీసు రిపోర్టిచ్చారట. వసంత జనవరి 10 వ తేదీన వళ్లంతా కాలి, ఉస్మానియా జనరల్ హాస్పిటల్లో జేరిందట. ఆనక అక్కడే చనిపోయిందట. ఈమె చావు హత్యయే అని ఆయన పోలీసులకు విన్నవించుకున్నాడటా తండ్రి.

స్టౌ పేలి స్త్రీ మరణం

చిత్తూరులో సుబ్రహ్మణ్యం అనే అతని భార్య సుశీల తన భర్తకు టిఫినుచేసి పెట్టాలనే హడావుడిలో స్టౌ ముట్టించి, తదితర తత్సంబంధమైన పనులు చేసుకుంటుండగా స్టౌ ప్రేలి ఆమె వళ్లంతా తగులబడిపోయిందట. ఆసుపత్రికి తీసుకెళితే 'లాభం లేదు ఇంటికే తీసుకువెళ్ళండి' అన్నారట. ఇంటికి తీసుకొచ్చిన కాస్సేపటికి చనిపోయిందట — యస్ డాక్టర్స్ ఆర్నాట్ గాడ్స్.....ఆర్ దే.....!

ప్రేమకి కళ్లు కావాలా!

ప్రేమ గుడ్డిది అనే ముక్క అక్షరాలా వీరు ఋజువు నిరూపించారు. బొంబాయి జాకబ్ సర్కిల్‌లోని ఒక బట్టల మిల్లులో పని చేస్తున్న 15 ఏళ్ళ నరేంద్ర మార్వాటి అనే అంధుడు తన పక్కనుంటూ



వున్న దమయంతీధాన్‌కర్ అనే ఒక అంధ యువతిని ప్రేమించాడట. వీరి ప్రేమను అంగీకరిస్తూ అతను పనిచేసే మిల్లు పనివారు వీరి వివాహానికి ఏర్పాటు చేశారట. ఆమె కూడా మరో బట్టల మిల్లులోనే పని చేస్తోందట.

అసంతృప్తి - ఆత్మహత్య

వివాహ జీవితంలో ఆశించిన ఆనందం పొందనందువల్ల, రాయ్‌లాల్ అనే అతని భార్య ఫూల్‌వతి తను ఆత్మహత్య చేసుకోవడమేగాక, తన పిల్లల్లో యిద్దర్ని కూడా చంపేసిందట. పిల్లలిద్దర్నీ నూతిలో పడేసి తనూ దూకిందట. ఇరుగుపొరుగులిది చూసి పరుగున వచ్చినా, వారిని మాత్రం రక్షించలేక పోయారట. నలుగురు పిల్లల్లో ఆడుకోడానికి వెళ్ళిన యిద్దరూ బ్రతికారట. తల్లిని అంటిపెట్టుకుని వున్న పిల్లలిద్దరూ చనిపోయారట. ఇది ఢిల్లీలో జరిగింది.

* * *

నచ్చని కాపరం

మంచంపట్టు గ్రామంలో చంద్ర అనే 16 ఏళ్ళ అమ్మాయి తన భర్తతో కొన్నాళ్ళు కాపురం చేసి, ఆ కాపురం తనకు నచ్చక, భర్తను వదలి తన పుట్టింటి వూరు వాణియంబాడి చేరుకుందట. ఆమె భర్త వెంకటాచలం ఆ వూరు వెళ్ళి 'ఇది తగదు, నాతో వచ్చేయ్,' అని నచ్చచెప్పేసరికి రెండ్రోజులలో వచ్చేస్తాను అని భర్తను సాగనంపి, తెల్లారి ప్రయాణమనగా ఆ రాత్రి విషం తాగి నిండు ప్రాణాన్ని తీసుకుందట.

గొడ్రాలి ఘాతుకం

ఒకామె తను గొడ్రాలు అనీ యీ జన్మకిక సంతానయోగం లేదనీ తెలుసుకుకుని, అతిభయంకర కిరాతక చర్యకి తలపెట్టిందట. మిసెస్ సెఫ్కా హడ్సక్ తనకు సంతానయోగం లేదని తెలిసినా, పొట్ట ఎత్తుగా చేసుకుని, తను గర్భవతినని భర్తతో చెప్పిందట. తరువాత ఎనిమిదినెలల గర్భిణిగా వున్న తన స్నేహితురాలిని రివాల్వరుతో కాల్చి చంపి, ఆమె పొట్ట కూరగాయలు తరిగేకత్తితో కోసి, శిశువును బయటికి తీసి, ఆశిశువు తన శిశువు అని చెప్పిందట. ఈ శిశువు 12 గంటలు మాత్రమే బ్రతికిందట. ఈమెను పోలీసు అరెస్టు చేసి, కోర్టులో నిలబెడితే, 'గొడ్రాలితనం భరించలేక పోయాను.' అందటామె. ఇది బెల్గ్రేడ్‌లో జరిగింది.

* * *


ఆగ్రాలో జయ్‌కుమార్ అనే 17 ఏళ్ళ కుర్రాడు తన చెల్లెలితోనూ, తల్లితోనూ రిక్షాలో వెళ్తుంటే హోలీపండుగ చేసుకుంటున్నకుర్రాళ్ళు ఆరిక్షాను ఆపి, విజయ్‌కుమార్ చెల్లెలినిగురించి అసభ్యంగా మాట్లాడారట. వారిని వారించబోయిన విజయ్‌కుమార్ని కత్తితో కసుక్కున పొడిచి, పారిపోయారటా పోరులు.

* * *

మస్తుగా తాగిన వో పోలీసు కానిస్టేబుల్ తన పక్కనున్న సెంట్రీ మొల్లోనుంచి రివాల్వర్ లాక్కొని, నడిరోడ్డు మీదకి వచ్చి ఎదురుగ వస్తున్న పోలీసు వైర్లెస్ వ్యాను మీద ఢాం ఢాం అని కాల్చాడట. డ్రయివరుకు గాయాలయ్యాయట. మైకంలో వున్న యీ కానిస్టేబుల్ని అరెస్టు చేశారట—ఇది ఢిల్లీలోనే జరిగింది.

చెరువుగట్టున మూడు శవాలు

వృద్ధాచలానికి దగ్గర్లో వున్న ఒక చెరువుగట్టున కొన్ని శవాలు దొరకవచ్చు అని వో అశరీరవాణి పోలీసులకు తెలియజేసిందట. దాంతో పోలీసులు అక్కడికి వెళ్ళి ఆ వూరు తాసిల్దారును సాక్షిగా పెట్టుకొని ఆప్రదేశం త్రవ్వేసరికి మూడూ గోనె మూటలు దొరికాయట. మూటల్లోపల మూడు శవాలున్నాయట.



బస్సులలో డ్రైవర్ల భార్యల ఫోటోలు

మద్రాసు సిటీ బస్సు డ్రయివర్లు, చాలా విపరీతమైన వేగంతో నడుపుతున్నారనీ, దీనిని ఆపాలంటె జర్మనీలోలా డ్రయివరు సీటు ముందుభాగంలో ఆ డ్రయివరు భార్య ఫోటో వ్రేలాడదీయడం మంచిదని మద్రాసు చట్టసభలో యీ విషయం చర్చించారట. తన భార్య ఫోటో చూసి, ఆకుటుంబానికి తనే ఆధారమని గుర్తువచ్చి, వేగం తగ్గిస్తాడని వారు అభిప్రాయపడుతున్నారట. బట్—భార్య పటం చూసిన డ్రయివరుకు మరే ఘోర క్షణాలో గుర్తుకు వస్తే—టేజాల్సే పాసిబుల్!

* * *

రామనాయకం పాలాయంలో 18 ఏళ్ళ ఇక్బమల్లా అనే అతను వంటింట్లో కూర్చుని భోజనం చేస్తుండగా ప్రమాదవశాత్తూ అటక మీది కిరసనాయిలు డబ్బా పయ్యిమీదపడి, దాంతో విపరీతమైన మంటలు చెలరేగి, అతన్ని చుట్టుముట్టి చంపేశాయటా మంటలు. అకాల మృత్యువు అంటే యిదే!

దిగంబరుల సభ

అఖిల విశ్వదిగంబరుల సమావేశం, కెంట్ అనే చోట ఆగస్టు నెలలో జరుగనున్నట్టు బ్రిటిష్ దిగంబరుల ఎసోసియేషను [సంఘమా!] తరపున ఒక అధికార ప్రకటన వచ్చిందట. ఈ సభకు సుమారు 20 వేలమంది ఆ బాపతువారు హాజరవుతారట.

* * *


బెంగుళూరులో హిందూస్థాన్ విమానకర్మాగార ప్రాంతంలో నున్న ఒక నూతిలోంచి వాసన బయలుదేరే సరికి దాని కారణాన్ని వెతికారట. ఆ నూతిలో వో గోని మూట దొరికిందట. ఆ గోనిలో పెడరెక్కలు విరిచి కట్టబడిన ఒక వ్యక్తి శవం వుందట. శవం తేలకుండా వుండడానికి గోనె సంచిలో కొన్ని బండరాళ్ళు కూడా వున్నాయట.


* * *

అల్సూరు [బెంగుళూరు]లో ఒక యింటిలో సుభద్రాబాయి అనే 18 ఏళ్ళ అమ్మాయిశవం కనుగొనబడిందట. శవం శరీరమంతా కాలిపోయి వుందట. ఆమె ప్రక్కన కిరసనాయిలు డబ్బా, అగ్గిపెట్టె వున్నాయట. సుభద్రాబాయి యిల్లు, ఆమె చనిపోయివున్న యింటి పక్కయిల్లట. ఆమె యీ యింట్లోకి ఎలా, ఎందుకు వచ్చింది—ఎలా చనిపోయింది. అని పోలీసులు కూపీ లాగుతున్నారు.

* * *

'ఈ వ్యక్తి చనిపోయాడు' అని ఢిల్లీ ఆసుపత్రిలో ఒకరోగిని గురించి చెప్తే అతని శవాన్ని యింటికి తెచ్చి కర్మకాండలు చేయడం ఆరంభించారట కానీ, అంతా కొయ్యబారి పోయేలా ఆశవం లేచి, కూర్చుందట—అతను చావనే లేదట. అపస్మారక దశలో వుండగా ఆసుపత్రిలో పొరపాటున అలా చెప్పారట—యు సీ, దెఆర్ హాస్పిటల్స్, యాహ్!





నవ్వు-నవ్వించు!

ఎల్. మాలకొండయ్య

సంతోషపూరితమైన నవ్వు జీవితానికొక మందు గుళిక. ఆ మాత్ర జీవిత బాధలను నివారిస్తుంది, హృద్ రోగాలను నయముచేస్తుంది, జీవిత భారాన్ని సులభ సాధ్య పరుస్తుంది, ఇంకా వెయ్యి సుఖాలను అందజేస్తుంది.

'నవ్వలేని వాడిని దరిజేర్చ నీకు' అన్నాడొక మహనీయుడు. ప్రతి చిరునవ్వు మానవుని జీవితాన్ని పొడిగిస్తుంది; అది మానవ జీవితానికొక తియ్యని ద్రాక్ష రసము.

హృదయ పూర్వకంగా నవ్విచూడు, నీ ఆరోగ్యమెంత బాగుపడుతుందో!

నీ మిత్రుని నవ్వించి చూడు, అతని జీవితమెంత సంతోషమవుతుందో!

నీ శత్రువుని నవ్వించి చూడు, అతడు నిన్నెంత తక్కువగా ద్వేషిస్తాడో!

పరిచయము లేనివాని నవ్వించి చూడు అతడెంత నమ్మకస్తుడవుతాడో!

దుఃఖ భరితుడ్ని నవ్వించి చూడు అతడెంత విచార రహితుడవుతాడో!

నిరాశ జెందిన వాని నవ్వించిచూడు అతని ఆశలెంత చిగురించునో!

ముసలివాని నవ్వించి చూడు ఆతనెంత పడుచుతన మనుభవించునో!

శిశువును నవ్వించి చూడు వాని ఆనందారోగ్యాలకు అంతుగలదేమో!

మన నిత్య కృత్యాల్లో, మానసిక, శారీరక బాధల్లో ఒక మంచి హృదయ పూర్వకమైన నవ్వు, జీవితానికే వెలుగు శోభగాదా? అదొక దివ్యదీవెన గాదా?

సంతోష కరమైన నవ్వు, శారీరక వ్యాయామముకంటె శ్రేష్ఠమైనది.

నవ్వగలమనిషి డిగ్రీలేని డాక్టరు!

రోగుల గదిలో పీపాల మందులు, డబ్బాల మాత్రలకంటే అతని చిరునగవు ముఖము ఎంతో వెలుగును, శాంతిని చేకూర్చగలదు.

నవ్వును నేర్చుకోవచ్చును, సాధించవచ్చును. నవ్వుల వారాయణాలో చెడు బుద్ధులకు తావుండదు.

నవ్వేవారిలో పదిలో తొమ్మండుగురు దీనబాంధవులై వుంటారు.

సంతోషపు నవ్వు విలువ? సామాన్యముగాదు. మహోత్తమమైనది.

జీవితములోని గరకు మలుపులను సరిదిద్దగలదు నవ్వు!

జీవిత వృక్షాన్నే కుసుమ గుచ్ఛముగా చేయగలదు నవ్వు!

నవ్వు తానున్నచోటెల్లా పూలవర్షాన్ని, సూర్యరశ్మిని కురిపిస్తుంది!

మానవ బలహీనతలను చూచి ఏడ్చుటకంటే, నవ్వుటే మేలు.

నవ్వును ప్రాణ సమానంగా మనం కాపాడుకోవాలి. నవ్వుతూ దురాచారాలు చెయ్యలేరు.

నవ్వుతూ దొంగతనాలు, కుట్రలు, హత్యలు చెయ్యగలరా?

దుష్టత్వానికి నవ్వు పరమ విరోధి; దుర్వ్యవహారానికి అగర్భ శత్రువు. ప్రతి సత్కార్యానికి నవ్వు ఆత్మబంధువు.

నవ్వు విజ్ఞానానికి గీటురాయి, హృదయానికి చలువవేదిక, శీలానికి సహకారిణి.


నవ్వు భయాన్ని దుర్మాగలదు దుఃఖాన్ని దాచగలదు నిరాశను ఎదురించగలదు పేదరికాన్ని మరిపించగలదు.

నవ్వొక పరిమళ పుష్పకాదా? తన సువాసన నందరికీ అందించుట లేదా? చిరునవ్వు పున్నమినాటి చంద్రబింబము కాదా? తన వెన్నెలజల్లు ప్రజలందరిపై వెదజల్లుట లేదా?

నవ్వుకు ఖర్చే మీ లేదు; పిలిస్తే వస్తుంది; కాంతి కిరణాలను వెదజల్లి వెళ్తుంది; దాని అందాన్ని, ఆనందాన్ని కాలము తుడిచివేయలేదు.

నవ్వుకు వయసు ముదరదు; పుట్టినప్పటినుండి గిట్టేవరకు అనుభవించవచ్చు.

నవ్వు జీవితానికొక వెలుగు దివ్వె, హృదయానికొక సూర్యరశ్మి, నవ్వులేకుండా మనము వాసనలేని పువ్వులం, వెన్నెలలేని చంద్రబింబాలం. ●



ప్రశ్నావళి

....కె. రామలక్ష్మి....

ఎమ్. ఎస్. పూనా

ఏమండీ రామలక్ష్మిగారూ పత్రికల ముఖచిత్రంమీద నటీనటుల చిత్రాలను వేసేనందువల్ల పత్రికలవారికి డబ్బు ముడుతుందా? లేక కేవలం ఆకర్షణ కొరకే వేస్తూంటారా!

డబ్బు ముట్టదు. సరికదా చేతిచవురు కూడా. పాఠకుల అభిరుచులని పట్టి వారిని ఆకర్షించే హంగులలో యీ ముఖ చిత్రం కూడా ఒకటి. అంతే.

కె ఎస్. ఆర్, ఇచ్ఛాపురం

మద్యనిషేధం అంటూ మద్యం కొట్లు పెట్టారు ఎందువల్ల? కారణం ఏమిటి?

మీరు ఏయుగంలో నిద్ర ప్రారంభించారు. స్వామీ? లేక మీ వూరికి ఏపత్రికలూ వార్తలూ రావా? ... ఆంధ్రలో మద్యనిషేధం రద్దయింది అదీకారణం.

జె. ఆర్, అత్తిలి

నేను ఆడదాన్నే నాకు ప్రతి స్త్రీ వలెనే కొన్ని కోరికలు ఉన్నాయి...

మీరంత గట్టిగా చెప్తున్నా నమ్మలేని నిర్భాగ్యురాలిని నన్ను మన్నించు రజనీ! నువ్వు ఆడదానివి కావు.

యల్. కె. ఆర్, పెద్దయల్లంపల్లి

మనిషి మనసులో ఒక గాయం తగిలింది. తిరిగి ఆ గాయం మీదనే దెబ్బ తగిలితే అతని బాధ ఎలా ఉంటుంది?

చూడు చిట్టి తండ్రీ, దెబ్బమీద దెబ్బ తగలడమే లోకన్యాయం. కాలికి రాయి తగిలితే రెండోసారి తగలకుండా రాయే నా తీసి పక్కకి పారేయాలి. మనమేనా చూసుకు నడవాలి. ఏం చేస్తాం చెప్పు?

ఎస్, ఎమ్, నర్సపట్నం

కళలలో ఒకటైన డ్రాయింగుపై మీ అభిప్రాయమేమి? అర్ధనగ్న దృశ్యములను పొగుడుచున్న ప్రజలలో మంచి భావాలతో గల దృశ్యాలను చిత్రించి ఏ విధముగా వారిని మెప్పించకలము?

డ్రాయింగుపై నాకు సదభిప్రాయమేకలదు. అర్ధనగ్న దృశ్యములను చూసి పొగుడుచున్నప్రజలలో మంచిభావాలు కలుగవలెనన్న—1. వారికన్నులకు గంతలు కట్టవలెను. 2. ఏమియు చూడకుండా శాసించుట సాధ్యమైన అట్లు చేయవలెను 3. 'పొలమునుండి' అనియు, 'ఇంటినుండి' అనియూ సదుద్దేశ ప్రోత్సాహకర డ్రాయింగులనే చూపునట్లు పత్రికలను సహితము అదుపునందుపెట్టు ప్రయత్నములు సహితము చేయదగును...... ఏమంటారు?!

జి ఎల్. ఎమ్, ప్రేమనగరం, గంజాం

మీరు మొదటిసారిగా బాబ్ చేయించుకొన్నప్పుడు మిమ్మల్ని విమర్శించేవారా? అప్పుడు మీ భావాలు వివరించండి.

విమర్శిస్తారనే భయం ఉంటే మనకు నచ్చిన దోవనకాక నలుగురూ నడిచినదారినే నడిచేదాన్ని. నాకాభయం మా అమ్మ నాన్నాఎప్పుడూ చెప్పలేదు. అందుకే నిర్భయంగా చేద్దామనుకున్నది చేయడం, దానివల్ల ఏర్పడిన సాధకబాధకాలని గుప్ చిప్‌గా అనుభవించడం అలవాటైంది నాకు....అయినా నాస్వంతజుట్టు కత్తిరించుకున్నానుగాని ఎవరి పిలకలూ కోయలేదు కదా?! ఇప్పుడెందుకాగొడవ?

జె వి. వి. కె ఆర్, వేగేశ్వరపురం

చాలా పత్రికలలో ఈ ప్రశ్నలు జవాబులు ప్రసిద్ధ రచయిత్రుల చేత ఇప్పిస్తారు. అలా ఎందుకు చేస్తారు?

రచయిత్రులకు తెలివి ఎక్కువ. నటీమణులకు రాసిపెట్టేవారు ఎక్కువ! అందుకని.

బి. జె. ఆర్, తాళ్ల పొద్దుటూరు

అక్కయ్య, మానవుని జీవితంలో ఆపదలు కలుగకపోతే?

హాయిగా జల్సారాయుడిలా వుండేవాడు.

కె. బి, కాకినాడ

పిల్లలెందుకండి అలా హాయిగా ఉంటారు?

పిల్లల ప్రత్యేకత ఏమిటో తెలుసా? గడచిపోయిన దాన్ని గురించి రానున్నదాన్ని గురించి ఆలోచించరు. హాయిగా వర్తమానంలో జీవిస్తారు అదే మనం చేయలేని పని.

కె. ఎస్. కె, తా॥ ఆర్యూరు

నేటి సమాజంలో పేద కూతురు యొక్క తండ్రి వరకట్నం చెల్లించే స్థితిలో లేనప్పుడు అతడు చేయవలసినదేమిటి? ఇటు కూతురు అటు తండ్రి కట్నం కోసం బలి కావలసినదేనా?

అబ్బే అదేంపనండీ! గుమ్మడి లాంటి పేదవాడికో జయలలితలాంటి బీదకూతురుందనుకోండి. ఆపిల్లదాన్ని ఏ ప్రెసిడెన్సీలోనో చదివించాలి. జయలలితలాంటి ఆచారులాంటి చిన్నది ఏ. నాగేస్వరావునో ప్రేమించి—నాన్నా—....వీరు...... అంటూ గుమ్మడికి పరిచయంచేయాలి.గుమ్మడేమో నాయనా నాకిదే రెండు కళ్ళూ పంచ ప్రాణాలూ నీచేతుల్లో పెడతాను పుచ్చుకో, అనేయాలి. ఇంకేముంది? కట్నం లేదు కథాలేదు! ఎలా ఉంది మన అయిడియా?!

సి. హెచ్. జి. ఆర్, భవానిపాట్నా

ఈ కాలం మనిషికి ఎన్నో అర్హతలు కావాలి ఉద్యోగానికి. మరి మనస్సుకు ఏం అర్హతలు కావాలి ప్రేమించి ప్రేమ పొందడానికి?

ప్రేమించడానికి పొలిటీషియన్ అవడానికీ అర్హతలు అక్కరలేదని మీ ఉద్దేశ్యం? అంతేనా!

ఎన్. ఎమ్. ఆర్, చిత్తూరు

హీరో హీరోయినులు మొదటి కలయికలో దూషించుకొంటూ పాట పాడి మళ్లీ కలుసుకొంటారు ఎందుకని? దూషించుకొని అలా ఉండి పోరాదా?.

ఉండిపోవచ్చు. మాటల్లేని చిత్రం తీస్తారట శ్రీధర్. తరువాయి ఈ ఫిల్మ్ లేనిసినిమా?. అయిడియా చెప్పాలి.

ఎమ్ డి ఎమ్, ఊటుపల్లి

నేను 'ఆశ నిరాశలు' అని ఒక కథ రాశాను...

నేనూ రాశాను. దానిపేరు నిస్పృహ.బాగుందా?

ఆర్. జి. పి, ముద్దనూరు (కడప)

జాబు ఎడ్రసుకు చేరినంత సులభముగా మనుష్యుడు చేరలేడు. కారణం?

మనుష్యుడు సశరీరుడు కదండీ కర్మ!

వి. వి. ఆర్. ఎస్, విజయనగరం

ఆడదానిని చదివించడం కంటె పొరపాటు మరొకటి లేదు?


మరి ఏంచేద్దామంటారు? మీలాంటి ప్రబుద్ధులు వద్దన్నా ఆడాళ్ళు చదివేస్తున్నారే?

ఎస్. వి. కె. జె, తెణుకు

నిర్మలమైన మనస్సుతో అతన్ని ప్రేమించి స్నేహం చేశాను. కాని ఫలితం అతనిచే మోసగింప పడడం.

మీరు ముందు స్నేహం చేసి, తరవాత ప్రేమించ వలసింది. అప్పుడిలా మోసపోవడానికి అవకాశం తక్కువ. స్నేహం పెంపొంది ఒకరి నొకరు బాగా అర్థం చేసుకుంటే—ప్రేమ అదే పెంపొందుతుంది. ●

పచ్చ విప్లవం స్వరూపం



వ్యవసాయానికి తోడ్పడే ఒక యంత్రం.

ఫొటోలు, వ్యాసం :

—శ్రీధర్స్ ఆం. ప్ర. ప్రెస్ ఫొటో సర్వీస్

'ఆంధ్రప్రదేశ్'లో విప్లవం ఒకటి జరుగుతోంది! అది రక్తసిక్తమయినది కాదు, ప్రాణాలని తీసేది కాదు— పచ్చని పయిరు సంపదని పెంచి దేశ సౌభాగ్యాన్ని పెంచేది.........

'పచ్చని విప్లవం' అనే మాటని ఈ సందర్భంలో వాడవచ్చు. ఇది ఎటువంటి విప్లవం? తగినంత నీరు, మంచి విత్తనాలు, ఎరువులు, ఆధునిక యంత్రసామగ్రి సరయిన వ్యవస్థీకరణం, సహకారం— ఇవన్నీ తోడ్పడితే ఏర్పడే విప్లవం!

ఈ సహాయాలన్నిటినీ సమకూర్చే ఒక సంస్థపేరు 'ఆంధ్రప్రదేశ్ ఎగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్'. ఇది 1968లో కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలిసి ఏర్పరచిన సంస్థ.

బావులు తవ్వటం (లేక దొల్చటం) భూమి అభివృద్ధి చేయించటం, సేవా కేంద్రాలని నెలకొల్పటం ఈ సంస్థ ప్రధాన కార్యకలాపాలు. యంత్రసామగ్రి కొనటానికి అప్పులు కూడా ఈ సంస్థ ఏర్పరుస్తుంది.

నీటిఎద్దడి వచ్చినప్పుడల్లా భూగర్భం లోని జలాన్ని బాగా లోతుకి తవ్వి బయటికి తియ్యాలని అందరూ అంటూ ఉంటారు. ఈ ఎద్దడి పోగానే అంతా మరిచిపోతారు ఈ పరిస్థితిని మార్చటానికి ప్రయత్నిస్తోంది. ఆం. ప్ర. ఎ. ఇం. కా. వీలయిన చోటెల్లా బావులకోసం తవ్వి పంపులుపెట్టటానికి ప్రయత్నిస్తోంది. ఇప్పటికి 400 గ్రామాలవద్ద గొట్టం బావులని ఏర్పరచారు.


ఎండిన నేలమీదకి నీరు పెల్లుబికి వస్తే ఎంత ఆనందం, ఎంత సందడి! ఒక బిడ్డ పుట్టినట్లే ఉంటుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి!

ఈ సంస్థవద్ద 45 డ్రిల్లింగ్ మెషీన్లు (దొలిచే యంత్రాలు) ఉన్నాయి. ఇవికాక పాడుపడుతున్న బావులని బాగు చేసే యంత్రపరికరం కూడా ఉంది. 1969 ఫిబ్రవరినుంచి జూన్ దాకా 2500 బావులని మరమ్మత్తు చేశారు...


భూమి అభివృద్ధి కార్యకలాపం ఎలాగ ఉంటుంది? ఇది ఎక్కువగా బుల్‌డోజర్స్ వంటి యంత్రాలతో సాధించే పని కాబట్టి ఆం. ప్ర. ఎ. ఇం. కా సంస్థ 105 మట్టిరవాణాయంత్రాలని సంపాదించుకుంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వద్దనుంచి...

సేవాకేంద్రాలు యంత్రపరికరాల్ని బాడుగకి ఇవ్వటానికి నెలకొల్పబడ్డాయి. ప్రతి కేంద్రంలోనూ 15 క్రాలర్‌ట్రాక్టర్లూ, 10 చక్రాల ట్రాక్టర్లూ ఉంటాయి. వీటి బాడుగ గంటకి 20 నుంచి 30 రూపాయిలదాకా ఉంటుంది. వీటిని ఎందరో అద్దెకి తీసుకుంటూ ఉంటారు.

ఇన్ని విధాలుగా రయితులకి తోడ్పడుతోంది ఈ సంస్థ. ఇది ఇంకా పెరిగి ఇంకా ఎందరో రయితుల జీవితాలలో పచ్చ విప్లవం ప్రారంభించాలి!




భూమిలోనుంచి పెల్లుబికివచ్చే నీరు



భారత దేశంలో తయారయిన బుల్‌డోజర్.

వర్షం

నందం రామారావు



'చాలా రోజులుకొచ్చావే సత్తిరాజూ!'

'ఇవ్వాళెక్కడ్నుంచొస్తున్నావు?'

'ఏందుకని రావడంలేదు?'

సత్తిరాజు చుట్టూ ఐదుగురు ఆడవాళ్ళున్నారు.

వాళ్ళ ముందర అనేకరంగుల చీరలున్నాయి. ఆ చీరలు అందంగా వున్నాయి. చూడముచ్చటగానూ వున్నాయి.

'ఈ చీరెంత సత్తిరాజూ?'

సత్తిరాజు ఆ చీరను చూశాడు.

ఆ చీర గులాబీ రంగు మీద పచ్చ బోర్డరుండి తేలిగ్గా వుంది.

ధర చెప్పాడు.

'అబ్బో! ఏమిటి ధర చాలా చెబుతున్నావ్?'

'లేదమ్మగారు! క్రితంసారికూడా ఇదే ధరకొన్నారు. కాకపోతే రంగు తేడా. మీ దగ్గర ఎక్కువ తీసుకుంటానా?'

'ఆ మాటలకేం వుందిలే. చెప్పు. చెప్పు!'

'లేదండి. గిట్టుబాటు కాదు.'

'రంగుంటుందా?'

'వుంటుందండి.'

'సరే ఇంటికిరా డబ్బిస్తా. ఏమేవ్ గంగా! వస్తావ్. నువ్వూ తీసుకుంటున్నావా?'

ఆమె చీర తీసుకెళ్ళిపోయింది.

'ఇదిగో సత్తిరాజా! ఈ చీర ఏంటో చెప్పు.'

దూళి రంగుచీరమీద అంతా బుటా.

'ఈ చీర మీకు బావుంటుందండి. ఈ రంగులో నాలుగు చీరలు తీసుకొచ్చాను. ఐపోయాయి. ఇదొక్కటే మిగిలింది.'

'సత్తిరాజుదగ్గర చీరలు చూడటం కొనకుండా వెళ్ళడమూనా?'

సత్తిరాజు నవ్వుకున్నాడు.

ఆరోజు అతను చాలా చీరెలు అమ్మాడు. బాగానే గిట్టుబాటయింది.

సత్తిరాజు చీరెలన్నీ శుభ్రంగా మూట కట్టాడు. కుర్రాడి నెత్తిమీద ఆ మూటను పెట్టి—

'ఒరేయ్! నువ్వు సుందరమ్మగారింటికెళ్ళి, మూట వారింట్లో ఇచ్చి, నువ్వింటికెళ్ళిపో. రేపొద్దునే వొచ్చేయి. నేను సాయంత్రానికి మా వూరెళ్ళిపోతాను' అన్నాడు.

సత్తిరాజు భోజనం చేసి సుందరమ్మగారింటికొచ్చాడు.

ఆ ఇల్లు చాలా నిశ్శబ్దంగా వుంది. బయట లైటుకూడా వేసి లేదు.

సత్తిరాజు వెళ్ళి తలుపు తట్టాడు. కాస్సేపట్లో తలుపు తీసుకుని సుందరమ్మ వొచ్చింది.

'కుర్రాడు బట్టలమూట ఇచ్చాడాండీ!' అన్నాడు.

'ఇచ్చాడు. లోపల పెట్టించాను. కావాలా?'

'వొద్దండి.'

'ఇవేళేమాత్రం అమ్మావ్?'

'బాగానే అమ్మానండి. అంతా మీ దయ. ఈవూరికి మొదటిసారిగా వొచ్చినప్పుడు, నాదగ్గర కొని నాకో దారి చూపించారు. మీ అభిమానంవల్ల బాగానే వున్నానండి.'

సుందరమ్మ పొంగిపోయింది.

'ఈ ఆరొందలూ మీ దగ్గరుంచండి. రేపెళ్ళేటప్పుడు తీసుకుంటాను' సత్తిరాజు లెక్కపెట్టి ఆమెకిచ్చాడు.

సుందరమ్మ లోపలకెళ్ళింది.

సత్తిరాజా చాప దులిపి పక్క వేశాడు అరుగుమీద. కాస్సేపట్లో సుందరమ్మ సత్తిరాజుదగ్గరకు మజ్జిగ గ్లాసుతో వొచ్చి—

'తీసుకో' అన్నది.

'భోజనం చేసొచ్చానండి.'

'పర్లేదు. తీసుకో'

'అయ్యగారు లేరాండి?'

'పొలంలో కుప్పలేశారు. ఈ రాత్రికి రారు' అప్పటికి చాలా టైమయింది. వూరంతా నిద్రపోతోంది. ఎక్కడో దూరాన కుక్కొకటి అరుస్తోంది. కీచురాళ్ళు వికృతంగా అరుస్తున్నాయి. ఆకాశంలో నక్షత్రాలు ఛమక్ ఛమక్ మంటున్నాయి. ఈదురుగాలి వీస్తోంది. మబ్బులు పడుతున్నయి. ఏ క్షణంలోనైనా వర్షం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

సత్తిరాజా పడుకున్నాడు. అతనికి నిద్ర రావడం లేదు! ఈ పాటికి భార్యా, కొడుకూ భోజనాలు చేసి పడుకుంటారు. తను లేని మంచంకేసి భార్య దిగులుగా చూస్తుంటుంది. కొడుకుని బాగా చదివించాలి. తనలాటి బతుకు వాడికి కలగనీయకూడదు. తను జీవితాన్ని గురించి ఎన్ని కలలుగన్నాడు! అన్నీ కూలిపోయాయి. తన బంగారు జీవితాన్ని నాన్న తినేశాడు! నాన్న... అవును నాన్నే...అతి దారుణంగా తినేశాడు!

వర్షం

'నాయనా సత్తిరాజూ! ఇంక నే చదువు చెప్పించలేను. నా వల్లకాదు. మన నేత పని నేర్చుకో. మనకు లోటుండదు. ఈ వృత్తి వున్నంతకాలం మన బతుకులు హాయిగా గడచిపోతాయి. వృత్తిని నమ్ముకోడం ఎప్పటికైనా మంచిదే. నా మాట కాదనకు. నేను పండిపోయాను. రాలిపోతాను!' నాన్న కళ్ళల్లో కన్నీళ్ళు నిలిచాయి.

తను మాట్లాడలేకపోయాడు. పై చదువులు చదవడానికి నోచుకోలేకపోయాడు. ఆ సంవత్సరమే నాన్న చనిపోయాడు! తప్పనిసరై, గత్యంతరంలేక పరిస్థితులకు లొంగిపోయాడు! తన ఆశలూ, కోర్కెలూ అన్నీ కూలిపోయాయని బాధపడ్డాడు. బ్రతుకు తెరువుకోసం వృత్తిపని నేర్చుకోక తప్పలేదు!

రెండో సంవత్సరం పెళ్ళి చేసుకున్నాడు.

భార్య ఎటువంటిదోనని భయపడ్డాడు. అతనికి అనుకూలవతైన భార్యే లభించింది.

ప్రొద్దునే లేచి అన్ని పనులూ చేసేది. భర్తక్కావలసిన సహాయం చేసేది. సలహాలిచ్చేది. వాళ్ళ దాంపత్యం సుఖంగా, ఆనందంగా సాగిపోతోంది.

మరో సంవత్సరానికి వారికో యువరాజా కలిగాడు.

పదేసిరోజులిలా పరాయి వూళ్ళల్లో భార్యనూ, కొడుకునీ వదలిపెట్టివుండడం సత్తిరాజుకూ విచారంగానే వుండేది!

'మీరిలా తిరగడం బావుండలేదు!' అనేది సుభద్ర.

'మరెలా?' నవ్వేవాడు.

'మీరెప్పుడూ నాదగ్గరే వుండాలి. మిమ్మల్నొదిలి వుండాలంటే నాకు చాలా భయంగా వుంటోంది!'

'పిచ్చిదానా! మరి జీవితాలు గడిచేదెలా? బాబుకు బాగా చదువు చెప్పించాలా. వాడు పెద్దవాడై ఉద్యోగం చేసేటప్పుడు ఇద్దరం ఒకేచోట వుందాం. సరేనా?' భార్య బుగ్గమీద సున్నితంగా చేతులు వేసేవాడు.

సుభద్ర బోల్డు సిగ్గుపడిపోయేది.

సత్తిరాజా తృప్తిగా నవ్వుకున్నాడు.

చలిగావుంటే నిండా దుప్పటి కప్పుకున్నాడు.

ఆకాశంలో మబ్బులు దట్టంగా పేరుకున్నాయి.

ఈదురుగాలి బలంగా వస్తోంది. వీధిలో స్ట్రీట్ లైట్స్ ఆరిపోయాయి. ఆ దారంతా చీకటిగా వుంద.


సత్తిరాజా ముడుచుకు పడుకున్నాడు. అయినా, చలి ఎముకల్ని కొరికేస్తోంది. ఆ అరుగుమీద ఎటువంటి ఆచ్ఛాదనా లేకపోవడంవల్ల ఈదురుగాలి శబ్దం వింతగా వుంది. కీచురాళ్ళ శబ్దం—ఒక వున్మాదినిదట్లో వికృతంగా అరచినట్టుగావుంది.

అనుకున్నట్టుగా వర్షం వచ్చేసింది. చిన్నదిగా కాదు. బ్రహ్మాండంగా వొచ్చేసింది. ఉరుములూ, మెరుపులూ, గాలి. ఎక్కడా ఏమీ కనుపించడంలేదు.

వర్షం అరుగుమీద పడుతోంది. సత్తిరాజు దిగ్గున లేచాడు. చాప చుట్టాడు. గోడ కానుకుని బయటకు చూస్తుండిపోయాడు!

అంతా అంధకారం. నింగీ, నేలా, చెట్లూ అన్నీ ఆ చీకట్లో కలిసిపోయాయి. సర్వం చీకటిముద్దలా వుంది. ఒక్కసారిగా మెరిసింది. ఆ మెరుపులో నేలంతా జలమయంగా వుంది. రోడ్లు మునిగిపోయాయి.

సత్తిరాజా సుందరమ్మను లేపుదామని





బంధీ గోద్రెజ్ నం.1లో చేయబడింది

గోద్రెజ్ నం.1 యొక్క మృదు మధురమైన గులాబీ పరిమళం, స్నానంచేసిన తరువాత, చాలా సేపు మీ వెనువెంట తారాడుతూ ఉంటుంది. మీగడ వంటిదాని పుష్కలమైన నురుగు మీచర్మాన్ని లాలిస్తుంది; దానిని అధిక సౌందర్యవంతం చేస్తుంది.



గోద్రెజ్ నం. 1 విస్తారమైన మన్నిక గల సౌందర్యపు సబ్బు.

Interpub

కున్నాడు? నగంపైగా తడిసిపోయాడు? మరికాసేపు ఆ అరుగుమీదుంటే పూర్తిగా తడిసిపోతాడు!

సత్తిరాజు కెందుకో ఆమెను లేప బుద్ధి కాలేదు.

ఈ అర్ధరాత్రి సమయంలో ఆమెకు ఇబ్బంది కలిగించడం అతనికి ఇష్టంలేక పోయింది.

తనీ వూరొచ్చినప్పుడల్లా పడుకోడానికింత చోటిచ్చి చాపా, దుప్పటిస్తోంది. తెలిసినవారందరిచేతా చీరలు కొనిపిస్తోంది. ఆమె అభిమానంతో తన సంసారం సుఖంగా గడచిపోతోంది.

సుందరమ్మ ఎంత మంచిది!

ఇప్పుడా ఇంటి తలుపులు తెరచుకున్నాయి.

సత్తిరాజు తలెత్తి చూశాడు.

దీపం బుడ్డి పట్టుకుని ఎదురుగా సుందరమ్మ!

'సత్తిరాజు? వర్షంలో తడిసిపోతున్నావు. లోపలకొచ్చి పడుకో' అన్నది.

'అబ్బే! ఎందుకలెండి. ఫర్లేదు.'

ఆమె నవ్వి—

'ఇలా తెల్లవార్లూ వర్షంలో తడుస్తావా? భలేవాడివి. లే.లే' అన్నది.

సత్తిరాజు చాప దుప్పటి తీసుకుని లోపలకొచ్చాడు.

'ఇంత పెద్ద వర్షం వస్తూ చలిగాలి

వర్షం

వీస్తుంటే లేవకుండా ఏం చేద్దామని?'

సత్తిరాజు మాట్లాడలేదు. ఒక్కపక్కన బెంచీ వుంది. అక్కడకెళ్ళి దానిమీద కూర్చున్నాడు.

సుందరమ్మ దీపం బుడ్డి హాల్లో పెట్టింది. ఒకసారి గదిలోకి వెళ్ళింది.

సత్తిరాజు ఆ బెంచీమీద చాప పరిచాడు. పడుకోబోతుండగా సుందరమ్మ వొచ్చింది.

'అదేమిటి సత్తిరాజూ! అక్కడ పడుకుంటావ్?'

అతను పడుకోబోయేవాడల్లా లేచి కూర్చున్నాడు.

బయట వర్షం ఇంకా కురుస్తూనే వుంది. చలిగాలికి చేతులు వంకర్లుపోతున్నాయి. శరీరం యావత్తూ మంచులో కూర్చున్నట్టుగా వుంది.

'ఆ గదిలోకొచ్చి పడుకో సత్తిరాజూ!?' అన్నది సుందరమ్మ.

'ఇక్కడ బాగానేవుందండి.'

'ఈ ఇల్లు నీకు కొత్తదికాదు. ఎందుకలా సిగ్గుపడతావ్. వొచ్చి ఆ గదిలో పడుకో' అంటూ చొరవగా సుందరమ్మ అతని చేతులు పట్టుకుంది.

సత్తిరాజు ఆమె ప్రవర్తనకు ఆశ్చర్యపోయాడు.

తలెత్తి చూశాడు. సుందరమ్మ నవ్వుతోంది!

సుందరమ్మ అతన్ని ఆ బెంచీమీద నుంచి లేపింది.

అతనిచేతులు పట్టుకుని గదిలోకి తీసుకెళ్ళింది.

సత్తిరాజు మాట్లాడలేకపోయాడు. యాంత్రికంగా ఆమెను అనుసరించాడు.

'కూర్చో' అంటూ అతన్ని మంచం మీద కూర్చోబెట్టింది.

ఇదంతా సత్తిరాజుకు విచిత్రంగా వుంది. కలలోలా వుంది.

నమ్మలేనిదిగా వుంది!

'ఏమిటలా చూస్తున్నావు?' అన్నది నవ్వుతూ.

సత్తిరాజు విభ్రాంతిగా ఆమెను చూశాడు.

సుందరమ్మ చాలా అందంగా వుంది. ఖరీదైనచీర కట్టింది. తల్లో మల్లెపూలు వెక్కిరిస్తున్నాయి. ఆమె కళ్లల్లో కోర్కెలు కవ్విస్తున్నాయి. గులాబీల పరిమళం ఆశలు కలిగిస్తోంది. ఎర్రని అధరాలు చిలిపిగా వెక్కిరిస్తున్నాయి. అప్పుడామె దేవతలా మెరిసిపోతోంది!

కిటికీలు దబదబా కొట్టుకున్నాయి. వర్షం పడుతూనే వుంది. చలిగాలి రివ్వున వీస్తోంది. కిటికీలోంచొచ్చిన మెరుపులో సుందరమ్మను చూసి సత్తిరాజు అదోలా అయిపోయాడు.


ఆమె లేచివెళ్ళి కిటికీ మూసేసింది. వొచ్చి సత్తిరాజు పక్కన కూర్చుంది. ప్రేమగా అతని వీపుమీద చేయి వేసింది. ఆ తర్వాత అన్నది—

'ఎందుకలా ఖంగారుపడతావ్? నేనందంగా లేనా?'

సత్తిరాజుకి అయోమయంగా వుంది. ఆమె స్పర్శ వెచ్చగా వుంది. గగుర్పాటు వుంది. నరాలన్నీ ఉద్రేకంగా కొట్టుకుంటున్నాయి. వెన్నులోంచి ఏదో జరజరా పాకుతోంది. తను నిలువలేకపోతున్నాడు. ఎక్కడో అందని లోకంలో విహరిస్తున్నట్టుగా వుంది!

ఆ సమయంలో దూరంగా ఎక్కడో పెద్ద శబ్దం చేస్తూ పిడుగు పడింది. ప్రళయం విరిగి మీదపడినట్టు సత్తిరాజు ఉలిక్కిపడ్డాడు!

'సుందరమ్మగారూ!' అన్నాడు.



"ఈ రాత్రిని రాతిగా చేయకు సత్తి రాజూ! బయట చూడు ఎలా వుందో. ఈ రాత్రి మనకోసమే.'

'మీరు...'

'మాట్లాడకు సత్తిరాజూ! ఇప్పుడు నేను నీదాన్ని...'

సత్తిరాజు ఆమె ముఖంలోకి చూశాడు.

*　　*　　*

సత్తిరాజుకు భార్య గుర్తుకొచ్చింది. భార్యకు తనమీదున్న ప్రేమ గుర్తుకొచ్చింది. తప్పటడుగులు వేస్తూ నడుస్తున్న కొడుకు గుర్తుకొచ్చాడు. ముద్దు ముద్దుగా మాట్లాడుతున్న వాడి ముఖం గుర్తుకొచ్చింది.

వీళ్లందరూ తన్ను నమ్ముకున్నవారు. వీళ్లందరికీ అన్యాయం చేశాడా? రాత్రి జరిగిన సంఘటన భార్యకు తెలిస్తే తన ముఖం చూస్తుందా? సుభద్రకు తీరని అన్యాయం చేసినవాడవుతాడా? రాత్రెందుకిలా జరిగింది?

అప్పుడతనికి భార్య తన కళ్లెదుట దీనంగా నుంచున్నట్టనిపించింది. అప్రయత్నంగా అతని కళ్లు చెమ్మగిల్లాయి.

సత్తిరాజు బట్టలు సర్దుకున్నాడు. చీరలమూట తీసుకున్నాడు. కాసేపు ఆ ఇంటికేసి చూశాడు.

సుందరమ్మ కనిపించలేదు!

అతను గబ గబా బయటకొచ్చి నడవసాగాడు.

*　　*　　*

ఒక చిన్న స్టేషన్లో బండి ఆగింది.

అంత పెద్ద రైల్లోంచి సత్తిరాజు ఒక్కడే దిగాడు?

అతను బయటకొచ్చాడు.

అప్పటికి రాత్రి పదకొండు గంటలు దాటింది. కూలీలు ఎవరూ లేకపోవడం వల్ల చీరల మూటను తనే మోసుకున్నాడు.

ఆ దారంతా చీకటి కురుస్తోంది. రోడ్డు ప్రక్కనున్న చెలువుల్లోంచి కప్పలు అరుస్తున్నాయి. నల్లని మేఘాలు ఆకాశంనిండా కప్పుకున్నాయి. ఉరుములూ మెరుపులూ పోటీ పడుతున్నాయి. ప్రాణం పోతున్న మనిషి ఒక్కసారిగా లేచి గావుకేక పెట్టినట్టు కుక్కలు యేడుస్తున్నాయి. చలిగాలి వీస్తోంది. వర్షం రావడానికి సిద్ధంగా వుంది. సత్తిరాజు గబ గబా నడవసాగాడు.

అతనికీ వాతావరణం—సుందరమైన, మనోహరమైన ఉద్యానవనంలో విహరిస్తున్నట్టుగా వుంది. కాసేపట్లో సుభద్ర కౌగిలిలో ఇమిడిపోతాడు.

ఆ వెంటనే అతనికి రాత్రి జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది!

'సుందరమ్మా' అనుకున్నాడు బాధగా.

సత్తిరాజు ఇంటికొచ్చాడు. అరుగు మీద బట్టలమూట పెట్టాడు.

సుభద్రను పిలిచాడు. తలుపులు తెరచుకోలేదు.

భార్య నిద్రపోతుందేమో ననుకున్నాడు.

కిటికీ దగ్గరకెళ్లి తలుపులు మూసుకున్నాడా

అతను కిటికీ దగ్గరకెళ్లాడు. మూసి వున్నాయి.

'సుభద్రా' అని పిలవబోయాడు.

అప్పుడతనికి ఏవో కొన్ని మాటలూ నవ్వులూ వినిపించాయి.

సత్తిరాజు ఒక్కక్షణంపాటు నిశ్చేష్టుడయ్యాడు. ఆ తర్వాత కోపంతో రెచ్చిపోయాడు.

'మీ ఆయనొస్తే?'

'ఆయన రాడు.'

'ఏం?'

'అదంతే.'

'నువ్వు చాలా అందంగా వున్నావు.'

సుభద్ర గర్వంగా నవ్వింది!

ఆ తర్వాత మాటలు సత్తిరాజు వినలేదు కోపంతో, అసహ్యంతో ముందుకు వెళ్లి తలుపు బద్దలుకొడదామనుకున్నాడు.

తను అమితంగా ప్రేమించిన భార్య! అగ్నిసాక్షిగా పెళ్లాడిన భార్య! పరాయి మొగాడితో—

ఇది భరించలేడు.

ఒకే ఒక పాపపు సంఘటనతో తన బ్రతుకంతా నాశనమయింది!

సత్తిరాజు తలుపు మీద చేయి వేయబోయాడు.

ఆ చేతులు తలుపుమీద పడ్డాయా? ఈ రోజుతో వాళ్ల జీవితాలు పరిసమాప్తి!

అప్పుడతనికి వెన్నుమీద ఎవరో బలంగా చరచినట్టుగా, ఇది కూడదని కర్తవ్యాన్ని బోధించినట్టుగా అనిపించింది. రాత్రి జరిగిన ఒకనాటి సన్నివేశం అతని కళ్ల ముందు కదిలింది. అప్రయత్నంగా అతని చేతులు జారిపోయాయి!

'సుభద్రా!' అంటూ తలుపుమీద చిన్న శబ్దం చేశాడు.

కాస్సేపటికి తలుపు తెరచుకున్నాయి.

'మీరా!' అంది సుభద్ర.

సత్తిరాజు మాట్లాడకుండా లోపలికెళ్లాడు.

మంచంమీద కొడుకు నిద్రపోతున్నాడు. కొడుకుని చూడగానే, ఎవరో బలంగా సుత్తితో అతని గుండెల్ని బ్రద్దలు గొడుతున్నట్టుగా అయిపోయాడు!

'ఎవడు వాడు?'

'..............'

'వాడికీ, నీకూ ఏమిటి

వర్షం

సంబంధం?'

'ఏమిటి మీరంటున్నది?'

'తిక్కగా మాట్లాడకు. నన్ను బుకాయించొద్దు. నన్నెందుకిలా మోసం చేశావ్?'

'మీరనవసరంగా...'

సుభద్ర చెంప చెళ్లుమంది!


'నువ్వు నా కష్టాల్లో సుఖాల్లో భాగం పంచుకున్న భార్యవనుకున్నాను. నా అంతటి అదృష్టవంతుడు లేడని మురిసిపోయాను. ఈ రోజు నీ నిజం బయటపడింది. ఎందుకు సుభద్రా! ఎందుకిలా ప్రవర్తించావ్?' కంఠం చలితో వణికింది.

ఆమె మాట్లాడలేదు. తలొంచుకుని భర్తకెదురుగా నుంచునుంది.

'సుభద్రా! నీమీదా బాబుమీదా ఎన్నో ఆశలు పెంచుకున్నాను. అవి కూలిపోతే నేను భరించలేను. ఇంకెప్పుడిలా ప్రవర్తించకు.'

సత్తిరాజు బయటకొచ్చాడు. గోడ కానుకుని కళ్ళు మూసుకున్నాడు. అతని కళ్లల్లో కన్నీళ్లు నిలిచాయి.

అవును! ఈ లోకంలో తప్పు చేయని వారుండరు. కొందరు తెలిసి చేస్తారు. మరికొందరు ఊహించక చేస్తారు. కొన్ని ప్రకృతిశక్తుల ప్రేరేపణవల్ల జరిగిపోతాయి. అంతమాత్రాన మనిషి నిజస్వరూపం ఇదని చెప్పలేం. సుభద్ర కూడా మనిషే. ఎక్కడో ఏదో లోపం జరిగింది. అర్థంకాని అయోమయపు బలహీనతకు లొంగిపోయింది! నిజం ఇది!



రాత్రి తనకేం జరిగింది! అలా జరుగుతుందని తనేనైనా ఊహించాడా? ఆ రకమైన వాతావరణం ముందేదైనా కనిపించిందా?

ఉరుముల్లో, మెరుపుల్లో, ప్రచండమైన వర్షంలో, కారుచీకట్లో... సుందరమ్మ... తనను బతిమలాడింది. బుజ్జగించింది.

ఆ సమయంలో తను ఏదోలా అయిపోయాడు. ఒకే ఒకక్షణం తను పతనమవడానికి! అప్పుడు తన భార్య నిండుగా, తన కళ్లముందు సాక్షాత్కరించింది. సుందరమ్మను విడిపించుకుని తలుపులు తీసుకుని గబగబా బయటకొచ్చేశాడు!

క్షణికమైన వ్యామోహానికి లోబడి భార్యకు అన్యాయం చేయలేకపోయాడు. అందుకు మనసు అంగీకరించలేకపోయింది!

ఇప్పుడు తన భార్య విషయం నలుగురికీ తెలిస్తే ... తను తలెత్తుకుని తిరగగలడా? తన బాబుకి భవిష్యత్తుంటుందా? తను చూసిన ఈ పాపపు సంఘటన తన గుండెల్లోనే వుండిపోవాలి.

* * *

ఒకానొక రాత్రి జరిగిన విచిత్రమైన సన్నివేశం—

సత్తిరాజు బాబుని వొడిలో కూర్చోపెట్టుకుని కూర్చున్నాడు. అతనిముందు పుస్తకాలున్నాయి. సత్తిరాజుని ఆనుకుని ఒక యువతి కూర్చునుంది.

'ఇవేళ్టికింక చాల్లెండి. చాలా రాత్రయింది' అంటూ బాబుని ఎత్తుకుంది.

ఆ దృశ్యాన్ని కిటికీలోంచి రూపుమాసిపోయి, చిక్కిపోయిన ఒకామె చూసింది.

'అవును! ఈ ఇంటికీ నాకూ ఋణం తీరిపోయింది.

'నాకింకిక్కడ స్థానం లేదు!'

అడుగులు వేసుకుంటూ ఆ చీకట్లో కలిసిపోయింది!

* * *

ఆ మాటలు సత్తిరాజు వింటే ఏమయ్యేదో తెలీదు! కానీ, అతను వినలేదని మాత్రం తెలుసు. ఎందుకంటే సుభద్ర ఆ మాటలు మనసులోనే అనుకున్నది గనుక! ●

ఆంధ్రప్రదేశ్ సమగ్రతకి ఆంధ్రుడు బలిపశువు

ప్రత్యేక రాష్ట్రంకోసం ఆంధ్రులు ఎన్ని సంవత్సరాలో ఆందోళన చేశారు. ఎన్నో కష్టాలు, నష్టాలు భరించారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంచేసి తన జాతి కోరిక నీడేర్చాడు.

కేవలం తనదైన రాష్ట్రం సంపాదించుకున్న తర్వాత ఆంధ్రుడిలో చైతన్యం చచ్చిపోయింది. జాతిలోనే జడత్వం ప్రవేశించింది. జాతికి నేతృత్వం కరువయిపోయింది. ముందడుగు వేసే ధైర్యం లోపించింది. తనకి సంబంధించిన ప్రధానమయిన సమస్యల సందర్భంలోనూ ఆంధ్రుడు చీమకుట్టనట్లు మెలుగుతున్నాడు.

ఈ విషయం ఈ రోజుని విశాలాంధ్ర ఏర్పడిన పదమూడు సంవత్సరాల తర్వాత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. తెలంగాణా ఆంధ్రప్రదేశ్‌నుంచి విడివడి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని ఆ ప్రాంతీయులు ముమ్మరంగా ఆందోళన చేస్తున్నారు. ఐనా ఆంధ్ర ప్రాంతీయులకు చీమ కుట్టినట్లు లేదు. ఆంధ్రప్రాంతానికి చెందిన శాసనసభ్యులు మౌనవ్రతం దాలుస్తున్నారు. ఆంధ్రప్రాంతానికి చెందిన మంత్రివర్యులు ఆంధ్ర ప్రాంతాన్ని భూలోక స్వర్గంగా భావిస్తున్నారు.

తెలంగాణా వెనుకబడినమాట నిజమే. ఆ ప్రాంతము బాగుపడవలసిన మాట నిజమే. ఆ కోటిరత్నాల వీణ నాదంతో అపశ్రుతి రాకూడదన్నమాట నిజమే. కాని ఆంధ్రప్రదేశ్ అంటే ఒక్క తెలంగాణా ప్రాంతమే కాదుగదా !

ఆంధ్రప్రాంతములోని పన్నెండు జిల్లాలు (ఒంగోలుతో) నిత్యకళ్యాణం పచ్చతోరణంగా వున్నాయా ?

ఈ ప్రాంతముకన్నా వెనుకబడిన ప్రాంతము అసలు భారతదేశంలో వుందా ?

ఈ ప్రాంతములో ఏ ప్రధాన నగరంలోనైనా అసలు నాగరిక లక్షణాలు కనిపిస్తాయా ?

రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో ఏ ప్రాంతము ఎక్కువ వెనుకబడి వుందో వేరే చెప్పక్కర లేదుగదా !

కేవలం ఒక్క తెలంగాణా బాగుపడి ఈ పన్నెండు జిల్లాల ఆంధ్రప్రాంతము మట్టిగొట్టుకు పోవలసిందేనా ?

ఆంధ్ర ప్రాంతీయులు కాని, ఆంధ్ర శాసనసభ్యులుగాని దీనిగురించి ఎందుకు ఆలోచించరు ?

ఒకనాడు మద్రాసుతో ఆంధ్ర రాష్ట్రము కావాలని అడిగినపుడు చక్రవర్తి రాజగోపాలాచారిగారు మీ కృష్ణ, గోదావరులు మాకు ఇచ్చి మద్రాసు తీసుకోండన్నారు. అటువంటి సజీవమయిన నదులు పారే ప్రాంతములో ఎంత అభివృద్ధి జరుగవలసి వుంది. 'గ్రీన్ రివల్యూషన్' పంజాబ్‌లోనే ఎందుకు వచ్చింది ? ఆంధ్రప్రాంతములో ఎందుకు రాలేదు ?

ఐదవ ఉక్కుఫ్యాక్టరీ విశాఖపట్నంలోనే నెలకొల్పాలని భారత ప్రభుత్వం ఆహ్వానించిన విదేశీ నిపుణులు సూచించారు. ఐనా ఐదవ ఉక్కుఫ్యాక్టరీ పార్లమెంటులో ప్రధానమంత్రికి అనుకూలంగా ఎత్తబడుతోన్న కాంగ్రెసేతర పక్షానికి చెందిన ఇరవయి అయిదు చేతులు ఏ ప్రాంతానికి చెందినవో ఆ ప్రాంతానికి వెళ్ళిపోతోంది. ఇంతకంటె మన చరిత్రలో సిగ్గుతో తల వంచుకోవలసిన విషయం ఇంకొకటి కానరాదు !

బెంగాల్‌లో రాజకీయ వాతావరణం అనుకూలంగా లేదని అక్కడి పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు నెలకొల్పుదామని నిశ్చయించు కున్నారు. ప్రస్తుత ఆంధ్ర రాజధాని వాతావరణం కలకత్తాని మరపిస్తోంది కనుక వారు ఆ నిర్ణయాన్ని మార్చుకున్నారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వుండివుంటే వారు ఆంధ్రప్రాంతములో తమ భారీ పరిశ్రమలకు విత్తనాలు నాటకుండా వుండేవారా ?

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు లక్ష్యం ఒక్కటే. తెలంగాణా ప్రాంతపు అభివృద్ధి. ఈ ప్రభుత్వపు దృష్టిలో ఆంధ్రప్రదేశ్ అనగా తొమ్మిది జిల్లాలు మాత్రమే ! తెలంగాణా ప్రాంతములో ఆంధ్రుడు రెండవ తరగతి పౌరుడుగా బ్రతుకుతున్నా అది ఈ ప్రభుత్వానికి అనవసరం.

శ్రీమతి ఇందిరా నెహ్రూ గాంధీ ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణా ఏర్పడదని ప్రకటించారు. ఇది తెలంగాణా ప్రాంతానికి కాదు ఆంధ్ర ప్రాంతానికి పెద్దదెబ్బ! ఆంధ్ర ప్రాంతము ఇంకా వెనకబడడానికి కేంద్రము తీసుకున్న నిర్ణయమిది!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని ఆంధ్ర ప్రాంతానికి చెందిన గౌరవనీయులు, ఆంధ్ర శాసనసభలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు ఆంధ్ర ప్రాంతానికి ఘోర అన్యాయం చేస్తున్నారు. వీటిని ఆంధ్రులు ఎందుకు సహిస్తున్నారో అర్థం కాదు.

ఈ రోజున ఆంధ్ర జాతిలో జడత్వం ప్రవేశించింది. జాతి నిద్ర పోతోంది. ఆంధ్రప్రదేశ్ ఐక్యత అనే నినాదంలో ఆంధ్రప్రాంతము మీద నిర్లక్ష్యం కనబడుతోంది. ఆంధ్రప్రాంతానికి రక్షణ లేదా? ఈ ప్రాంతములోని రాష్ట్ర ప్రభుత్వపు ఉద్యోగులు ఇంకొక ప్రాంతములోని ఉద్యోగులకు ఎందుకు తీసికట్టు?


బాధ్యత గల ఏ వ్యక్తి ఆంధ్రజాతికి సందేశము ఇవ్వడేమి? తమకి జరుగుతోన్న అన్యాయానికి నోరు మూసుకుని ఎందుకు వూరుకుంటున్నారు ఆంధ్రులు? ఆంధ్రప్రదేశ్ సమగ్రత లేక తెలంగాణా అభివృద్ధి అనే విషయంలో ఆంధ్రుడు ఎందుకు బలి పశువు కావాలి?

ఇవి ఆంధ్రుడి రాజకీయ జీవితంలో ఆఖరి ఘడియలా?

నిద్రిస్తోన్న ఈ జాతిని లేపే వైతాళికుడు లేడా?

జడత్వం పట్టుకున్న ఈ జాతిని ముందడుగు వేయించే మొగాడు రాడా?

—అ. ప్రసాదరావు.



2

ఏమైనా మర్నాడు ట్యూషను మొదలుపెట్టి తీరాలనే నిశ్చయంతో లేవగానే గది శుభ్రం చేసుకుని జంపకానా గది మధ్యలో వేశాడు. పావనికూడా ఉదయాన్నే లేచి నూతిదగ్గర ముఖం కడుక్కోవడం చూశాడు. తర్వాత కాఫీగ్లాసు టేబిల్‌మీదపెట్టి మళ్లీ లోపలికి వెళ్లింది పావని.

రఘుపతిగారు ఎక్కడికో ప్రయాణమైనట్లున్నారు. చలవబట్టలు కట్టుకుని, జరీ ఉత్తరీయం కప్పుకుని బయటకు నడుస్తూ 'ఏం బాబూ మొదలుపెట్టావా అమ్మాయికి ట్యూషను?' అన్నారు. ఆయన వెనకాతలే బయటకు నడుస్తూ 'నిన్న ద్వాదశండీ—ఇవాళ నుంచీ మొదలుపెడుతున్నా' అన్నాడు స్వామి.

తృప్తిగా చల్లటి చిరునవ్వు రఘుపతిగారి పెదిమలమీద మెదిలింది పల్చగా.

'వసతీ అదీ బావుందా? ఏమన్నా కావాలంటే యింట్లో అడిగి పుచ్చుకో. మొహమాట పడబోకు. నువ్వు పరాయివాడివనుకోవడంలేదు మేము. ఏముంది నాయనా జీవితంలో కట్టుకుపోయేది! ఈ వెధవ శరీరాలు శాశ్వతమా? మిగిలేది ఆవంత మంచితనం. ఇదంతా ఒక లిటిగేషన్ ఊరు. రవ్వంత జాగ్రత్తగా మసులుకో. అలా వెళ్తూస్తే బాంకు మీటింగుంది' అంటూ వెళ్తున్న రఘుపతిగారిని కొంత దూరం సవినయంగా సాగనంపి తిరిగి వచ్చాడు స్వామి.

పరిచయంగల మనుష్యులలో గూడా యింత మంచితనం చూడటం అంతకు ముందెన్నడూ స్వామికి అలవాటు లేదు. ముసిముసి నవ్వులతో ముందుకు సాగిపోతున్న రఘుపతిగారి ముఖమే గుర్తుకు వచ్చింది చాలాసేపు. బడిటైం దగ్గర పడుతూంది. పావనిజాడ కనిపించలేదు. 'మళ్లీ రేపు చతుర్దశి—మంచిది కాదు గూడా' అనుకున్నాడు. మరొక అరగంట ఎదురు చూశాడు.

'టైం ఎంతయిందో?' అనుకుంటూ చేతిగడియారంకోసం టేబిల్‌దగ్గరకు వెళ్లాడు.

నెత్తిన పిడుగుపడినట్లయింది.

టేబిల్‌మీద తన చేతిగడియారం కనిపించలేదు.

కంగారుపడుతూ గది నాలుగుమూలలూ వెతికాడు. ప్రయోజనం లేకపోయింది. ఆ గడియారం తన అదృష్టానికి గుర్తు. కాకపోతే—పావలా కట్టినంతమాత్రాన అన్ని వందలమందిలో తనకే ఎందుకు రావాలి లాటరీ? తనుమాత్రం వస్తుందనుకొని కట్టాడా? అసలు ఆ కిళ్లీకొట్టుసాయిబు 'కట్టండి పంతులూ అదృష్టం మీదే' అంటూ ఆ వీధిన వెళ్లినప్పుడల్లా ఆ మెరుస్తున్న కొత్తగడియారాన్ని చూపెట్టి ఊరించేవాడు. సాయిబ్బు ఎంత మెళుకువగా పొగిడినా, అతగాడి మాటలమీద తనకు నమ్మకం కుదరకపోయింది. ఆ దోవన పోతున్న ప్రతిమనిషికీ, ఆ సాయిబ్బు గ్రాంఫోనుప్లేటులా అదేమాటలు వల్లెవేస్తున్నాడని తనకు తెలుసు. పావలాకాసు—ఎంత విలువైనదో కూడా అనుభవంమీద పెందరాళే తెలుసుకున్నాడు. రెండుగిరల సబ్బుముక్క కొనుక్కుంటే— పదిహేను రోజులు బట్టలు ఉతుక్కుంటానికి సరిపోతుంది, నాలుగురోజులకు సరిపడ ఆకుకూరలు కొనుక్కోవచ్చు.

'ఈ లాటరీ ఎలాగూ రాదు. ఎందుకీ దండగమారి ఆశలు?' అనుకుని వూరుకున్నాడు సాయిబ్బు సహనం నీరసించి కోపం తెచ్చుకున్నా. చివరకు ఆనందం బలవంతంమీద కట్టాడు లాటరీ.

షికారుకు కొండమీద కూర్చున్నప్పుడు ఆనాడు— ఆనందం చెప్పినమాట తన చెవుల్లో యింకా మ్రోగుతూనేవుంటుంది.


'ఏ పుట్టలో ఏ పాముందో ఎవరు చెప్పగలం స్వాములూ? ఎవరి జాతకం ఎలా నడుస్తుందో ఎవరికి తెలుస్తుంది? నీకే వస్తుందేమో లాటరి ఎవరు చూడొచ్చారు? యాభైరూపాయల గడియారం.' అన్నాడు ఆనందం ప్రోత్సాహంగా.

అంతమాత్రాన ఆనందం మాటలకు తాను ఉబ్బిపోయిగానీ లొంగిపోయిగాని లాటరీ కట్టలేదు.

ఆనందంకోసం కట్టాడు.

ఔను! అక్షరాలా అతనిమాట కాదన లేక కట్టాడు.

ట్రయినింగ్ చదవడానికి తాను గుణదల వచ్చిన రోజుల్లో...అమ్మమీద బెంగ కొద్దీ తనకు జ్వరం వచ్చింది. ఆ చిన్న సంఘటన ఆనందాన్ని తనను అంతటి ఆత్మీయుణ్ణి చేసింది. నూటనాలుగు డిగ్రీల వేడిని నాలుగురోజులు భరించి, నీరసించి, సొమ్మసిల్లి పడుకున్నాడు తనగదిలో. మందు మాత్ర కొనుక్కుంటానికి 'బేడా' లేకపోయింది చేతిలో. కాఫీ తాగాలనిపించి గత్యంతరంలేక కూజాలో నీళ్లు తాగి పడుకున్నాడు. అయిదు రూపాయలు పంపవలసిందని మేనమామకు ఉత్తరం రాశాడు. 'నీ చదువుకు నేను సహాయం చేసేస్థితిలో లేను' అంటూ ఆయన తిరుగుటపాలో జవాబు వ్రాశాడు. 'మంచినీళ్లమాదిరి ఆస్తి అంతా తగలపెట్టిన ఆ దుర్మార్గుడి కడుపున పుట్టినందుకు-అనుభవించాలి' అంటూ సలహా చెప్పాడు. చదువుకు సహాయం చెయ్యమని వ్రాయలేదు తాను. మొదటిసారి నోరు తెరిచి అడిగిన సహాయం కేవలం అయిదు రూపాయలు!' ఇంక జన్మలో ఎవరినీ సహాయం అడగకూడదనుకున్నాడు. తనకు —ఏ సహాయమూ చేయలేని



తల్లిగారు — ఈ ప్రపంచంలో — యింకె వ్వరూ లేరనుకున్నాడు. దుప్పటి ముసుగు తన్ని పడుకున్నాడు.

అటువంటి పరిస్థితిలో తన దుప్పటి తొలగింది. మండుతున్న కణతలమీద చల్లటి నెయ్యి తగిలింది. నీరసించి విస్తృజమైన కళ్ళు తనవంక జాలిగా చూస్తూ నిలబడ్డ ఆనందాన్ని చూశాయి. తన క్లాసులో చదువుకుంటున్నా అంతకు ముందు అతనితో స్నేహం లేదు తనకు. వచ్చాడు ఆనందాన్ని చూసి అపేక్షగా.

'ఈ పళ్ళరసం త్రాగండి.'

మారు మాట్లాడకుండా త్రాగాడు. తనడబ్బుతో మాత్రలుకొని తీసుకొచ్చాడు. చేతితో తీసినట్లు తలనొప్పి తగ్గింది. సాయంత్రానికి చెమటలుపట్టి జ్వరం జారింది. రాత్రి తన గదిలోనే ప్రక్కన చాప పరుచుకు పడుకున్నాడు ఆనందం. చాలా రోజుల తర్వాత పీడకలలు రాకుండా ప్రశాంతంగా పడుకున్నాడు. రాత్రి సమయంలో అదే చల్లటినెయ్యి తన కణకల్ని రుద్దినట్లు అనిపించింది. అమ్మంతాం జనం పరిమళంలా గుండెల్లోకి ఎగ ప్రాకింది. తెల్లవారేసరికి వెచ్చటి కాఫీ యిచ్చాడు ఆనందం. ఆ క్షణంలో అమ్మ గుర్తుకు వచ్చింది. ఆనందం! అంత వరకూ అతని ముఖ్యం మొహం తనకు తెలియదు. ఒక్కొక్కళ్ళను చూస్తే ఏదో జన్మాంతర బంధమున్నట్లు అన్పి

మమత

యత కదిలి ఆపేక్ష పుట్టుకొస్తుంది!

అవధాని గారింట్లో వంటలు చేసి, రవ్వంతకూర చిన్నకప్పులో చెంగు క్రింద పెట్టుకు తెచ్చి తనకు వడ్డించి, తింటున్నప్పుడు తృప్తిగా 'ఎదగ వలసిన వయస్సురా తండ్రీ నీది. మరింత కలుపుకో' అంటున్న అమ్మ గుర్తుకు వచ్చింది.

'నాలుగు రోజులకే ఎంత తీసిపోయారండీ' అన్నాడు ఆనందం.

తన కడుపు తడిమి ఎప్పుడు నిండుతాయిరా తండ్రీ నీ పేగులు?' అన్న అమ్మగొంతు వినిపించింది ఆనందం మాటల్లో.

స్వామి కళ్ళు చెమ్మగిల్లాయి. ఇంత మంది తనతో చదువుకుంటున్నారు. ఆపదలో తనకు రవ్వంత సాయం చేసింది ఆనందం ఒక్కడే! ఎలా నిర్వచించడం ఈ ఆపేక్షను?

'తల నొప్పిగా వుందా?' అన్నాడు ఆనందం.

'కాదండీ! ఎలా తీర్చుకోగలను మీ ఋణం?' అన్నాడు. బరువుగా కళ్ళు తుడుచుకుంటూ.

'యింత మాత్రానికే? ఏమిటండీ ఆ పిచ్చిమాటలు? పడుకోండి కాసేపు ఏసుప్రభువును తలుచుకుంటూ'

ఇప్పుడు తన గదిలో వ్రేలాడుతున్న ఏసుప్రభువు ఫోటో ఆనందం యిచ్చినదే!

ఆ సంఘటన తర్వాత ఆనందాన్ని ఎన్నడూ మరిచిపోలేదు స్వామి. అందుకనే, అతనిమాట కాదనలేక లాటరీ టిక్కెట్టు కొన్నాడు. కొందరిమాట చలవ అటువంటిదేమో ఆనందం అన్నట్టు తనకే వచ్చింది.

లాటరీ చీట్లు కలుపుతున్నప్పుడు తాను వెళ్ళనే లేదు. ఆనందం పరుగు పరుగున వచ్చి కౌగలించుకుని 'నే చెప్పలా' అన్నాడు, ఆనందంతో ఉక్కిరి బిక్కిరై ఆ మెరుస్తున్న గడియారాన్ని తన చేతులకు పెడుతూ. ఆనందానికి రాసిన ఉత్తరం యింకా పోస్టు చెయ్యనే లేదు.

ఆ గడియారం చూసినప్పుడల్లా ఆనందం గుర్తుకు వచ్చేవాడు. ఈ నాడు అది పోయినప్పుడు గూడా అతనే గుర్తుకు వచ్చాడు. పని లేనప్పుడల్లా గడియారాన్ని సుకుమారంగా తుండుగుడ్డ కొసతో తుడిచి మెరుగుపెట్టి — దానితో పాటుగా మెరుస్తున్న కళ్ళతో — ఒక అద్భుతాన్ని చూస్తున్నట్లు నివ్వెరపోయి చూస్తూ తన అదృష్టానికి మురిసిపోయేవాడు. పాపం! ఆనందం తనలాగా ట్రయినింగు పూర్తిచేసి ఈపాటికి ఉద్యోగంలో చేరవలసినవాడు. అతనికి ఆ అదృష్టం లేకపోయింది.

'రేపు మొదలు పెడ్దాం సార్ ట్యూషను'

తలెత్తి చూశాడు.


పౌడరు పరిమళం—సంపెంగల సువాసన—గాజుల కిలకిలలతో శ్రుతి కలిపిన సంగీతంలాంటి నవ్వు.

పావని!


రెండు జడల్లో ఒకటి కరవబోతున్న పాములా ముందుకు దూకింది ఆమె వచ్చిన విదిలింపుకు.

'మీరలా కొయ్యబారిపోతారేం మాష్టరూ నేను వచ్చీ రాగానే.'

జారుతున్న నైలాన్ పమిటకు యింకా పట్టుంది. 'మరియమ్మ తిరునాళ్ళకు వెళుతున్నాంలెండి మా అమ్మన్నట్లు మా కోతిమూకంతా కలిసి' అంటూ గంతులు వేస్తూ లేడిపిల్లలా అదృశ్యమైపోయింది పావని. ఈ గొడవలో బడికి ఆలస్యంగా వెళ్ళాడు.



లిప్టన్ రూబీ డస్ట్
డస్టు టీలలో చక్రవర్తి



'క్షణమాత్రములో తయారయ్యే'
మధురమైన టీ. చిక్కని రంగు,
కమ్మని రుచి. అదే రూబీ డస్ట్–
డస్ట్ టీలలో అధినేత.
రూబీ డస్టు పొడుపరికూడా.
ఏ యితర డస్టు టీలకన్న ఎక్కువ
కప్పుల టీ యిస్తుంది
నేడే వొక పొట్లము రూబీ
డస్ట్ కొనండి.

LIPTON లిప్టన్స్ అంటే మంచి టీ

'ట్యూషను బాగా ఆలస్యమైనట్టుందే యివాళ?' అంటూ పరాంకుశంగారు నవ్వారు, స్వామి స్టాఫ్ రూంలో అడుగు పెట్టగానే. స్వామికి సమాధానం దొరక లేదు 'ఏమైనా నీ రొట్టె విరిగి నేతిలో పడిందిలే తమ్ముడూ. నిన్ను హెడ్ మాష్టరు పిలుస్తున్నారు. అక్షింతలుజల్లి ఆశీర్వదిస్తారు వెళ్ళిరా. పైకి రావలసిన వాడివి.' అదే నవ్వు మళ్ళీ.

'ఆలస్యంగా వచ్చినందుకు మందలిస్తారు గామల్సు' అనుకుంటూనే భయపడుతూ హెడ్‌మాస్టరు వెంకటరత్నంగారి గదిలో ప్రవేశించాడు స్వామి. తన కేసి చూసిగూడా పలకరించలేదు మాష్టరు. అలాగే నిలబడ్డాడు రెండు నిముషాలు. 'డి. ఇ. ఒ.'కు రిపోర్టు చేస్తారేమో'—తర్వాత తీగల కళ్ళజోడు చెవికి చుట్టుకుని ఎదుటనున్న వ్యక్తిని చూసి 'నువ్వటోయ్! కళ్ళజోడు లేకపోతే నాకు కళ్ళు లేనట్టే సుమా! కూర్చో—కూర్చో' అన్నారు ఆప్యాయంగా.

పోతున్నప్రాణం తిరిగి వచ్చినట్లనిపించింది స్వామికి.

కూర్చున్నాడు యధాప్రకారం కుర్చీలో ఒక మూలకు ఒదిగి.

'అబ్బాయ్! నీతో ఒక ముఖ్యవిషయం చెప్పాలని పిలిచానోయ్. నువ్వు యింకా కుర్రవాడివి. ప్రపంచానుభవం లేనివాడివి. నేనంటావా ఢక్కామొక్కీలు తిన్నవాడిని. యించుమించు నీవయస్సంత సర్వీసున్నవాడిని.'

'ఇంకెప్పుడూ స్కూలుకు ఆలస్యంగా రాను మాష్టారూ'

ఈ మాట అనలేదు స్వామి. అందామనుకున్నాడు. కాని మాష్టారి చేత, ఉద్యోగంలో చేరిన రెండు రోజుల్లోనే చివాట్లు తినవలసి వచ్చిందేనన్న బాధతో గొంతుక పెగిలింది కాదు. కాని నిజానికి స్వామి అనుకుంటున్నది వేరు. హెడ్ మాష్టరు అనబోతున్నది వేరు.

'నాకు నిన్నరాత్రి తెలిసిందబ్బాయ్! మన పరాంకుశం చెప్పాడు నువ్వు రఘుపతిగారింట్లో చేరావనీ — వాళ్ళమ్మాయికి అప్పుడే ట్యూషనుగూడా కుదుర్చుకున్నావనీ...'

'ఔనండీ'

'నిన్ననే తెల్సనుంటే — వెళ్ళనిచ్చేవాణ్ణి కాదు సుమా.'

'ఎందుకనండీ ?'

రక రకాల ఆలోచనలు గిర్రున తిరిగాయి స్వామిబుర్రలో.


'ఎందుకంటే ఏం చెప్పనబ్బాయ్. పూర్వకాలంలో అనేవారు. ఆడదాని బ్రతుకు అరిటాకులాంటిదీ—అని. ముల్లు అరిటాకు మీదపడ్డా అరిటాకు ముల్లుమీద పడ్డా చినిగి పోయేది అరిటాకే సుమా!— అంటూ ప్రతి తల్లీ నా చిన్నతనాల్లో ప్రతి కూతురుకూ పాఠం చెప్పేది. ఇప్పుడుంది చూశావ్? రోజులు తలక్రిందు లయ్యాయి. బడిపంతుళ్ళ మగజన్మ ఎత్తినా—ఏమిటి చూస్తున్నాగా—మన బతుకులలా తయారయ్యాయి. ఊరి మొత్తంమీద స్థానబలం, అర్థబలం, అంగబలంతో లవంత లేని అర్భకుడెవడయ్యా? అంటే యింకా సికా అనుమానమెందుకూ బడిపంతులే. ఆ రోజుల్లో డబ్బులేక—బ్రతకలేక బడిపంతులూ అనే పేరొచ్చినా—గౌరవముండేది. యిప్పుడంటావా? అదీ పోయింది.'

ఒక్కముక్క అర్థం కావడం లేదు స్వామికి.

'లేకపోతే పదిమంది ముందు పళ్ళన్నీ వూడేటట్లు మన పరాంకుశాన్ని అట్లా కొట్టగలడా ఆ రఘుపతి? నువ్వు ఈ వూరికి కొత్తవాడివి. విషయాలు తెలియవు. ఆ రఘుపతి పేరు చెబితే ఈ పరగణాలో పక్షులు నీళ్ళు త్రాగవు. భయపెట్టి పరిపాలిస్తున్నాడు ప్రపంచాన్ని. అలనాటి రావణాసురుడు చచ్చి ఈనాడు రఘుపతిగా పుట్టాడని అందరూ చెప్పుకుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే పరమ లిటిగేషను మనిషి. నీళ్ళు లేకపోతే చేపలు ఎలా బ్రతకలేవో, పార్టీలూ కక్షలూ కోర్టులూ లేకపోతే ఆయనగారికలా వూపిరాడదంటారు. మరొక రహస్యమేమిటంటే—ఈ కోర్టురఘుపతి ఉన్నాడే—'

ఒక్కసారిగా బండరాయి అడ్డం పడ్డట్టు ఆగిపోయాయి హెడ్‌మాష్టారి మాటలు. వెనకనుంచి నవ్వు వినిపించింది స్వామికి. తిరిగి చూశాడు. రఘుపతిగారు! ఎదురుగుండా చిరుమందహాసంతో నిలిచిన రఘుపతిగారు!!

హెడ్‌మాస్టారి ప్రాణం, బాణం తాకిన పక్షిమాదిరి గిలగిల లాడిపోయింది. అంతలో తెప్పరిల్లడానికి ప్రయత్నిస్తూ 'రండి రండి రఘుపతి గారూ! తమరే వచ్చారా పాపం ఇంత శ్రమ తీసుకుని? కాకితో కబురు పంపితే మీ గుమ్మంముందు వాలే వాణ్ణి కాదుటండీ! అమ్మమ్మ! ఎంతపని చేశారు రఘుపతిగారూ!' అంటూ వాపోయారు, ఆశ్రయింపు నవ్వును బలవంతాన బయ



టకులాగి.

రఘుపతిగారు ఆవలించకుండనే ప్రేగులు లెక్కపెట్టగలిగిన మేధావి—అనే విషయం హెడ్‌మాష్టారికి తెలియకపోలేదు సాలెగూటిలో యిరుక్కున్న అల్పప్రాణి అసంభవమని తెలిసీ, బయట పడటానికి ప్రయత్నిస్తుంది. నిజానికి అరచేతి మంద మున్న అద్దాల కళ్ళజోడు తీసి, ఒక చేత్తో పట్టుకొని, రెండవచేత్తో కళ్ళు తుడుచుకుంటూ స్వామికి హితవు చెబుతున్న హెడ్‌మాస్టారికి—తన మాటలలో సగానికి పైగా రఘుపతిగారు విన్నారనే అనుమానం కలిగింది.

అంతలోనే రఘుపతిగారు కుర్చీలో కూర్చుంటూ 'ఏమిటి మాష్టారూ! ఏదో నా విషయమే మాట్లాడుతున్నట్లున్నారు?' అన్నారు.

'అబ్బే—మరండీ—అ—స—లు'

'కోర్టు రఘుపతి —అంటుంటే నా విషయమే అనుకున్నాలెండి.'

హెడ్‌మాస్టారి ముఖం పాలిపోయింది.

'అయ్యా! మరండీ మన స్వామికి ఏం చెబుతున్నానంటేనండీ, కోర్టు విషయాలలో మన రఘుపతిగారి ముందు పెద్ద పెద్ద హైకోర్టు వకీళ్ళుగూడా నిలవలేరు సుమా!' అంటూ హెడ్‌మాష్టారు సమాధానం చెప్పటానికి ప్రయత్నిస్తున్న తీరు చూసి—జాలిపడ్డాడు స్వామి.

'ఏం కోర్టులు లెద్దురూ! ఇన్ని దావాలను ఈదుకువచ్చాక ఆమాత్రం అనుభవం రాదంటారా మనిషన్నాక?' అంటూ 'ఏమయ్యా! నీకూ ఏమన్నా కోర్టుగొడవలున్నాయా ఏమిటి? నా సహాయం విషయంలో నువ్వు మొహమాట పడవలసింది లేదు సుమా! ఇదంతా మనకు కొట్టిన పిండి.' అంటూ స్వామి భుజంమీద చేయి వేసి మరీ హామీ యిచ్చారు.

'అబ్బే! నాకేమున్నాయండీ కోర్టు గొడవలు?' అంటూ నీళ్ళు నమిలాడు స్వామి.

'ఇంతకూ తమరు వచ్చినపని సెలవిస్తే' గుండెల్ని అదిమి పట్టుకుంటూనే అడిగారు హెడ్‌మాష్టారు.

'మనవి చేస్తా మాష్టారూ! తమకు తెలిసే వుంటుంది. తరతరాలుగా ఈ ఊరి వ్యవహారాలన్నీ మా కుటుంబం చేతుల మీదుగా నడిచేవా? అసలు మా పూర్వ

కాలు కదుటండీ ఈ జ్ఞానవరం గడ్డ మీద మొదట యిల్లు కట్టింది? ఇదుగో! ఈ పాడు స్వాతంత్ర్యం అంటూ వచ్చి పడిందా ఒకటి—ప్రతి వెర్రినాగమ్మా—పూటకు తికాణా వున్నా లేకపోయినా—పెద్ద వీరుడై పోయాడు గదుటండీ. ఎవడికి వాడే నాయకుడు. ఒక్కొక్క వాజమ్మ చుట్టూ పదిమంది వెర్రిపీనుగులు—ఉపనాయకులమంటూ ఊరేగడం. నెత్తిన రూపాయి కాసెట్టి ఈవెర్రి పీనుగుల్ని హైకోర్టులో వేలంపాట పెట్టండి. నయాపైసాకు పైసలవుతుందేమో బేరం చూడండి. ఇంట్లో కట్టుకున్నదానికి సమాధానం చెప్పలేరు. మళ్లీ బయటకొచ్చాక ఈ వీరావేశాలు చూడండి. కళ్ల ముందే ఊరిలా తగలబడి పోతుంటే చూస్తూ వూరుకోవడం న్యాయమంటారా? కడుపు తరుక్కుపోతున్నది మాష్టారూ ఈ గ్రామంకోసం కదుటండీ నా ఆస్తి అంతా తగలబెట్టుకుంది?'

నిగ్గదీసి ప్రశ్నించారు రఘుపతిగారు ఆయన ఆస్తి హరించుకు పోవడం గురించి హెడ్ మాష్టారు విన్న కథ వేరు. సగం వ్యాజ్యాల్లోనూ, మిగిలింది పంచాయితీ ఎలక్షన్లలోనూ తగలడి పోయిందంటూ పరాంకుశం చెప్పగా విన్నాడు.

'ఈ ఊరిని బాగు చేయాలంటే తమ బోటి పెద్దల సహాయం కావాలి మాష్టారూ' అన్నారు సవినయంగా రఘుపతిగారు.

మమత

'అమ్మమ్మ! బక్క ప్రాణాలం. మా సహాయంతో ఏం జరుగుతాయండీ యింతింత పెద్ద పనులూ?'

ఏదో క్రిమినలు కేసులో సాక్ష్యానికి యిరికిస్తున్నాడని హెడ్‌మాష్టారి ప్రాణం బేజారెత్తి పోయింది.

'మీ సహాయమేనండి ఈ గ్రామానికి కావలసింది'

'అయ్యా రఘుపతిగారూ! ఏదో జీవనోపాధి వెతుక్కుంటూ జీతం రాళ్ల కోసం యింతదూరం వచ్చాము — అభం శుభం తెలియని కుర్రకుంకలకు కూడికలూ కాగుడింతాలూ చెప్పగలం గాని—అమ్మమ్మ—గ్రామానికి సంబంధించిన యింతంత పెద్ద రాజకీయాల్లో అడుగు పెడితే క్షణం బ్రతకగలముటండీ?'

'అదే అంటున్నా మాష్టారూ! ఇటువంటి పార్టీలూ రాజకీయాలూ కక్షలూ లేకుండా, కేవలం ప్రజా క్షేమం కోసం, ఒక గ్రామపునరుద్ధరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించాను. తమ బోటి పెద్దల్ని పది మందిని ఆహ్వానించి, రేపు మీటింగు ఒకటి మా యింట్లో ఏర్పాటు చేయాలని సంకల్పం. గౌరవనీయులూ గ్రామ రాజకీయాలకూ, ముఠా తత్వాలకూ అతీతులు గనుక, తమరు విచ్చేసి ఆశీర్వదిస్తే—నా ఉద్యమానికి ఒక స్థాయి గౌరవం కలుగుతాయని నా నమ్మకం. తమరు వచ్చి తీరాలి. కాదనకండి'

రఘుపతిగారి ఆహ్వానాన్ని అంగీకరించ లేక, తిరస్కరించ లేక — పచ్చివెలగ మ్రింగినట్లు పలమారింది హెడ్ మాష్టారి గొంతు.

రఘుపతిగారు వెళ్లిన పది నిమిషాల దాకా మాట రాలేదు ఆయన నోటివెంట.


'మాష్టారూ' అంటూ మరొకమనిషి లోపలకు దూకుడుగా ప్రవేశించడంతో త్రుళ్లిపడి, టేబిలుమీదున్న కళ్లజోడు తగిలించి, వచ్చిన వ్యక్తిని గుర్తుపట్టి 'తమరా కోనేటిరావుగారూ! కబురంపితే నేనే వచ్చేవాణ్ణి కదుటండీ. తమ తమ్ముడుగారి నలా హోంవర్కు చేయలేదని దండించినందుకు హిస్టరీమాష్టార్ని గట్టిగా నిన్ననే మందలించానండి. కొత్తగా ట్రయినింగై వచ్చిన కుర్రాడు లెండి. యింకా తమ ఘనత అతగాడి చెవుల్లో పడినట్లు లేదు. జిల్లాబోర్డు ప్రసిడెంటుగారు తమకు షడ్డకులనే విషయంగూడా అతగాడి చెవిలో వేశా. మాస్టర్లను మీ తమ్ముడిగారి జోలికి పోనిస్తానా, చెప్పండి నా తల అడ్డంవేస్తా గానీ,' అన్నారు హెడ్‌మాష్టారు ఆ జిల్లా బోర్డు ప్రసిడెంటు షడ్డకుడూ, ఆ వూరి బాంకు ప్రసిడెంటూ అయిన కోనేటిరావు ముందు భక్తిశ్రద్ధలతో నిలబడి.

'ఆ రఘుపతిగారితో కలిసి మీరంతా నామీద పార్టీ పెడుతున్నారని, ఓ పంతులుకు తన యింట్లో గది అద్దెకిచ్చి అతన్ని పెట్టుకుని అడ్డం—కథ ప్రారంభించాట్ట రఘుపతి. పంచాయితీ ఎన్నికల్లో అరడజను వోట్లు పడలా. ఊళ్లో పలికే జనం లేక మీ బడిపంతుళ్లను అడ్డం పెడుతున్నాడన్న మాట.' గుద్దురిమాడు కోనేటిరావు.

'రామ — రామ —' అన్నారు మూలిగినట్లు హెడ్‌మాస్టారు.

'అంతకు తెగించారంటే మీ ఉద్యోగాలే కాదు—ప్రాణాలే దక్కవ్. జాగ్రత్త' అంటూ బిగ్గరగా కేకలు పెడుతూ పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ బయటకు నడిచాడు కోనేటిరావు.

(ఇంకా ఉంది)





'పాత్రని బట్టి విగ్గు ధరిస్తాను'

- వాణిశ్రీ

వాణిశ్రీని కలుద్దామని నుంగంబాకంలోని ఆమె కొత్త యింటికెళ్ళాను. నేను వెళ్ళడం, ఆమె ఇంపాలా కారు దిగడం ఒకేసారి జరిగింది. ఏమిటిలా ఎండలో వచ్చారు? అని ప్రశ్నించింది. మీరు ఎక్కడ్నుంచి వస్తున్నారు? అని అడిగాను. ఊటికి అవుట్‌డోర్‌కు వెళ్ళి వస్తున్నానంది. మీకు అభ్యంతరం లేకపోతే మిమ్మల్ని కొన్ని ప్రశ్నలడగొచ్చా అంటూ ప్రారంభించాను.

ప్ర: అవుట్‌డోర్‌కు యిన్‌డోర్‌కుగల వ్యత్యాసం ఏమిటి?

జ: ఇన్‌డోర్‌లో వర్కు చెయ్యడం ఏ.సి. రూంలో వున్నట్టు అనిపిస్తుంది. అవుట్‌డోర్‌లో వర్కు చెయ్యడం తారురోడ్డుమీద నిలబడినట్టనిపిస్తుంది.

ప్ర: మరి అవుట్‌డోర్‌లో, చిత్రీకరణ అవసరమంటారా?

జ: చాలా అవసరం. ప్రకృతి రామణీయకతతో విలసిల్లే ప్రదేశాలను న్యాచురల్‌గా చూపించవచ్చుగా. పాటల చిత్రీకరణకు అవుట్‌డోర్ లొకేషన్స్ చాలా బాగుంటాయి.

ప్ర: ఊటిలో షూటింగు కాగానే ఏం చేసేవారు?

జ: ఊటిలో నాలుగురోజులున్నాను. మూడు పాటల చిత్రీకరణ జరిగింది. సాయంత్రం పూట కాస్సేపు షికారుకెళ్ళేదాన్ని. మరోకరోజు షాపింగుకెళ్ళాను. ఒకరోజు 'తపాల్‌కారన్ తంగై' పిక్చర్ కెళ్ళాను.

ప్ర: సినిమాహాల్లో మిమ్మల్ని ఎవరయినా గుర్తుపట్టారా?

జ: చాలామంది 'అదో పార్, వాణిశ్రీ' అని అరిచారు.

ప్ర: మీరు యింత పెద్ద పేరున్న తారగా ప్రకాశించడానికి కారణం మీ ట్యాలెంటా?

జ: ట్యాలెంటు + లక్ అని మాత్రం చెప్పగలను.

ప్ర: మీరు ఒక చిత్రానికి ఎన్ని కాల్‌షీట్లు పనిచేస్తారు?

జ: 20 నుంచి 30 వరకు.

ప్ర: మీరు గ్లిసరిన్ వుపయోగిస్తారా?

జ: శోక పాత్రలు పోషించడానికి గ్లిసరిన్ అవసరమే. మొదటి టేక్‌కు గ్లిసరిన్ అవసరం లేదు. మిగతా టేక్స్‌కి అది చాలా అవసరం.

ప్ర: గ్లిసరిన్ లేనిదే ఆ పాత్రకు ఎఫెక్టు రాదంటారా?

జ: ఆ పాత్ర మనస్సులో నాటుకుపోతేనేగాని డైలాగు, ఎక్స్‌ప్రెషన్ కరెక్టుగా రావు.

ప్ర: మీకు విగ్గు పెట్టుకునే అలవాటుందా?

జ: సర్వసాధారణంగా విగ్గు పెట్టుకోను. కాని కొన్ని పాత్రలకు విగ్గు అవసరం ఎంతయినా వుంది.

ప్ర: మీకు ఆభరణాలను ధరించడం, ఆడంబరంగా జీవితం గడపడమంటే యిష్టమా?

జ: ఏదయినా పెండ్లిండ్లకు, ఫంక్షన్లకు వెళ్ళే సమయంలో నగలు పెట్టుకుంటాను. నేను చాలా సింపుల్‌గా వుంటాను.

ప్ర: మీరు ధరించే పాత్రను కథ విని ఒప్పుకుంటారా? లేక సంస్థను బట్టి అంగీకరిస్తారా?

జ: నేను వేయగల పాత్రయితేనే నా దగ్గరికి వస్తారు. కొన్ని సంస్థలకు, నాకు విడదీయలేని అనుబంధం వుండడం వల్ల, అలాంటి సంస్థల్లో క్యారెక్టరును గురించి పట్టించుకోను.

ప్ర: పాఠకులకి, మీ అభిమానులకు మీ సందేశం?

జ: ఈ సంవత్సరం నాకంతా స్వీటుగానే వుంది. నా అభిమానులకు కూడా ఈ సంవత్సరమంతా తియ్యతియ్యగానే వుండాలని కోరుతున్నాను.

— ఇంటర్వ్యూ: శ్రీనివాస్



కవి పత్ని

శ్రీమతి పరిమళా సోమేశ్వర్

'శకూ! శకూ!' గొంతెత్తి వీధిలోనుంచే భార్యను పిలుస్తూ వచ్చి కుర్చీలో కూర్చున్నాడు రాజా. స్కూలు నుండి రాగానే బట్టలు మార్చుకుని, స్నానం చేస్తేగాని ఏపనీ ముట్టని భర్త ఆరోజు వస్తూనే అమాంతం కుర్చీలో కూలబడటం ఆశ్చర్యాన్ని కలిగించింది శకుంతలకు.

'ఏమిటండి? ఏమయింది? ఆ చేతిలోని కాగితాల కట్టయేమిటి?' అంటూ తడిచేతులను చీరకొంగుకు తుడుచుకుంటూ వంటింట్లోనుంచి ఆతృతగా వచ్చింది.

'ఇది నువ్వు కాగితాల కట్టకాదే పిచ్చి మొద్దూ! ఉత్తరం!'

'ఉత్తరమా! అంతపెద్ద ఉత్తరం మీకెవరు వ్రాసేరబ్బా!' బుగ్గను వేలేసుకుంటూ ఆశ్చర్యాన్ని ప్రకటించింది శకుంతల.

'నువ్వయితే కాదుగా!' నిరుత్సాహానికి హాస్యాన్ని జోడిస్తూ అన్నాడు రాజా.

'ఆఁ ఇప్పుడు మనకి ప్రేమలేఖ లొక్కటే తక్కువైనయ్.' మూతి విరిచింది శకుంతల.

'నిజంచెప్పు శకూ. మన పెళ్ళయి ఐదు సంవత్సరాలు దాటింది. ఈ ఐదు సంవత్సరాల్లోనూ నువ్వు కనీసం పది, పన్నెండు సార్లయిన మీ పుట్టింటికి వెళ్ళిఉంటావు. అందులో ఒక్కసారైనా ప్రేమగా, అప్యాయతగా వో ఉత్తరం వ్రాసేవా? ఎంతసేపు మీ అమ్మ వచ్చేటప్పుడు పులిహోర గోంగూర పెట్టిస్తానన్నదనీ, మీ చెల్లెలు పెద్దమనిషయిందనీ, మీ తమ్ముడు గోడదూకబోయి కాలు విరగ్గొట్టుకున్నాడనీ, మీ నాన్నగారు శ్లేష్మంతో బాధపడుతున్నారనీ...యిలాటి

కబుర్లు తప్ప మరొకటి వ్రాయవుకదా!'

'ఔను, నేను మీలా కవినా, రచయితనా! అర్థం పర్థంలేని విషయాలు వ్రాయటానికి, ఏదో సంసారపక్షం మనిషిని కాబట్టి యింటి విషయాలు వ్రాసేదాన్ని. ఐనా యిప్పుడా సంగతులన్నీ ఎందుకు? ఆ ఉత్తరం ఎక్కడనుంచి వచ్చిందో చెప్పక!' అంది శకుంతల.

వ్యవహారం ముదిరిపోతోందని గ్రహించి, రాజా 'అప్పుడే అంతకోపమైతే యెలా గోయ్? చెప్తాను రా!' అంటూ ఆమె పమిటకొంగు పట్టుకుని దగ్గరకు లాగేడు,

అతనలా చప్పున లొంగిపోవటంతో శకుంతల మనసు కొంచెం మెత్తపడ్డది. కాని పైకిమాత్రం 'ఆ వేషాలన్నీ ఎందుకిప్పుడు? అసలు సంగతేమిటో చెప్పండి' అంది బింకంగా — వోపక్క అతనికి దగ్గరగా జరుగుతూనే.

'ఈమధ్య నేను వ్రాసిన 'గులాబిముళ్ళు' అనే నవలమీద ఇరవైపేజీల ఉత్తరం వ్రాసిందొక పాఠకురాలు, ఆవిడ మామూలు పాఠకురాలు కూడా కాదు. ఇంగ్లీష్ లిటరేచర్‌తో ఎమ్మే పాసై ప్రస్తుతం రెండేళ్ళుగా పిహెచ్‌డి చేస్తోంది. అలాటి ఆమె ఆ నవలను అంతగా మెచ్చుకుంటూ పర్సనల్‌గా ఉత్తరంకూడా వ్రాసిందంటే ఆమె ఎంతగా 'ఇంప్రెస్' అయిఉంటుందో ఊహించుకో!' అంటూ ఉత్తరాన్ని భార్యచేతికందించేడు రాజా.

శకుంతల మాట్లాడకుండా అతని చేతిలోని ఉత్తరాన్ని తీసుకుని చదవసాగింది. ఆ నవలను ఎంతో నిశితంగా చదివి, అర్థం చేసుకుని, వివిధకోణాలలోనూ దానిని విమర్శిస్తూ వ్రాసిన ఆ ఉత్తరాన్ని ఒకటికి, రెండుసార్లు చదివింది శకుంతల నిజంగానే ఆ ఉత్తరం వ్రాసిన తీరు, అక్షరాల పొందిక అన్నీ అద్భుతంగా ఉన్నాయ్. నవలలోని కథావస్తువు, భాష, శిల్పం శైలి, నవల యొక్క ముగింపు .ఒకటేమిటి ప్రతి చిన్న విషయాన్ని గురించి ఎంతో చక్కగా విమర్శిస్తూ వ్రాసిందా పాఠకురాలు. ఆమె పేరు సునందట. ప్రస్తుతం హైద్రాబాదులో ఉంటున్నది.

భార్య చదవటం పూర్తయినాక 'ఎలా ఉంది ఉత్తరం?' అనడిగేడు రాజా.

శకుంతల చిరునవ్వు నవ్వుతూ 'చాలా బాగుంది' అన్నది.

'నిజంగా నేనైతే ఆశ్చర్యపోయేననుకో ఈవిడ ఉత్తరం చదివేక నానవలలో నేనే ఉద్దేశించని అందాలను చూడ గలిగేను. ఒకరకంగా చూస్తే ఉత్తమమైన కళను సృష్టించే కళాకారుడి కన్నా ఆ కళలోని అందాన్ని, ఔన్నత్యాన్ని గ్రహించగల విమర్శకుడే చాలా గొప్పవాడనిపిస్తోంది నాకు' అన్నాడు రాజా.

'ఔను నుమండీ!'

'ఈ నవలను గురించి చాలామంది చాలారకాలుగా విమర్శించేరు. ఐతే ప్రతి ఒక్కరూ ఏదో ఒక విషయాన్నే తీసుకుని, ఒకే కోణంలో అర్థం చేసుకుని వ్రాసేరేతప్ప యీమెవలె నవలలోని ప్రతి అంశాన్ని వివిధకోణాల్లోనూ చూసి వ్రాసినవారు చాలా తక్కువ. ఇలాటి సద్విమర్శకులు నా పాఠకులలో నూటికొక్కరున్నా చాలు ... నాకు తగినంత ఉత్సాహం, ప్రోత్సాహం లభిస్తుంది.'

'మీరింక స్నానానికి లేవండి. ఇప్పటికే చాలా ఆలస్యమయింది. నేను కాఫీ కలుపుకొస్తాను.' అంటూ వంటయింట్లోకి నడచింది శకుంతల.

ఐదు నిమిషాల్లో కాఫీ కలిపి, టిఫినుతోసహా బయటకునచ్చిన శకుంతల యింకా అలాగే కూర్చుని ఉత్తరం చదువుతున్న భర్తను చూస్తూనే సహనాన్ని కోల్పోయింది.

'ఇదిగో మిమ్మల్నే! ఇంకా ఎన్ని గంటలు చదువుతారా ఉత్తరాన్ని?' అంటూ గట్టిగా పిలిచిందతనిని.

'ఆఁ, వచ్చే వచ్చే ..' ఆమె కంఠంలోని కాఠిన్యాన్ని గుర్తించని రాజా కుర్చీలోనుండి లేవకుండానే సమాధానమిచ్చేడు ఉత్తరంలోకే తదేకంగా చూస్తూ.

టిఫిను ప్లేటు, కాఫీ కప్పు విసురుగా టేబులుమీద పెట్టి, అతని చేతిలోని ఉత్తరాన్ని తీసుకుని ముక్కలు ముక్కలుగా చింపివేసింది శకుంతల.

తెల్లబోయి ఆమె వంక చూసేడు రాజా ఆమె కళ్ళల్లో నిప్పులు కురుస్తున్నాయ్.

ఆమె శరీరమంతా ఉద్రేకంతో వణికిపోతోంది.

'ఏమిటీ పిచ్చి పని శకుంతలా?' అన్నాడు రాజా.

'పిచ్చి పని నాదా, మీదా? మీరు ఆఫీసునుండి వచ్చినప్పటినుండి మీ వాలకం చూస్తున్నాను. ఆ ఉత్తరాన్ని పట్టుకుని కుర్చీకి అతుక్కుపోయి చదివిందే పదిసార్లు చదవటంలో మీ ఉద్దేశ్యం యేమిటి? దేనికైనా ఒక హద్దనేది ఉండాలి. ఆవిడ ఉత్తరం బ్రహ్మాండంగానే ఉండవచ్చు. ఆమె గొప్ప విమర్శకురాలే కావచ్చు. అంత మాత్రాన దాన్ని వందసార్లు చదవవలసిన అవసరమేం లేదు ఇంతకూ మీకు నచ్చింది ఆవిడ విమర్శ కాదు ఆ—వి—డ. ఆ సంగతి నాకు తెలియదనుకుంటున్నారా? నేనంత పిచ్చిమొద్దునా? నన్ను మోసం చెయ్యాలనుకుంటున్నారేమో మీరు...'

'అబ్బబ్బ! ఏమిటామాటలు శకుంతలా! నిన్ను మోసం చెయ్యటమేమిటి? ముఖ్యంగా మొహం ఎరగని ఆవిడంటే నాకిష్టమనటమేమిటి?'

'అబ్బో! మీ సంగనాచి కబుర్లు యింక నాకు చెప్పకండి ఐదేళ్ళుగా మీతో కాపురంచేస్తున్నాను. మీ బుద్ధులు నాకు తెలియవనా? ఇంతవరకు మీ రచనలనుగురించి పొగుడుతూ ఎన్ని ఉత్తరాలు రాలేదు? అవన్నీ నేను చదవలేదా? వాటన్నిటినీ మీరింత శ్రద్ధగా చదివేవాళ్ళా? కూడా నిద్రాహారాలుకూడా మాని అదేపనిగా 'ఆవిడ'ను గురించి ఆలోచించటంలో మీ ఉద్దేశ్యమేమిటో గ్రహించలేనంత పిచ్చిదాన్నా నేను? ఆవిడ కన్నెపిల్ల. ఎమ్మేపాసయింది మేధావురాలూను మీ పెళ్ళామేమో ఫిఫ్తుఫారం తప్పి అంట్లగిన్నెలు తోముకునే మామూలు ఆడది. అలాటప్పుడు ఆమెనుగురించి కలలు కనటంలో మీవంటి కవులకు తప్పేమీ కనపడకపోవచ్చు. కాని మీలా కల్లిబొల్లి కబుర్లు రాయటం చేతకానంతమాత్రాన నేనొట్టి మూర్ఖురాలిననుకోకండి. నేనూ మనిషినే. అందునా మనసున్నా ఆడదాన్ని.....' అని వెక్కివెక్కి ఏడుస్తూ అక్కడ్నుండి వెళ్ళిపోయింది శకుంతల

రాజా గాభరాగా లేచాడు కుర్చీలోనుండి

"శకుంతలా నిరదీకలో ఏడుస్తావా" అంటూ ఆమె వెనకనే నడచేడు.

చివ్వున వెనక్కి తిరిగింది. శకుంతల "నాదగ్గరకు రాకండి. ఈ సమయంలో మీతో మాట్లాడాలంటేనే నాకు అసహ్యంగా ఉంది.'

అంటూ గదిలోకివెళ్ళి భళ్ళున తలుపు గడియవేసింది.

రాజా నాలుగైదుసార్లు తలుపుతట్టి పిలిచేడు భార్యను. ఆమె సమాధానం యివ్వలేదు సరికదా యింకా బిగ్గరగా ఏడవసాగింది.


ఇక చేసేదేం లేక తిరిగి వచ్చాడు రాజా.

ఆరోజు రాత్రి వంట చెయ్యనేలేదు శకుంతల. సాయంత్రం చేసిన టిఫిను, కాఫీ కూడా చప్పగా చల్లారిపోయినయ్— రాజుకు ఆకలి వెయ్యటం, ఆకలి చచ్చిపోయి నీరసం కూడా రావటం అయింది. ఈజీచైర్‌లో పడుకుని మగతగా నిద్రపోయేడు.

రాత్రి పదిగంటలవేళ తలుపులు తెరుచుకుని బయటకు వచ్చింది శకుంతల. నీరసంగా పడుకుని ఉన్న భర్తను చూస్తూనే ఆమెకు జాలివేసింది. తను సాయంత్రం టేబులుమీద పెట్టిన టిఫిను, కాఫీ అలాగే ఉన్నాయ్.

రాజా స్వభావం శకుంతలకు తెలుసు. చాలామంది మగవాళ్ళలా అతను భార్య కోపం వచ్చినపుడు తనకు తానుగా కడుపు నింపుకుని తనదారిన తాను పోయేరకం కాదు. తమ యిద్దరి మధ్యా ఎంత పోట్లాట వచ్చినా శకుంతలవచ్చి బ్రతిమాలి తినిపిస్తేకాని తినడు, తను యింత వరకు రాకపోయేసరికి మారు మాట్లాడకుండా నిద్రపోతున్నాడు, ఆ విషయం గ్రహించేసరికి ఆమెలోని స్త్రీ హృదయం ద్రవించిపోయింది. తనే మూర్ఖంగా ప్రవర్తించిందేమోనన్నపశ్చాత్తాపభావం కూడా కలిగింది. కాని వెన్వెంటనే సునందకు అంత ప్రాముఖ్యతనిస్తూ అతను అదే పనిగా ఆమెను గురించి ఆలోచించేడన్న భావం కూడా వో పక్క ముల్లులా ఆమె మనసుకు గుచ్చుకుంటూనే ఉంది.

ఏది యేమైనా అసూయకంటె ఎక్కువగా ఆప్యాయతే ఆ సమయంలో ఆమె హృదయాన్ని ఆవరించి ఉండటంవల్ల గబగబ అన్నం, కూర స్టౌమీద పెట్టి వచ్చి భర్తను నిద్రలేపింది శకుంతల. నిద్రనుండి మేల్కొని కళ్ళు తెరిచేడు రాజా. ఐతే శకుంతలతో మాట్లాడదల్చుకోలేదతను. వెంటనే ముఖం పక్కకు తిప్పుకున్నాడు.



భర్త కోపం చూస్తే ముచ్చటేసింది శకుంతలకు. వోపక్క తనెంత బాధపడ్డా, తన ప్రవర్తనవల్ల అతనిని కూడా బాధపెట్టినన్న భావం ఆమె మనసును కరగించింది.

వంగి, రెండు చేతులలోకి భర్త ముఖాన్ని తీసుకుని 'సామీ దింకాకోపం తగ్గలేదా?' అనడిగింది గోముగా.

రాజా మాట్లాడలేదు. బింకంగా కూర్చున్నాడు.

అతని మెడకింద చక్కిలిగింత పెట్టి నవ్వించింది.

'ఇప్పుడు చెప్పండి. నామీద కోపం పోయిందోలేదో' అన్నది.

'కోపం వచ్చింది నాకా, నీకా?' అన్నాడు నిష్ఠురంగా.

'నిజంగానే అప్పుడు మీమీద నాకు చాలాకోపం వచ్చింది. ఏ స్త్రీ ఐనా తన భర్త మరొక స్త్రీని గూర్చి గొప్పగా భావించటాన్ని సహించలేదు. గొప్పకవులు, రచయితలు—మీరు—ఆమాత్రం నామనసు వర్ణం చేసుకోలేరా?' అంటూ అతని గుండెలో తలదాచుకుంది శకుంతల.

రాజా సానుభూతిగా ఆమె వీపు నిమిరేడు.

పదిరోజుల తరువాత.

ఆదివారంనాడు భోజనంచేసేక తీరికగా ఓ గేయం వ్రాయటం మొదలెట్టేడు రాజు, రాజా హైస్కూల్లో తెలుగు టీచర్లుగా పనిచేస్తున్నాడు. సాధారణంగా ప్రతి ఆదివారం కాంపోజిషన్ పుస్తకాలు దిద్దటమో, లేక ప్రతినెలా విద్యార్థులకు పెట్టే క్లాసుపరీక్షల పేపర్లు దిద్దటమో చేస్తుంటాడు. ఆరోజు పనేమీ లేక పోవటంవల్ల గేయం వ్రాయటానికి కూర్చున్నాడు.

అది పూర్తయేసరికి గంట పట్టింది.

అప్పటికి వంటింటి పని పూర్తిచేసుకుని వచ్చింది శకుంతల.

భార్యను చూస్తూనే విప్పారినముఖంతో 'రారా! నేను వ్రాసిన గేయం వినిపిస్తాను' అన్నాడు.

శకుంతల నవ్వుతూ వచ్చి అతని పక్కనే కూర్చుంది. రాజా చదవటం మొదలెట్టేడు.

అదో పల్లెపడుచుమీద వ్రాసిన ప్రేమ

గీతం, కళ్లకు కాటుక, కాళ్లకు కడియాలు, మెడలో కంటె, కాసులపేరు, నడుముకు వడ్డాణం వగైరా అలంకారాలను తగిలించుకుని, ఉరకలువేసే యౌవనంతో, చురకుమనిపించే వాల్చూపులతో కవిగారి మనసులో గందరగోళాన్ని కలిగించిన ఓ రైతుకన్యయొక్క వర్ణనతో సాగిందా గీతం. అతను చదువుతున్నంతసేపూ శకుంతలకు వంటికి కారం పూసుకున్నట్లుగా ఉంది.

తన భర్త ఎంత రచయితైనాగానీ, ఒక స్త్రీనిగూర్చి అంగాంగ వర్ణనలు చేస్తూ ఆమెతో మానసిక వ్యభిచారం చెయ్యటం ఏమాత్రం సహించలేకపోయింది ఆమెలోని స్త్రీహృదయం.

ఐతే తన సృష్టిలో తానే తాదాత్మ్యం చెందుతూ, ఒక అపూర్వమైన ఆనందభావంతో నిండిపోయిన ఆ కవికి భార్యముఖంలో జరుగుతున్న రంగుల మార్పునుగాని, రేఖల సంచలనాన్నిగాని గమనించే అవకాశం లేకపోయింది.

ఒకటికి రెండుసార్లు ఆ భావగీతాన్ని రాగయుక్తంగా చదివి, అప్పుడు తలెత్తి భార్యవంక చూసేడు. 'ఎలా ఉంది? అద్భుతంగాలేదూ? అంటూ' ప్రశ్న, సమాధానం రెండూ తనేవేసేడు.

భర్త ఆనందాన్ని చూసేసరికి శకుంతలలోని ఈర్ష్యాగ్ని మరింత ప్రజ్వరిల్లింది. 'ఔను. అద్భుతంగా ఉండకేంచేస్తుంది? పరాయి ఆడదాన్ని చూసి లొట్టలేసుకుంటూ వ్రాసిన కవిత్వం అద్భుతంగా ఉండదు మరి?' అంటూ చివ్వన లేచింది' శకుంతల.

'హరహరా! ఏం మాటలే అవి?' చెవులు మూసుకున్నాడు రాజు.

'ఆ దొంగనాటకాలే ఆడొద్దు అంటున్నాను. ఒక మగవాడు ఎంత చెడ్డవాడైనా కానీ, తన చెడ్డతనాన్ని నిజాయితీగా, నిర్మొహమాటంగా ఒప్పుకుంటే సంతోషిస్తాను నేను. అంతే కానీ పైకి ప్రవరాఖ్యుడిలా ముఖంపెట్టి లోలోపల కుళ్లుభావాలతో మగ్గిపోయే మగవాళ్లంటే నాకు చచ్చే అసహ్యం. నిజం చెప్పండి. మన పనిమనిషి కూతురు రత్తాలు మొన్న మనింటికి వచ్చినపుడు దాన్ని చూసేకనేకదూ అలాంటి పద్యం వ్రాయాలని మీకు బుద్ధి పుట్టింది? ఏం మాట్లాడరే? అలా గుడ్లు మిటకరిస్తారేం? మీ రహస్యం నాకెలా తెలిసిపోయిందనా? ఆడదానికి పెళ్లెప్పుడవుతుందో అప్పుడే మొగుడి మనసులోని రహస్యాలను చదివే విద్యకూడా అబ్బుతుంది.'

'ఎవరే ఆరత్తాలు? నేను దాన్నిసరిగ్గా చూడనన్నాలేదు.'

'ఓ పక్క ఎవరా రత్తాలు అని యేం తెలియనట్లు అంటూనే మళ్లా 'సరిగ్గా' చూళ్లేదంటున్నారూ? అబద్ధమాడినా అతికినట్లుండాలి. కొత్తగా పెళ్లయి అత్తవారింటినుండివస్తూ వంటెడు నగలు పెట్టుకుని అది మనింటికివస్తే మీరు కిటికీదగ్గర నిలబడి అదేపనిగాచూస్తుంటే నేను చూళ్లేదనుకున్నారా? కాస్త అది ఎర్రగా బుర్రగా ఉండేసరికి మీ కళ్లకి మైకం క్రమ్మిందేం. అదేమంటే మీరు కవులు, భావుకులు, అంటూ ఉపన్యాసాలిస్తారు కాబోలు. పనిపిల్లల్లో కూడా అందాన్ని చూడగల రసికత్వం మీవంటి దౌర్భాగ్యులకే చెల్లింది. ఇంతకీ యిదంతా నాఖర్మ! మీరు కవులని తెలిసి పెళ్లాట్టంలో బుద్ధితక్కువ నాది. తెలిసీ తెలియని ఆ చిన్నతనంలో కవులంటే ఎంతో గౌరవం, అభిమానం ఉండేది నాకు. అంతే కాని కనిపించిన ఆడదాన్నల్లా కోరుకునే నికృష్టులని తెలిస్తే యీ పెళ్లికి ఒప్పుకునేదాన్నేకాదు' అని ఉక్రోషం పట్టలేక ఏడుస్తూ అక్కడనుండి వెళ్లిపోయింది శకుంతల.

రాజు తల చేత్తోపట్టుకుని కూర్చుండిపోయేడు. అప్పటినుండి తన గేయాల్లోగాని, కథలలో కాని ఆడవాళ్ల అందాన్ని గూర్చిన వర్ణనలు వ్రాయాలంటే బెరుకుగా ఉండేది రాజుకి. సాధ్యమైనంతవరకు ప్రకృతి వర్ణనలు మాత్రమే చేస్తూ తద్వారా తనలోని సౌందర్యపిపాసను చల్లార్చుకునే వాడు ఆ మానవుడు.

ఐతే. రాజు దురదృష్టమేమో కానీ అప్పటికే అతనికి యింట్లో మనశ్శాంతి పూర్తిగా లభించటం మానివేసింది.

రాజు పనిచేస్తున్న స్కూల్లోని పిల్లలు తరచు యింటికి వచ్చి అతని దగ్గర తెలియని పాఠాలు చెప్పించుకుంటూ ఉండేవారు. అందులో ఆడపిల్లలు కూడా ఉండేవారు.

తొలి యౌవనంలో ఉన్న ఆ విద్యార్థినులను చూసినపుడల్లా శకుంతలకు కంటగింపుగా ఉండేది. సృష్టిలోని ప్రతి వస్తువులోను; ప్రతి జీవిలోను సౌందర్యాన్ని చూడటం, దానిని ఆరాధించటం కవుల ముఖ్య లక్షణాల్లో ఒకటని ఆమె గట్టి నమ్మకం. అందుకే ఆ ఆడపిల్లలతో అతి సన్నిహితంగా మెలగుతున్న తన భర్తను చూసినపుడల్లా ఆమె గుండె భగభగ మండుతూండేది.

తన మనసులోని ఈర్ష్యను సూటి మాటలతో భర్తకు వెల్లడి చేసేది కూడాను.

ఇది చాలదన్నట్లు రాజుకు మరో పెద్ద సమస్య ఎదురయింది. మర్యాద కోసం సునంద ఉత్తరానికి జవాబు వ్రాసేడు రాజు. తిరుగు పోస్టులోనే మరో ఉత్తరం వ్రాసింది సునంద. మళ్లీ మర్యాద కోసం అతను వ్రాయటం, దానికి సునంద సమాధానం యివ్వటం వరుసగా జరగసాగినయ్. ప్రతి ఉత్తరంలోనూ సునంద అతనిని మహా రచయితగా వర్ణిస్తూ ఆకాశాని కెత్తివేస్తూండేది.

ఇతర కళలలానే సాహిత్యం కూడా వ్యాపార సరళిలోకి మారిపోయి దాని ప్రయోజనమే రూపుమాసి పోతున్న యీ తరుణంలో రాజులాంటి అభ్యుదయ కవుల అవసరం మన సమాజానికి ఎంతో ఉందని అంటూ అతను తన కలాన్ని సమాజ శ్రేయస్సు కోసం, చైతన్యం కోసమే అంకితం చెయ్యాలని కోరుతూ ఉత్తరాలు వ్రాస్తూండేది సునంద. ఆమె ఉత్తరం చదివిన వెంటనే ప్రతి సారీ రాజులో ఒక నూతనోత్తేజం ప్రవేశించినట్లు, కర్తవ్య ప్రబోధం జరిగినట్లు అనుభూతి చెందుతూండేవాడు. కాని తన యీ భావాలను పొరపాటున కూడా భార్యకు వెల్లడి చేసేవాడు కాదు.

ఇకపోతే శకుంతల కూడా సునంద నుండి వచ్చే ఉత్తరాలను, వాటికి తన భర్త యిచ్చే సమాధానాలను అన్నిటినీ క్షుణ్ణంగా చదువుతుండేది. ఓ పక్క వాళ్లిద్దరి స్నేహం అలా ఉత్తర ప్రత్యు

త్తరాల ద్వారా పొడిగింపబడటం యిష్టం లేక పోయినా, తన అసమ్మతిని బహిరంగంగా తెలపటం అసభ్యంగా, అసహ్యకరంగా ఉంటుందని గ్రహించి పైకి మాత్రం మామూలుగా ప్రవర్తించ సాగింది. పైగా ఒక్కో సమయంలో సునంద వ్రాసే ఉత్తరాల యెడల తనకెంతో ఆసక్తి ఉన్నట్లు కూడా నటించేది.

ఐతే ఉన్నట్టుండి బాంబు ప్రేలినట్లు ఓ వార్త తెలిసింది శకుంతలకు. సునంద కొద్ది రోజులలో రాజును చూట్టానికి తమ యింటికి రాబోతోందిట!

ఎంత అభిమానముంటే మాత్రం ఎంతగా అతని రచనల మీద గౌరవం ఉంటే మాత్రం స్వయం మనిషిని చూడాలని ఆత్ర పడటంలో ఆవిడ ఉద్దేశ్యమేమిటి? లోకంలో ఎంతమంది కవులు, రచయితలు లేరు? ఈవిడకు తన భర్తే నచ్చాలా? ఊరికే నచ్చటం కాక పైగా గాఢ స్నేహం కూడా చేసుకోవాలా? ఓ పెళ్లికాని పిల్లకి అలా పరాయి మగాడి మీద అంత చనువు ఏర్పడటంలో అర్థమేమిటి? అమ్మో! ఈ చదువుకున్న ఆడపిల్లల తంతు నేనెరగనా! కొంపలు తీసే రకం కదూ వీళ్లు...అలా సాగిపోతున్నయ్ ఆమె ఆలోచనలు.

ఏది యేమైనా, శకుంతల మనసులో ఎంతగా మధనపడ్డా సునంద రానే వచ్చింది.

గుమ్మంలో అడుగు పెట్టిన మెరుపు తీగలాటి సునందను చూస్తూనే కళ్లు చెదిరిపోయినయ్ శకుంతలకు

వస్తూనే కలకల నవ్వుతూ శకుంతలతో కలుపుగోలుగా మాట్లాడసాగింది సునంద. ఎంతసేపు చూసినా విసుగు పుట్టించని సునంద రూపం, ఎంత మాట్లాడినా అలసట కలిగించని ఆమె మాట తీరు యివన్నీ చూసేక. శకుంతల మనసులోని దిగులు మరింత ఎక్కువయింది.

'వదినగారూ! వదినగారూ!' అంటూ ఆమె ఎంతగా దగ్గరకు వచ్చినా శకుంతల హృదయంలోని అనుమానం అసూయ మరింత రాజుకున్నవే తప్ప తగ్గలేదు.

ఆమె అక్కడున్న నాలుగు రోజులూ రాజును స్కూలుకి వెళ్లనీయలేదు సునంద. 'నా కోసం మీరు తప్పకుండా సెలవు పెట్టాలి అన్నయ్యా!' అంది రాజుతో.

మొదటి రెండురోజులు సెలవు పెట్టినా శకుంతల ముఖంలోని భావాలను బట్టి ఆమె మనసును అర్థం చేసుకోగలిగిన రాజు హడలిపోయి, ఏదోఒక సాకుచెప్పి స్కూలుకి వెళ్లాడు మిగతా రెండు రోజులూను.

ఇక ఆ ఉన్న నాల్రోజులూ సునంద అనేక విషయాలనుగురించి రాజుతో చర్చించటం మొదలెట్టింది. కొంత తెలుగులోను, కొంత యింగ్లీషులోనూ గంటల తరబడి చర్చించుకుంటూ కూర్చునే వాళ్లిద్దరినీ చూస్తుంటే శకుంతలకు వాళ్లకు తన అయిష్టాన్ని ఎలా తెలియబరచాలో అర్థమయ్యేదికాదు.

సినిమాకు వెళ్లినా, షికారుకువెళ్లినా, యింట్లోఉన్నా, ఏం చేస్తున్నా ఏదోఒక విషయాన్నెత్తుకుని వాదనలోకి దిగేది సునంద. రాజుకూడా తరచుగా శకుంతల ఉనికిని మర్చిపోయి ఉత్సాహంగా మాట్లాడుతుండేవాడు ఎప్పుడో హఠాత్తుగా జ్ఞాపకంవచ్చి, భార్య ముఖంలోని భావాలను చూసేడంటే సరి — వెంటనే బిక్క చచ్చిపోయేవాడు.


ఐతే సునందకివేమీ తెలిసేవికావు. ఎంతసేపూ తన ధోరణిలో తనుండేదే తప్ప తన ప్రవర్తనవల్ల యితరులెలా ఫీలవుతారో ఆలోచించేదికాదు. హైద్రాబాదునుండి వచ్చేటప్పుడు సునంద శకుంతలకోసం పట్టుచీర ఒక బొంబాయిగుడ్డ, రెండు, మూడు అలంకార వస్తువులు కొనుక్కొచ్చింది. శకుంతల సామాన్య గృహిణిఅనీ, అలాంటి చిన్న చిన్న కానుకలవల్ల ఆమెను పూర్తిగా సంతృప్తిపరచవచ్చునని సునంద ఉద్దేశ్యం. అంతే తప్ప ఆమె హృదయంలో తనవంటి చదువు, సంస్కారం, అందం, ఆకర్షణ గల ఒక యువతి ఎలాటి సంచలనాన్ని కలిగించగలదో ఊహించలేక పోయింది.

సునంద వెళ్లేరోజున శకుంతల, రాజుల మనసులలో ఒక చిత్రమైన నిర్లిప్తభావం గూడు కట్టుకోసాగింది. భయం, సంకోచం, బాధ, కోపం తారాస్థాయిని చేరుకోగా హఠాత్తుగా గడ్డకట్టుకు పోయిన నిర్లిప్తభావం రాజుది అసూయ, దుఃఖం, నిరాశ, నిస్పృహాయత శృతి మించిపోగా విరిగిన మనసులో ఏర్పడిన శూన్యత శకుంతలది.

సునంద వెళ్లిపోయింది.

స్టేషనువరకు ఆమెను సాగనంపి యింటికి వచ్చేను రాజు, శకుంతలను కూడా రమ్మన్నది సునంద. ఆమె రాననేసరికి, ఆమెనుండి అలాటి సమాధానం రావటం అతి సహజమని భావించిన సునంద మళ్లీ బలవంత పెట్టలేదు

రాజు యింటికివచ్చేసరికి సాయంత్రం



కవిపత్ని

ఆరుగంటలు దాటుతోంది. అప్పుడే చీకటి పడింది.

తమ యింట్లో దీపమైతే లేదు. దగ్గరగా వేసి ఉన్న వీధి తలుపులను తోసుకుని లోపలికి వెళ్లేడు రాజా.

శకుంతల గదిలో మంచంమీద పడుకుని ఉంది.

రాజా స్విచ్చి నొక్కేడు. లైటు వెలిగింది.

ఆ వెలుగులో అశ్రుశిక్తమై ఉన్న ఆమె ముఖాన్ని స్పష్టంగా చూడగలిగేడు రాజా.

ఆమె నెలా పలకరించాలో అర్థం కాలే దతనికి.

అతను వచ్చిన సంగతి తెలిసికూడా నిర్వికారంగా, నిశ్చలంగా పడుకుని ఉంది శకుంతల.

రాజావెళ్లి ఆమె పక్కనే మంచంమీద కూర్చున్నాడు. ఆమె ముఖం పక్కకు తిప్పుకుంది. ఆమె కళ్లవెంబడి నీళ్లు కారుతున్నయ్ ధారాపాతంగా.

రాజా ఆమెమీద చెయ్యివేసి 'శక్కూ'! అని పిలిచేడు మెల్లగా.

శకుంతల పలకలేదు. పైగా విసురుగా అతని చేతిని తీసివేసింది.


రాజాకు చివ్వున కోపంవచ్చింది. 'చూడు శక్కూ. ఆఖరిసారిగా చెప్తున్నాను. నీ మొండితనమింక కట్టిపెట్టు. దేనికైనా ఒక హద్దనేది ఉండాలి. ఏమిటీ అర్థం లేని కోపం నామీద?' అన్నాడు.

ఒక్క ఉదుటున లేచి కూర్చుంది శకుంతల. 'అదే నేనూ అంటున్నాను — దేనికైనా ఒక హద్దనేది ఉండాలని. మీ ప్రవర్తన నాకు ఏమాత్రం నచ్చలేదూ అంటున్నాను. తెలిసిందా?' అంటూ పిచ్చిగా అరచింది శకుంతల.

'నా ప్రవర్తనా? నా ప్రవర్తన కేమయిందని యిప్పుడు?' ముఖాముఖి ఏదోఒకటి తేల్చేసుకోవటానికి నిశ్చయించుకున్నట్లు అడిగేడు రాజా.

'ఇప్పుడుకాదు ఎప్పుడూ మీ ప్రవర్తన నాకు బాధను కలిగిస్తూనే ఉంది. మీరు కవులు, రసికులు. మీ చుట్టూ ఉన్న పరిసరాలలో సౌందర్యాన్ని వెతకటం, మీ స్థాయికి సరిపొగగల మనుషులతో స్నేహాన్ని కోరటం మీ లక్షణం. అది తప్పోఒప్పో నాకైతే తెలియదు. కాని మీ భార్యగా, నూటికి నూరుపాళ్లు ఆడదానిగా ఈ రకమైన మనస్తత్వాన్ని నేను భరించలేను. మీరు ఎంత గొప్పకవులైనా ఒక ఆడదాన్ని అంగాంగ వర్ణనలుచేస్తూ మీరు ఆనందిస్తుంటే నేను సహించలేను. మీరు ఎంత మేధావులైనా కట్టుకున్న భార్యనుకూడా మర్చిపోయి గంటల తరబడి ఒక పరస్త్రీతో సాహిత్య చర్చలు చేస్తూ కూర్చుంటే నేను చూడలేను. అర్థమయిందా? మీరు వ్రాయటం కాదు గాని మిమ్మల్ని చేసుకున్న రోజునుండి నా మనసుకు శాంతనేది లేకుండా పోయింది. సాధారణ పురుషుల భార్యల్లా నేను నా భర్తను పూర్తిగా వశపరచుకోలేక పోతున్నాను. మిమ్మల్ని నావాడిగా చేసుకోవాలని ప్రయత్నిస్తున్న కొద్దీ మీరు నాకు దూరమవుతున్నారు. అలాటప్పుడు నేను బాధపడటం సమంజసం కాదంటారా? కవి హృదయం సముద్రం లాంటిది. పదిమందీ దూరంగా నిలబడి చూసి ఆనందించటానికి పనికి వస్తుందే తప్ప ఏ ఒక్కరికీ చెందదు ఎవరికీ దాహాన్నితీర్చదు ఈసంగతి గ్రహించలేక మిమ్మల్ని పెళ్లాడాను. ఇప్పుడు నా పొరపాటుకు ప్రాయశ్చిత్తంగా ఈక్షోభననుభవిస్తున్నాను.' అంటూ నెత్తిన చేతులేసుకుని ఏడవసాగింది శకుంతల. తన భార్యను సుఖపెట్టలేక పోవటంలో తన పెద్ద లోపమల్లా తను కవి నవటమే నన్న విషయాన్ని తెలుసుకున్న రాజా ఆ విచిత్రమైన సమస్యకు ఎలాటి పరిష్కారాన్నివ్వాలో తెలియక నిశ్శబ్దంగా బయటకు వెళ్లిపోయేడు.

శకుంతల యింకా ఏడుస్తూనే వుంది. ఆ కవిపత్ని కన్నీటికి అర్థమూలేదు. అంతమూలేదు. ●



ధర్మశాస్త్రాల్లో / వినిమిది ఆత్మ గుణాలతో పాటు నలభై సంస్కారాలు నియమింపబడి వున్నవి. వాటిలో పంచ యజ్ఞాలు ప్రతినిత్యమూ జరుపవలసినవి. 'ప్రతిరోజూ యిన్ని యజ్ఞాలు జరపడం సాధ్యమా?' అని సందేహం కలగవచ్చును. యజ్ఞమంటే — అందరూ సాధారణంగా అనుకొనేటట్లు — పశు హింసతోనూ, ఎక్కువ వ్యయ ప్రయాసలతోనూ కూడుకున్నదని అర్థం కాదు. దీక్షతో చేసేపని యజ్ఞం వంటిది. దీక్షతో కూడిన ఆ కార్యమే యజ్ఞం అనుకోవాలి. గాంధి మహాత్ముడు ప్రతిదినమూ సూత్రయజ్ఞం చేసేవాడు — అంటే పట్టుదలతో — ఒక నియమిత సమయంలో నూలు వడికేవాడు. అప్పుడు కాంగ్రెసు నాయకులందరూ ఆయన అడుగుజాడల్లో సూత్రయజ్ఞం ఆచరించేవారు. ఇప్పుడు సర్వోదయ దినమున — విద్యార్థులు సూత్రయజ్ఞంలో పాల్గొంటున్న సంగతి అందరూ ఎరుగుదురు.

మానవులు ఆచరించవలసిన ఈ అయిదు యజ్ఞాలూ జాతిమత విచక్షణ లేకుండా అందరూ చేయవలసినవే! పద్ధతులలో మాత్రం కొంత భేదం ఉండవచ్చును. ఇతర మతస్థులు తమ మతగ్రంథపఠన, ప్రార్థన, ఉపవాసము — దానం చెయ్యడం, మాత్ర అయిదు యాగాలుగా గ్రహిస్తారు. గౌతమ ధర్మసూత్రాలలో 'దేవ పితృ మనుష్య భూతర్షిపూజకః' అనే సూత్రం పంచయజ్ఞాలను ప్రతిపాదిస్తున్నది. అవి — దేవయజ్ఞం — పితృయజ్ఞం, మనుష్య యజ్ఞం, భూతయజ్ఞం, బ్రహ్మయజ్ఞం అనేవి — ఇవి నిత్యమూ చేయవలసినవి. మతాంతరుల యాగాలు నిత్యమూ జరపవలసినవి కావు — ఉపవాస, యాత్రలు కాదా చిత్కాలి జరుపదగినవి. తక్కిన మత గ్రంథపఠన — ప్రార్థన — దానాలు నిత్యమూ జరుగవలసినవే!

దేవయజ్ఞమనేది — దేవతలను ఉద్దేశిస్తూ సమిధలతో హోమం చెయ్యడం. దేవతలను తృప్తిపరచడానికి ఇదే ఉత్తమమైన మార్గం. వారు తృప్తి చెందితే మనకు వారివల్ల మేలు కలుగుతుందని మనవారి విశ్వాసం.


పితృ యజ్ఞమనేది పితృ దేవతలను గురించి చేసిన జలతర్పణం లోకాంతర గతులైన వంశంలోని పూర్వీకులు తృప్తి పొందేది జలతర్పణం మూలంగానే! దీని వల్ల పితృదేవతలు తృప్తిని పొందడమే కాకుండా వారిని మనం విస్మరించకుండా జ్ఞప్తిలో ఉంచుకోవడం కూడా జరుగుతుంది. ఇది వారియెడల కృతజ్ఞతకు సూచకమైనది.

మనుష్య యజ్ఞమంటే అతిథిపూజ. ఇంటికి వచ్చిన అతిథులకూ, అభ్యాగతులకూ ఆదర పూర్వకంగా అన్నం పెట్టడమే ఈ యజ్ఞం. దానాల్లో అన్నదానాన్ని మించినది మరొకటి లేదు. ఎంత మంది అతిథులు వచ్చినా, లేదనకుండా వారికి భోజనం పెట్టి ఆదరించిన వారెందరో మనదేశంలో ఉండేవారు. ఇప్పటికీ కొందరు ఆ నియమాన్ని పాటిస్తున్నారు.


భూతయజ్ఞం మానవేతరాలైన మృగ — పక్షి — కీటకాదులకు చేసే ఆహారదానం. అవికూడా మనవంటి ప్రాణులే అనీ, వాటినీ తృప్తి పొందించడం మనవిధి అనీ అనుకుని శక్త్యనుసారం ఆహారం ఇయ్యడం ఉచితం. దేవాలయాల్లో బలిపీఠం ఏర్పరచి, దానిమీద ప్రసాదపు మెతుకులు పడవెయ్యడం, కాకులు వాటిని తిని తృప్తి పొందడం అందరికీ తెలును. ఇలాగే చీమల పుట్టలదగ్గర నూకలు చల్లే వారూ ఉన్నారు.

బ్రహ్మ యజ్ఞమే ఋషియజ్ఞం. మనకు పరమ పవిత్ర గ్రంథమైన వేద భాగాన్ని పఠించడమే ఈ యజ్ఞం. వేల కొద్దీ సంవత్సరాలనుంచి ఖిలం కాకుండా వేదాలు సస్వరంగా నిలిచి ఉండడానికి ఇదే ముఖ్యాధారం!

కాలంతోపాటు మానవుల ప్రవృత్తులూ, అభిరుచులూ మారిపోవడంవల్ల ఈపంచ యజ్ఞాలూ ఇప్పుడు చాలావరకూ ఆచరణలో తప్పిపోయాయి. దేవ బ్రహ్మయజ్ఞాలు నామావశిష్టం అయిపోయాయి. పితృ యజ్ఞం కొన్ని సమయాల్లో కొందరిచేత మాత్రమే ఆచరించబడుతూ ఉన్నది. మనుష్య, భూతయజ్ఞాలు మాత్రం కాలంతో సంబంధంలేనివి. వాటిని ఆ చరణలో ఉండడానికయినా యత్నించడం మన ధర్మం! ●



సీరియల్



జరిగిన కథ

రాధాకృష్ణ పోయేసరికి పార్వతి గర్భవతి. ఆమె . తప్పనిసరిగా రుక్మిణిని ఆశ్రయించవలసి వస్తుంది. బిడ్డని కని పార్వతి కూడా కన్ను మూసింది. ఆ పిల్ల మాధవి. రుక్మిణి దగ్గర మాధవి వడరానిపాట్లు పడ్డది. కళ్లారా చూసిన పరమేశ్వరి మాధవిని తనతో తీసుకు వెళ్లి పోయింది. శ్యామల రాధలతోపాటు మాధవిని కూడా కన్నకూతురిలాగే పెంచింది. మాధవి ఉద్యోగం చేస్తూ వచ్చిన జీతాన్ని శివశాస్త్రికి ఇవ్వడం ద్వారా అతని అభిమానానికి కొంత పాత్రురాలు కాగల్గింది. మధు ఆ యింట్లో కొత్తగా అద్దెకు వచ్చాడు. రాధ అతనితో పరిచయం పెంచుకుంది. రాధ ఆరాధన మనసులోనే వుండిపోయింది. మాధవి అతనికి బాగా సన్నిహితురాల్తైంది. మధుకి కూడా ఆమెపై అంతులేని అనురాగం. రాజారావుకి శ్యామలకి పెళ్లయింది. శకుంతల బాధ్యత మాధవిపై పెట్టి కన్ను మూస్తుంది శ్యామల. మాధవిని రాజారావు చేసుకోవాలనుకుంటు న్నాడని తెలిసిన మధు కుంగిపోయాడు.

7

వారంరోజులు గడిచాక ఒకరోజు ఉదయం వున్నట్టుండి రాజారావు దిగాడు. అతని రిక్షా వచ్చి ఆగేసరికి వాకిట్లో కూరలు కొంటున్న మాధవి ప్రక్కకి జరిగి నుంచుంది. ఆమెవంక చూసి, సందేహమైన పలుకరింపుగా చిన్న మందహాసం చేశాడు.

బెడ్డింగు పుచ్చుకుని అతను లోపలికి వెళ్లేసరికి సావిట్లో ఎవరూ లేరు. శివ శాస్త్రి నూతి దగ్గర స్నానం చేస్తు న్నాడు. రాధ యింకా నిద్ర లేవలేదు. పరమేశ్వరి వంటింటి వసారాలో కూర్చుని స్టవ్‌లో వత్తులు ఎక్కిస్తోంది. అక్కడే చాపమీద శకుంతల బోర్లపడడానికి సతమతవతోంది. చేటలో తోటకూర పెట్టుకుని గబగబ లోపలికి వెళ్లి మాధవి చెప్పింది ఆమెతో. ఆమె కంగారుపడి ఆ స్టవ్ అల్లా వదిలేసింది. 'ముఖం కడుక్కున్నాడేమో అడుగు, కాఫీ యిద్దువు గాని.' అన్నది.

మాధవి యిది మొదటిసారి బావకి ఎదురుగా ఒక్కత్తే నిలబడి మాట్లాడ వలసిరావడం. ఇదివరకు పరిస్థితి వేరు? సావిట్లోకి వచ్చి,' 'కూర్చోండి, ముఖం కడుక్కున్నారా? కాఫీ తెస్తాను.' అన్నది.

'అన్నీ అయినాయి స్టేషనులో.' అని అతను కుర్చీలో కూర్చున్నాడు. పాపాయి ఏడిచింది వసారాలో. ఆ మిషగా ఆమె అవతలికి వెళ్లింది. పాపాయి కాలు చాపకి వున్న పురి కొసలోకి చిక్కుకుంది. అది తీసి దాన్ని ఎత్తుకుంటే..అల్లా ఎత్తుకుని యివతలికి వస్తే—తనూ, పాపా కలిసివున్న ఆ దృశ్యం అతని కళ్లకి ఎలా కనబడు తుందోనని ఒక సంకోచంతో వంటింట్లోకి వెళ్లింది. 'కొంచెం కాఫీ వెచ్చబెట్టు పెద్దమ్మా!' అని చెప్పింది. కాఫీ వేడి అయ్యాక పాపాయిని చాపమీద పడుకోబెట్టి, కాఫీ తీసుకెళ్లింది.

అతను అక్కడే నేలమీద బెడ్డింగు పరిచి బట్టలు, షేవింగుపెట్టి బయట పెట్టు కుంటున్నాడు. ఆమె రాధ పడుకున్న గది లోకి వెళ్లింది.

అప్పటికి శివశాస్త్రి స్నానం చేసి అంగ వస్త్రం కట్టుకుని వచ్చాడు. 'ఇదేనా రావడం? అంతా కులాసాయేనా?' అని నవ్వు ముఖంతో ప్రశ్నలు వేశాడు. 'ఏదీ మాధవీ! పాపాయిని చూపించావా బావకి?' అని కేకేశాడు. అప్పటికే ప్రక్కగదిలో రాధని నిద్ర లేపుతోన్న మాధవి ఏమీ పలుకకుండా ఉండిపోయింది.

కొంచెం ఆగి, 'ఏమే! పాపాయిని తీసుకు రా!' అని వంటింటి వేపు కేక వేశాడు. రాజారావు కాఫీగ్లాసు క్రింద పెట్టి 'ఏదీ ఇక్కడే ఉందిగా?' అంటూ ఆ వసారాలోకి వెళ్లి పాపాయిని ఎత్తు కున్నాడు.

మాధవి వంటింట్లోనే ఉండిపోయింది. పెరట్లో పాదుకున్న పది దొండకాయలు తెచ్చి వేయించడంకోసం యిచ్చింది. మజ్జిగ చిలికి, కాఫీగ్లాసులు కడిగి, వంటిల్లంతా తుడిచి అన్నిపనులు చేస్తూ అక్కడే తచ్చాడింది. రాధ నిద్రలేచి యివ తలికి వచ్చాక, ఆ గది కిటికీతలుపులు తెరిచి, పక్క ఎత్తివేసి శుభ్రం చేసింది. తన బట్టలపెట్టె తెచ్చి సావిట్లో గూట్లో పడేసింది. అతను సామాను అక్కడ పెట్టుకోవడంకోసం ఏర్పాటంతా చేసింది.

రాధ ముఖం కడుక్కుని వచ్చి రాజా రావుతో కబుర్లు చెబుతూ కూర్చున్నది. ఆమె పరీక్షలింకా పదిహేను రోజులే

వున్నాయి. అందువల్ల యిద్దరూ పరీక్షలని గురించే మాట్లాడుకుంటూ కూర్చున్నారు.

మాధవి తొమ్మిదింటికి వెళ్ళి 'మీరు భోజనానికి వస్తారా?' అనడిగింది అతన్ని. అతను గడియారం చూసుకుని 'అప్పుడే భోజనం ఏమిటి?' అన్నాడు. కొంచెం ఆగి చిన్న నవ్వుతో 'నీకు టైమైతే నువ్వు తినేయి' అన్నాడు.

కాలేజీ పుణ్యమా అని ఆమె త్వరగా అన్ని పనులూ పూర్తి చేసుకుని తొమ్మిదిన్నర కాకుండా బయటికి వచ్చేసింది. గుమ్మం యివతల కాలు పెడుతూనే, గదికి తాళం వేసి బయలుదేరుతున్న మధుని చూసింది. అతన్ని చూడగానే బుగ్గలు ఎర్రబారినాయి—కానీ మందహాసం బదులు చెదరే చూపులు ముఖాన్ని ఆవరించాయి.

'ఆఫీసుకేనా!' అన్నది. 'కాను ఇటు వస్తారా, వెడదాం?' అన్నాడు తను.

ఇద్దరూ కలిసి నడిచి వెళ్ళబోతూ ఒకసారి వెనక్కితిరిగి యింటి తలుపు వేపు చూసింది, ఎవరేనా నిలబడి చూస్తున్నారేమోనని.

'రాజారావు వచ్చాడు కాదూ?' అన్నాడు మధు పదిగజాలు వెళ్ళగానే.

'ఊఁ!' అన్నదామె.

'ఎందుకని వచ్చాడో, చెప్పాడా?' అన్నాడు.

'లేదు పొద్దున్నేగా వచ్చారు?' అన్నదామె. కొంచెంసేపు మౌనంగా నడిచాక 'నీకు దూరమవుతుంది, బస్సు ఎక్కుతావా యిక్కడ?' అన్నాడు. సరేనని తలూపింది.

ఇద్దరూ నిలబడి వచ్చేపోయే వాళ్ళని చూశారు. 'సాయంత్రం ఆరింటికి పార్కు దగ్గరికి వస్తావా?' అన్నాడు.

ఆమె తలూపింది. బస్సు వచ్చింది. ఆమె ఎక్కబోతుండగా, 'రావడానికి వీలవుతుందా?' అన్నాడు. 'వస్తా' అని ఎక్కిందామె.

—మధ్యాహ్నం రెండుగంటల నుంచీ మాధవికి బాగా తలనొప్పి వచ్చింది. మాత్ర వేసుకుని కాఫీ త్రాగిన తర్వాత కొంచెం తగ్గినట్లనిపించింది కానీ యింకా తల దిమ్ముగా వుంది. ఇంటికి వెడితే నయమనుకుంది—కానీ వెడితే రాజారావు యింట్లో వుంటాడు. ఏమి సమ



న్యలు సిద్ధం చేసి వుంచారో అంతా చేరి తనకోసం. వాటిల్లోంచి బయటపడి పార్కుకి చేరాలి. పోనీ యింటికి వెళ్ళకుండా సరాసరి పార్కుకి వెళ్ళటం నయమా అనుకుంది. కానీ మరీ చీకటి పడితే యింట్లో ఏమైనా అనుకోవచ్చు.

నాలుగువరకు లేబొరేటరీలో అటూ యిటూ తిరిగింది. ఇంకా రెండుగంటలు గడవడ మెల్లాగు? ఐదుకి మరో పది నిముషాలుండనగా బయటకి వచ్చి చూసింది. బాగా మబ్బుపట్టి వుంది ఆకాశమంతా. వాన వచ్చేటట్లుంది. లేబొరేటరీ తాళాలు వేస్తున్నారని ప్యూను వచ్చి చెప్పాడు. ఆమె పుస్తకాలు, టిఫిన్ డబ్బా తీసుకుని బయటికి వచ్చి వరండాలో నిలబడింది.

ఇప్పుడే బయలుదేరి నడిచి వెళ్ళినా పావుగంటుమించి పట్టదు పార్కు చేరడానికి. ఐదు కాగానే చేరి ఏంచేయాలి అక్కడ? మెల్లిగా బయటికి వచ్చి బస్సు స్టాండుదగ్గర నిలబడింది. ఇంటికి వెళ్ళే బస్సు వచ్చి ఆగింది. పోనీ యింటికి వెళ్ళి ఏదో ఒకటి రెండు పనులు చేసి, ఏదో పనుందని చెప్పి బయలుదేరి వెడితే నయం అనుకుంది. చటుక్కున బస్సు ఎక్కింది. ఇంటికి చేరేసరికి పన్నచినుకులు ప్రారంభమైనాయి.

పుస్తకాలు పడేసి, పరమేశ్వరికోసం యిల్లంతా తిరిగింది. పెరట్లో నూతి దగ్గర చీరె పిండుకుంటోంది ఆమె.

అపరాజిత

'కూర ఏమీ లేదేమో? ఏం చేద్దాం రాత్రికి?' అన్నది మాధవి.

'తెస్తారేమో మీ పెదనాన్న. మధ్యాహ్నమనగా వెళ్ళారు ఎక్కడికో మామా, అల్లుడూ.' అన్నదామె. పెద్దనాన్నకి బావతో స్నేహం శ్యామల పోయాకగానీ ప్రారంభం కాలేదు.

బావ ఎందుకు వచ్చాడని అడుగుదామని నాలిక చివరివరకు వచ్చింది. అంత చెప్పే విషయం వుంటే పెద్దమ్మ తనకి కాక మరెవరికి చెబుతుంది? కాస్సేపు అక్కడే నిలబడి 'రాధ ఎక్కడికి వెళ్ళింది?' అన్నది.

'పుస్తకాలకోసం వెళ్ళింది ఎక్కడికో—బియ్యం గాలిస్తావా, వస్తున్నాను.' అన్నది పరమేశ్వరి. ముఖం, కాళ్ళు, చేతులు కడుక్కుని వంటింట్లోకి వెళ్ళింది మాధవి!

ఆపని పూర్తియేటప్పటికి సావిట్లో గడియారం అరగంట కొట్టింది. చారుకోసం అన్నీ ఒక గిన్నెలోవేసి, సిద్ధంచేసి గాలించిన బియ్యం అక్కడ పెట్టి, గబగబా కుంపటి అంటించిందామె.

'నువ్వు వస్తున్నావా పెద్దమ్మా? నేను ఒక ఫ్రెండు యింటికి వెళ్ళాలి' అని కేకేసింది.

పరమేశ్వరి లోపలికి వస్తూ 'ఎవరింటికి?' అనడిగింది. మాధవి అది విననట్లుగా గది లోపలికి వెళ్ళింది. తీరా అక్కడికి వెళ్ళాక తన పెట్టె అక్కడ లేదని గుర్తు వచ్చింది చీరె తీసుకోవడానికి. కానీ అద్దంలో ముఖం చూసుకుని చెంపల మీద తడి, కనురెప్పలక్రింది కాటుక కొంగుతో తుడుచుకుంది. పౌడరు అద్దుకుని బొట్టు పెట్టుకుంటుంటే సావిట్లో అలికిడైంది. రాజారావు సన్నగా దగ్గిన చప్పుడు వినబడింది. విప్పిన జడ గబగబ అల్లేసుకుంది. దువ్వెన కిటికీలో పడేసి యిటు తిరగగానే అతను గదిలోకి వచ్చాడు. మళ్ళీ మొహమాటంగా, పలుకరింపుగా నవ్వాడు.

'ఎంతసేపైంది నువ్వొచ్చి?' అన్నాడు.

'ఒక అరగంట దాటుతోంది.' అన్నది. అతను తన పనేదో చూసుకుంటే బాగుండును. కానీ తనతో మాట్లాడటానికే నిలబడ్డాడు. 'పెద్దనాన్న మీతో రాలేదా?' అన్నది మాధవి. అని అవతలికి వెళ్ళడానికి ముందుకు రెండడుగులు వేసింది.


'రాలేదు, వేరే పనిమీద వెళ్ళారు—మరి — మాధవీ—' అని అతను మాట ఆపాడు.

దడదడమని వెనకాల చప్పుడైతే తిరిగి చూసింది ఆమె. పెద్ద పెద్ద చినుకుల ప్రక్కింటి రేకు వసారా మీద పడుతున్నాయి. ఆమె మనస్సు నీళ్ళు కారిపోయింది. వెలా వెలా బోయే ముఖాన్ని అతనికి చూపించలేక అటే తిరిగి చూడసాగింది.

'అరే, వాన వస్తోందే!' అని అతను కిటికీవేపుకి వచ్చాడు. అదే అదనుగా ఆమె గది తలుపుదగ్గరికి వచ్చింది. తనకి ఎందుకు భయం, అతనేం చేస్తాడని? ఇంత ఆలోచనలేదామెకి. ఎల్లాగో బయటికి చేరాలి. ఆరుకాకుండా పార్కుదగ్గరఉండాలి. పెద్దవానపడుతోంది. కొంచెం తగ్గితే బాగుండును. ఆరాటంతో ఆమె కిటికీవేపు చూస్తోంది.

రాజారావు వానని చూడక తనూ తలుపువేపు వచ్చాడు. 'మాధవీ! నీతో ఒకమాట చెప్పాలి—చెప్పమంటావా?' అన్నాడు.


'సరే.' అన్నదామె. అప్పుడే కూర్చోమంటాడు. మాట్లాడమంటాడు. ఎల్లాగ? 'నేను ఒక ఫ్రెండుతో ఆరింటికి వస్తానని



శుష్కించిపోతున్నారా? / శస్త్రవల్ల నీరసమా ?

బిడ్డల వికాసములో లోటా ?





ఆకలి లేదా ?

ఆరోగ్య క్షీణతయా ?





—అయితే వింకోలా-12 ఎందుకు తీసుకోరు ?

...ఇదే మీ ఆనందమయమైన ఆరోగ్య జీవితానికి మార్గము

వింకోలా-12 అద్భుతమైనది. క్షణంలో ఎంత స్ఫూర్తినిస్తుందో!
మీరు శక్తివంతమైన అనుభూతిని పొందుతారు. మీరు
జీవితమాధుర్యాన్ని చవిజూడ గోరుతారు. వింకోలా-12
ఆనందదాయకమైనదేగాక; మీ రక్తములోని ఎఱ్ఱకణములను వృద్ధించే
శక్తివంతమైన లోహ పదార్థమును సమకూర్చి, మీలో ఉత్తేజమును తిరిగి
ప్రసాదించును. విటమిన్ బి-12 ఆకలిని పెంచి, పటుత్వమును వృద్ధిచేయును.
ఆరోగ్యక్షీణతను నిర్మూలించుటకు ప్రఖ్యాతి చెందిన భారతీయ ఔషధము
ద్రాక్షారిష్టతో పాటు ఆరోగ్యమును ప్రసాదించి, బలము,
పటుత్వము, సౌష్ఠవమునకు కావలసిన ఖనిజ లవణములు, విటమినులు గలవు.



వింకోలా-12 సేవించి
ఆనందమయమైన ఆరోగ్యజీవితమును అనుభవించండి.

వింకోలా-12

రుచిగల విటమిను - ఖనిజపు టానిక్

స్టాండర్డ్
ఫార్మస్యూటికల్స్
లిమిటెడ్, కలకత్తా

SHILPI-SPL. 1/68 TEL

చెప్పాను. వెళ్ళాలా అన్నదామె.

'వాన వస్తోంటే ఎల్లా వెడతావు? ఎక్కడికి వెళ్ళాలి?' అన్నాడతను. తలుపు దగ్గరకు వచ్చి దానిమీద చేయి ఎత్తివేసి నిలబడివున్నాడతను. అల్లా అడుగుతోంటే ఎల్లా అబద్ధం చెప్పడం?

'వెళ్ళాలి, వాన తగ్గితే బాగుండును' అన్నదామె మళ్ళీ.

'తగ్గదు యిప్పట్లో వాళ్ళింటికి వస్తానని చెప్పావా? కూర్చుంటుందిలే' అన్నాడతను.

'పార్కుకి వెళ్ళాలి' అన్నదామె. ఏం మాట్లాడతాడోనని భయం ఎల్లా సమాధానం చెప్పాలో తెలియదు.

పావిట్లో గుడ్డ ఉయ్యాలలో పడుకున్న శకుంతల కదలడం లేదు. కదిలినా బాగుండును.

'నేను వెడతానేం?' అన్నది మాధవి. అంటూ బెదురుగా అతనివంక చూసింది. కొంచెం కళ్ళువాల్చి తనవంక చూస్తున్న అతని కళ్ళరెప్పలు పొడుగ్గా వున్నాయి. తనతో చెప్పాలనుకుంటున్న విషయాలన్నీ ఆ రెప్పలమాటున నీడలై కదిలాయి. తన ప్రశ్నకి జవాబు చెప్పకుండా అతనల్లాగే చూస్తున్నాడు.

'మాధవి? మీ పెద్దనాన్న నీతో అన్ని విషయాలూ చెప్పారా?'' అన్నాడు. చెప్పారని అనబోయి, లేదని తలూపిందామె...

'నేను చెప్పనా ఆ విషయాలు యిప్పుడు

అపరాజిత

అల్లా కూర్చోవూ?' అన్నాడు. వాన ముసురై, వెలుగుపోయి చీకటి అయిపోతోంది ఆకాశం. ఇంటికి రావడం ఎంత పొరబాటు చేశానని అనుకుంటోంది. తన ఆరాటం అతనికి కనుపించకుండా ఉండాలని తను వెళ్ళడం ఎంత అవసరమో, వెళ్ళకపోతే తన జీవితం ఏమైపోతుందో అర్థం కావు యితనికి. తను చెప్పడానికి వీల్లేదు, చెప్పడం చేతకాదు.

'లోపలికి జల్లు వస్తోంది. తలుపు వేసేస్తా, అల్లా కూర్చో' అన్నాడతను. లైటువేశాడు. గోడదగ్గరికి కుర్చీలాక్కుని అతను కూర్చున్నాడు.

'ఇంకా ఏం వెడతావు, కూర్చో!' అన్నాడు.

నడిచి వెళ్ళిన పాదాలు తనవి కానట్లు నడిచి వెళ్ళిందామె కిటికీ దగ్గరికి. అక్కడ కూర్చుంది. మనస్సు వెలుతురులో దారి తెలియని గబ్బిలంలా తిరుగుతోంది. వానలో తడిసి ఏ బెంచీమీదో కూర్చుని క్షణక్షణం గేటుకేసి చూస్తుంటాడు మధు. తను రాదని నమ్మలేని చూపులతో చూస్తుంటాడు. ఇంకా రాలేదు, ఏమైందని ఆరాట పడుతుంటాడు. తనదే పొరబాటు, వస్తానని వప్పుకోవడం అసలు. అల్లా వప్పుకున్న మనిషి రాజారావు కూర్చోమంటే ఎందుకు కూర్చోవాలి?



వెళ్ళిపోవాలని విదిలించి పోవాల్సింది.

'అంతగా ఆలోచిస్తున్నావు. ఎవరా ఫ్రెండు, వానలో యింతసేపు పార్కులో ఎల్లాగూ ఉండదు. ఈ పాటికి వెళ్ళిపోయుంటుంది' అన్నాడతను. పోనీ అంతా చెప్పేస్తేనో?

'మధు వస్తానని చెప్పాడు పార్కుకి' అన్నదామె. అతను ఆశ్చర్యంగా చూశాడు. మరుక్షణం ఓహో అన్నట్లు కదిలాయి అతని పెదవులు. కొంచెంసేపు నిశ్శబ్దంగా గడిచింది.

'ఇంతసేపు ఉండడులే అతను. నువ్వు రాలేదని ఇంటికి బయలుదేరి వస్తోంటాడు. ఇంటికిరాగానే చెప్పొచ్చులే వాన వచ్చిందనీ— పోనీ, మా బావ వెళ్ళనివ్వలేదని చెప్పొచ్చులే' అన్నాడతడు. ఆమె వాన వంకే చూస్తోంది.

అతను కొంచెం ఆగి అన్నాడు: 'మీ పెద్దనాన్న, పెద్దమ్మ ఏమీ అనరా అల్లా వెడితే' అని, తనని పరీక్షిస్తున్నట్లుగా ఏమిటీ ప్రశ్నలు—మధు నేను పెళ్ళిచేసుకుంటాం; యింక వాళ్ళు అనేదేమిటి అన్నంత మాట వస్తోంది ఆమె పెదవులమీదకి. అనరని తలాడించింది ఆమె, కానీ వెంటనే, 'వాళ్ళకి తెలియదు యీవేళ అందుకు వెడుతున్నానని' అన్నది.

అతను చిన్నగా నవ్వాడు. 'మరి నాకు చెప్పావేం యీ సంగతి?' అన్నాడు. నిజమే, ఎందుకు చెప్పాను అనుకుంది. పొరపాటయింది చెప్పడం, యిప్పుడు పెద్ద గొడవ చేస్తాడేమోనని బెరుకుగా చూసింది అతనివంక. అతను కొంచెం కదిలి ఆమె వేపు తిరిగాడు. ఉలిక్కిపడినట్లు లేచి నిలబడిందామె. అతను నవ్వాడు.

'ఏమిటి అంత భయం? నేను ఏదో చేసేస్తాననుకుంటున్నావా నిన్ను?' అన్నాడు ఆమె సిగ్గుపడినట్లు కూర్చుంది.

'అతని అప్పు తీరిపోయిందా?' అన్నాడు రాజారావు. లేదని తలాడించింది ఆమె. 'ఎంతుంది?'

'మూడువేలు.' కొంచెంసేపు అల్లా చూస్తూండిపోయిన అతను నిట్టూర్చాడు. 'అది తీర్చేద్దామా మాధవీ?' అన్నాడు.

ఆమె ఏమీ అనలేదు. 'పోనీ తీర్చేస్తే

నీకు చాలా సమస్యలు తగ్గుతాయి కదూ?' అన్నాడు. తీర్చేస్తే అతను నిన్ను వదిలి పెడతాడా అని అతని భావం. వదిలితే నన్ను చేసుకుంటావా అన్న ప్రశ్న వుంది. కళ్లెత్తి అతనివంక ఒక్కసారి చూసి, మళ్లీ గోడవేపు కళ్లు త్రిప్పింది.

'శ్యామల నాకు అన్నీ చెప్పింది. ఎందుకు చేశావు అంతపని నువ్వు? అంత బాధ్యత భరించగలననుకున్నావా? అతనెందుకు యిచ్చాడు అంత డబ్బు? వాళ్ల వాళ్లు ఏమీ 'అనరా?' అనడిగాడు అతను. నిజంగా యివన్నీ తెలుసుకోవడానికే అడుగుతున్నాడా అన్న అనుమానంతో మళ్లీ అతనివంక చూసింది. ఎడంచేత్తో నుదుటిమీది జుట్టు పైకి త్రోసుకున్నాడతను.

'ఇవన్నీ నేనడగటం యిష్టంలేదా నీకు?' అన్నాడు.

వాన చప్పుడు తగ్గింది. మాధవి చటుక్కున లేచి కిటికీ తలుపు తీసింది. సన్న చప్పుడవుతోందిగానీ పెద్ద వాన పోయింది.

'వాన తగ్గింది, నేను వెడతా.' అన్నది. అంటూనే యివతలికి వచ్చేసింది. చీరైనా మార్చుకోకుండా చెప్పులు తొడుక్కుని, ఎవరితోటీ చెప్పకుండా బయటికి వచ్చేసింది. గుమ్మం దిగాక డబ్బు లేదని గుర్తు వచ్చి వెనక్కి వెళ్లి గదిలో గూట్లోని చిన్న పర్సు తీసుకుంది. ఆ కుర్చీలో అలాగే కూర్చుని వున్నాడు రాజారావు. వెళ్లిపోతున్న ఆమెని పలుకరించ లేదు.

పార్కులో దీపాలు బారాజు పట్టినట్లు వెలుగుతున్నాయి. గేటులోంచి వెళ్లి ఎడమవేపు తిరిగింది. మామూలుగా మధు, తాను కూర్చునే చోటికి వెళ్లింది. అక్కడ అతను లేడు. అనుకున్నంత పనీ అయింది. వచ్చి, చూసి, చూసి వెళ్లిపోయాడు. ఆరున్నరకూడా కాలేదింకా. పోనీ వాన వల్ల రేడియో రూం దగ్గర నిలబడ్డాడేమోనని అక్కడికి వెళ్లింది. అక్కడ లేడు. కొంచెం సేపు తచ్చాడి బయటికి వచ్చింది. గేటు దగ్గర మరికొంతసేపు నిలబడింది. వచ్చే పోయేవాళ్లు తనని పరీక్షగా చూస్తున్నారు. బస్సు ఎక్కి తిరిగి యింటికి చేరేటప్పటికి ఏడుంబావు అయింది.

వంటింట్లో పీట మీద కూర్చుని

శకుంతలని వళ్లో పెట్టుకుని పాలు పడుతోంది పెద్దమ్మ. 'ఎక్కడికి వెళ్లావు?'

'ఒక ఫ్రెండు దగ్గరికి వెళ్లాను. పెద్దనాన్న యింకా రాలేదా? కూర సంగతేమిటి?' అనడిగింది మాధవి.

'వచ్చి, మళ్లీ ఎక్కడికో వెళ్లారు. వంకాయలు తెచ్చారు. తరుగు వస్తా,' అన్నదామె. మాధవి కూర వసారాలో పెట్టుకుని తిరిగేటప్పటికి శకుంతలని ఉయ్యాల్లో పెట్టి మడిబట్ట కట్టుకుని వచ్చింది పరమేశ్వరి. తను యింట్లో లేకపోతే యిదే తిప్పలు ఆమెకి. అక్కడే పీటమీద కూర్చుంది మాధవి.

'మీ పెద్దనాన్నచేత బుక్కుబైండు పెట్టిస్తున్నాడుట మీ బావ. విన్నావా?' అన్నదామె. ఇదన్నమాట పెద్దనాన్న సఖ్యతకి కారణం.

'ఈయనకి ఏం వస్తుంది బైండింగు పని?' అన్నది మాధవి.

'ఎవరో పనివాళ్ల నిద్దరిని వేస్తాడుట. ఈయనకేం వస్తుంది నా తలకాయ! అతను పొలం అమ్మాడుట. పధ్నాలుగు వందలు పెడతాడుట దీనికోసం.'

'ఇవన్నీ ఎవరు చెప్పారు నీకు?' అన్నదామె.

'మీ పెద్దనాన్నే. రాధ ఏమిటి మాట్లాడుతోంది బావతో?' అన్నది పెద్దమ్మ. రాధ ఏం మాట్లాడినా గొణగొణా మాట్లాడుతుంది. ఎదుటి వాళ్లు ఏమి ఆలోచిస్తున్నారోనని ధ్యాస ఉండదు.

'మా క్లాసుమేట్సు అందరూ అంతే నండీ. సినిమా కథలైనా, బొమ్మలైనా సరే పడి చచ్చిపోతారు. సినిమాలో ఒక్కసారి ముఖం చూపించిన ఏ పక్షిని అయినా సరే, చూడాలని ఆత్రపడిపోతారు. నాకు పరమ అసహ్యం ఆ వేషాలు చూస్తే. మా సరోజ అడిగింది ఏమే, 1969 లో ఎంతమంది తారలు పెళ్లిళ్లు చేసుకున్నారో చూశావా అని. అదే పని దానికి మరి.' ఇల్లా చెబుతుంది కబుర్లు రాధ.

ఏ సమస్యా పట్టకుండా ఎల్లా వుంటుంది పద్దెనిమిదేళ్ల పిల్ల అని ఆశ్చర్యం వేస్తుంది మాధవికి. ఇంట్లో ఎంత గొడవ జరుగుతుందో పసిగట్టదు. చెప్పినా విననట్లే, పట్టనట్లే వుంటుంది. ఏదో పుస్తకం, పేపరు, కూనిరాగం, అద్దం దగ్గర సింగారం, లేకపోతే ఫ్రెండ్సుతో బాతాఖానీ ఎప్పుడో ఒకటో అరో వ్యాసాలు గిలుకుతుంది.

బావకంఠం వినబడటంలేదు. ఎప్పుడో చ్చాడో! వాళ్లిద్దరూ అల్లా మాట్లాడుకుంటోంటే వెళ్లడం యిష్టంలేక కూర్చున్నది మాధవి.

ఒక పావుగంటకి రాధవచ్చింది లోపలికి. 'అక్కా—విన్నావా? సరోజ పరీక్షకి వెళ్లదుట. నోట్సు అన్నీ నాకిచ్చేసింది. అస్తమానం సినిమాలు చూస్తోంటే ఏమవుతుంది? ఇప్పుడు వణుకు వస్తోందిట. ఏం లాభం?' అన్నది ఉత్సాహంగా.

అక్కలో అంత ఉత్సాహం కనబడ లేదామెకి.

'బలే వాన కురిసిందికదూ?' అన్నది. ఔనని తలూపింది మాధవి.


'అమ్మా, వంటైందా? బలే ఆకలేస్తోంది. బావతో కలిసి కూర్చుని తినేస్తా' అన్నది జడవిప్పి అల్లుకుంటూ గదిలోకి వెళ్లిందామె.

కాస్సేపటికి మాధవి లేచి సావిట్లోకి వచ్చేసరికి రాజారావు వంగి ఉయ్యాలలో పడుకున్న పాపాయిని ముద్దుపెట్టుకుంటున్నాడు. ఆమె గజ్జల చప్పుడికి లేచి జుట్టు సవరించుకుని ఆమె వంక చూశాడు. 'నిద్ర పోతోంది' అన్నాడు ఏదో సంజాయిషీగా. తను కన్నబిడ్డని ముద్దుపెట్టుకోవడానికి సంజాయిషీ యిస్తున్న అతన్ని చూసి మాధవి మనస్సులో ఏదో తడిగా కదిలింది.

'అతనున్నాడా నువ్వు వెళ్లేటప్పటికి?' అన్నాడు. లేడని తలాడించింది ఆమె. గదిలోకి వెళ్లిన రాధ బయటికి వస్తుందేమోనని భయం. నిజానికి తనకి బయట అరుగుమీదకి వెళ్లి మధు వచ్చాడేమో చూద్దామని వుంది. అందుకని తలవంచుకుని గబగబ నాలుగడుగులు ముందుకు నడిచింది. 'మాధవీ —నేను యిందాక మాట్లాడుతోంటే వెళ్లిపోయావు.' అన్నాడు రాజారావు.

'వస్తా'అని మొహమాటం లేకుండా నడిచి అరుగుమీదకి వెళ్లింది. మధుగది మూసేవుంది. వీధంతా చీకటి. కొంచెం దూరంలోవున్న ఒకే దీపంకాంతి రోడ్డుమీద పారే నీళ్లమీద పడుతోంది. చేయి చాచి చూసింది. చాలా సన్న తుంపర పడుతోంది. ఏమైనాడో అతను? భోజనానికి వెళ్లాడేమో?

(ఇంకా వుంది)



వారఫలం

17-4-1970 శుక్రవారం మొదలు 23-4-1970 గురువారం వరకు

మేషం : వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. పోటివారితో మాట పట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృషభం : ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులవుగా నెరవేరతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వృత్తిలో పోటివారితో పోటీ పెరుగుతుంది.

స్త్రీలకు—బంధువులకు సహాయం చేస్తారు. దైవకార్యాలు నెరవేరతాయి.

మిథునం: వృత్తిలో పోటి వారితో యేర్పడిన పోటీ తగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. పోటివారిలో గౌరవం లభిస్తుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ ం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కర్కాటకం: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. పుణ్య కార్యాలు చేస్తారు.

సింహం : వ్యాపారంలో ఆదాయం బాగాఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. నూతన వ్యవహారాలు లాభించగలవు. నూతన విషయాలను తెలుసుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

కన్య : కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమకు గురి కాగలరు. అధికవ్యయం జరుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాల్లో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

తుల : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాలో ఖ్యాతి లభిస్తుంది. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంల్లో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను తిరిగి అనుకూలత యేర్పడుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృశ్చికం : వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సు కొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాల్లో వ్యతిరేకత యేర్పడుతుంది.

స్త్రీలకు— బంధువులకు సహాయం చేస్తారు. అధికవ్యయం జరుగుతుంది.

ధనుస్సు : వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులవుగా నెరవేరతాయి. సాహసముతోకూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభకార్యాలవిషయంలో అభివృద్ధిని సాధించగలరు.

మకరం : సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారంమధ్యలో అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం : ప్రయత్నించిన ప్రతి పనీ సులవుగా నెరవేరుతుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. ప్రయాణాల్లో ప్రయాసకు గురికాగలరు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. పోటివారిలో గౌరవం లభిస్తుంది.

మీనం : వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

—మహేష్

నేనెందుకు బ్రతికాను

నాగభైరవ కోటేశ్వరరావు



శ్రీ పర్వతముపైన చిందిన నాగార్జునుని బోధామృతము కలిపి కృష్ణవేణి తరంగాలు సందడించే చోటు—

నిర్మలమైన తన నీటిలో రారాజు నన్నయల ప్రతిబింబాలు పడినాయని గలగలలతో గోదావరి నవ్వుకునే చోటు—

కాకతీయుల ఘనతను, గణపతి రుద్రమల కథలను వినిపించడానికి తెలగాణ లలిత వీణ మీటుకొనే చోటు—

అమరావతి శిల్పాలు, త్యాగయ్యగానము ఉరుగు పొరుగు వారికి నోరూరించిన చోటు—

చాపకూటితో సమతా సిద్ధాంతాన్ని పల్నాటి బ్రహ్మన్న పదిమందికి పంచిన చోటు—

తను కాలి వెలుగునిచ్చే దీపంలాగా సాహితీ సంఘ సంస్కారాల కోసమై యుగకర్త వీరేశుడు జీవితాన్ని వెచ్చించిన చోటు—

పంకంలో పద్మంలాగా, సంకుచిత జగంలో జన్మించి; తన తావిని తోటివారికి పంచిపెట్టిన విశ్వదాత జన్మించిన చోటు—

దేశ దాస్యచ్ఛేదనం కోసం ఆంధ్రకేసరులు రొమ్మొడ్డి నిల్చిన చోటు—

ఇది నా ఆంధ్ర దేశం. ఇలపైని స్వర్గం. పాడిపంటల సౌభాగ్యానికి దుర్గం చాలులో రతనాలు మొలిపించే కాపులకు కాపురం.

పాత సిద్ధాంతాలు పరిమళించిన చోటు — కొత్తకు నివాళులను ఇచ్చే తావు—ప్రపంచంలో ఏ ప్రాంతానికి ఆపద వచ్చినా జాలిగుండెలతో ఆదుకొనే దయాంతరంగ.

వంగరాష్ట్రం ఒకనాడు కరవున బడితే వరియన్నం పంపించింది నా దేశం —ఉత్తర రాష్ట్రాలు ఆహారానికి కటకటలాడితే వరియన్నాన్ని వడ్డించిన అన్నపూర్ణ నా దేశం—తనకెంత బాధ కలిగినా సహిస్తుంది గాని, పరివారి బాధలు సహించలేదు నా తల్లి.

రాయలసీమను కరవు రాకాసి కాటు వేస్తే, గోదావరి అలలు కొంప ముంచేస్తే, సహించింది — ఓర్చింది — సహనాన్ని నేర్పింది,

అలాంటి ఆంధ్ర భాగాణంలో మా గ్రామం ఒకటి. చూడ్డానికి చిన్నదైనా మహనీయులకు ఆవాసం. ఒకనాటి మహాకవి

విర్రాపెగడ ఈ ప్రాంతంలోనే తిరిగాడు. పశు సంపదకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రాంతమిది.

ఒకవైపు గుండ్లకమ్మానది కోమలమైన నీటితో ప్రవహిస్తుంటే, యింకోవైపు ఊరచెరువు నెలకొనివుంటే మా వూరు మధ్యలో సుందరంగా వుండేది. తూర్పున కరణాల తోపులో మామిడి చెట్లు, పడమర రామభజన మందిరమూ మరీ అందాన్ని అమర్చేవి.

మా వూరు భూదేవి మెడహారంలో మేటి రత్నంకాదు. ఆమె కాలిగోరూకూడా కాదు. మా గుండ్లకమ్మనది మందాకిని కానేకాదు. వేసవిలో ఎండిపోతుందిగదా! మా వూరి చెరువులో రాజహంసలు లేనేలేవు — అప్పుడప్పుడూ వచ్చే స్వాతికొంగలు తప్ప — మేడలను మిద్దెలను మా వూరు ఎరుగదు — కొన్ని పెంకుటిండ్లు, పూరిళ్లూ — యివే మా భవనాలు.

సూర్యోదయానికి ముందే పొలంపోయి సూర్యాస్తమయం తర్వాత యిళ్లకు చేరే హాలికులు శ్రమజీవులేగాని సోమరులుకారు. వరుసలతో తప్ప పేరులతో ఎవరూ పిలుచుకునేవాళ్లేరు రామసూచారి మా వూళ్లో పురోహితుడు. వర్ణాశ్రమధర్మాలు సముద్ధరించాలని వారి ఆశయం. సుబ్బిసెట్టేది మావూరే — అతడేగదా మావూరి కుబేరుడు. కాస్త ధరయెక్కువేగని, వారి కొట్లో మాకు లభించని వస్తువు వుండదు. ఇంతకన్నా చెప్పాల్సిన విశేషాలేమీలేవు ఒక్కసుబ్బయ్య తాతను మినహాయిస్తే — తాత ఎవరో ఎక్కడివాడో ఎవరికీ తెలీదు. రామభజనమందిరమే తాతకు నివాసస్థానం — చుట్టూచేరి చెవికోసుకొని వినేవాళ్లకు పురాణాలు చదివి చెప్పడం తాత పని — వారు పురాణాలకు వ్యాఖ్యానం చెప్పేప్పుడు, నైతిక పునరుద్ధరణే ప్రధానాశయంగాపెట్టుకొని జన్మించిన మహాపురుషుడా యితడని అనిపిస్తుంది నాకు — ఇంకా మా వూరికి నవనాగరికత వాసనలు తగులలేదు.

* * *

పగలంతా సూర్యభగవానుని కిరణాల స్పర్శతో పులకిస్తున్న భూదేవిని చూచాడు చీకటి చోరుడు. సూర్యుడు వెళ్లిపోయాక ఈసుతో ఆమెను కౌగిలించాడు. ఆకరాళ కౌగిలింతను జూచి, ఆకాశం జాలితో ఏడిస్తే మేఘాలు మేల్పడినాయి. ఆకాశమంతా మేఘాలే — ఉరుములతో కేకలు వేడుతున్నాయి. ఇంద్రదేవుడు తన జలద సైన్యాన్నంతటినీ ఒకసారి చూడాలని కోరికతో ఆజ్ఞాపించాడేమో మేఘాలన్నీ వరుసలు దీరాయి — ఫెళ ఫెళలు జూచి వెలుతురు భయపడి పారిపోయింది. పారిపోయిన వెలుతురుజూచి మేఘాలు నవ్వుతుంటే, ఆ నవ్వులే మెరపుల పువ్వులైనాయి. మెరపుకన్నెలు గడుసుగా గగనరంగంమీద నిలబడి, భయంకరంగా నాట్యం చేస్తుంటే, మొయిలు మృదంగం వాయిస్తుంది —

అటుయిటు ఎటుజూచినా కారుచీకటి — అటు యిటు ఎటుజూచినా గాలిహోరు —

ప్రేమికుడు ప్రియురాలి బుగ్గలనిమిరినట్టుగా మొదటగాలి మెల్లగాసాగి చరాచర జీవాళిని గారవించింది.

జూదరిభర్త నగలకోసం పెండ్లాన్ని వేధించే విధంగా, గాలిదేవుడు భూసతిని ఏడ్పించడం మొదలు పెట్టాడు.

తర్వాత రాక్షసుడొకడు విజృంభించి శత్రువులను మోదుతున్న రీతిగా, గాలి దేవుడు జీవకోటిని గంద్రగోళం చేయ సాగాడు.

గాలి మోదులకు చెట్లు గడగడా వడకాయి. గాలి మోదులకు పిట్టలు కంపమొందుతున్నాయి.

నడక పూర్తిగా చాతగాని పసివాని నడకలలాగా సాగిన చినుకులు, భీతితో పర్వెత్తు దొంగలలాగా పరుగెత్తడం మొదలెట్టాయి. ఆకాశం చిల్లులుపడిన రీతిగా కుంభవృష్టులు. పార్వతికి సగం దేహమిచ్చాడనే కోపంతో, గంగమ్మ శివుని జటాజూటం వదలి భూమికి తరలివచ్చిందేమో —

పరాకష్ఠను చెందిన పాపాన్ని జూచి, దేవుడీ శాపము పంపలేదుగదా! కారుమబ్బులు హోరుగాలులు పంపించి ప్రళయాన్ని సృష్టించ లేదుగదా? నిన్న మొన్నటిదాకా ఐక్యంగావుండి, ఈ నాడు విభజన కోరుకునే ఆంధ్రుల చర్యకు నిరసనగా ప్రకృతి ప్రకోపించ లేదుగదా!

కాకపోతే ఈ ఘోరమేమిటి? ఈ ప్రళయమెందుకు? ఈ భయద గర్జాఘనుని భీకరఘోష లెందుకు?

ఊయెల్లో నిదురపోయే అమాయకపు పసికందు మేల్కొని కేకవెట్టాడే! అమ్మ ఒడిలో ఆదమరచిన పసివాని గుండెలు దడదడ మన్నాయే! ఆవుదగ్గర లేగదూడ భయపుచూపు చూస్తుందేం? రావిచెట్టు మీద గూటిలో అనురాగవతి, తన పెంటి పిట్టమీద నునురెక్కగప్పిన పోతుపిట్టకు దిక్కు దోచదేం?

ఇది భూమిచేసిన పాపమా?
భువన శాసనుడి శాపమా?
ప్రకృతి వధూటికి కోపమా?
వీటన్నిటి ఏకపు రూపమా?

— ఏమో — ఏమైనప్పటికి క్షణ క్షణానికి గాలి హోరుహెచ్చింది. వాన జోరు రెచ్చింది. నిముషానికి ఒక చెట్టు కూలిపోతుంది. గూళ్లుకూలిన పక్షులగోడు వర్షం మింగుతోంది. మన్నూ మిన్నూ ఏకంజేస్తుంది వాన — కన్ను కన్నూ విడగొడుతుంది తిమిరం — అవని ఆకాశం అంధకారంతో నిండిపోయింది.

గాలిదయ్యం నాల్కజాపింది. నా కుటీరంలో వెలిగే ఆముదపు దీపాన్ని కాస్త ఆర్పివేసింది. పూరిగుడిసెలో అంధకారం. ఊళ్లో గాఢాంధకారం. నేలమీద సర్వాంధకారం. నింగి అంతా అంధకారం.

అంధకారం రాజ్యం చేస్తున్న గుడిసెలో నేను నా సంసారం — ముసలితండ్రి, వ్యాధితో మంచం బట్టిన తల్లి, నా యిల్లాలు, అశుభము శుభము ఎరుగని పసివారు — అందరి మనస్సులో భయం. అందరి మనసుల్లో అంధకారం.

అంధకారంలో ఒక్కణ్ణే లేచాను. 'అమ్మా, నాన్నా' అని పిలిచాను. అమాయకులైన నా పాపల్ని, అబలను దగ్గరకు చేర్చుకున్నాను —

'ఇది తప్పక తుఫానే — ప్రమాదం నెత్తికి ముంచుకువచ్చింది' అన్నాడు తండ్రి. అంతలో యింటిముందు రావిచెట్టు కూలిపోయింది. అదే మా నాన్న ఆరాటానికి జవాబుగా మారింది.

జబ్బు మూసినకన్ను తెరువకుండా పడివున్న అమ్మ అడిగింది — 'గాలివాన వచ్చిందా బాబూ' — విరిగిపడిన మా యింటిగోడ జవాబు చెప్పినట్లుయింది. బిడ్డలు నా ప్రక్కలో కరుచుకుపోయారు.

గ మ ని క

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥

నేనెందుకు బ్రతికాను

వారి గుండెల భయపు చప్పుడు వాద్యాలు నాకు స్పష్టంగా వినిపించాయి. అబల—నా యిల్లాలు నా నడుముకు వణుకుతూ తనచేతిని చుట్టింది. ఇంతలో మా కుటీరపు కప్పు చీలిపోయింది. నీరు ధారగా కారడం మొదలెట్టింది.

ఓ భగవాన్! ఈ భయంకర భయద క్షణాలు మాకుమాత్రమే వున్నాయా? మూడుకోట్లమంది నా తెలుగు సోదరులనుగూడా ముంచేస్తున్నాయా?

ఇంటిముందు కోష్టంలో దుక్కిటెద్దు అంభా అని అరచినాయ్. కోష్టం వంగినట్లు మెరుపులో చూచాము. ఆవు అరచింది. లేగదూడ అరపు ఆగిపోయింది, అయ్య ఆగలేకపోయాడు. పశువులకష్టాన్ని ఏర్పైతూ చూడలేడు. లేచి బయటకు పోయాడు.

'వద్దు నాన్నా! నువ్వాగు! నేను చూచి వస్తాను? — నా మాటల కంటె ముందుగా నాన్న వాకిలి దాటిపోయాడు. తండ్రి ముసురులోకి వెళ్ళాడు ఏం బాధపడుతున్నాడు — మూర్ఖుణ్ణి యిక్కడ వుండవచ్చునా? పసివారు భయంతో బిత్తరపోతున్నారు వారిని వీడిపోవచ్చునా జన్మనిచ్చిన తండ్రి ఒక దెసన—జన్మ పొందిన బిడ్డ లొకదెస—అటా—యిటా ఎటుసాగడం — అటు నుయ్యి — ఇటు గొయ్యి—దేనిలో దూకడం?
ఏమిటి చేయడం?

ఇంతలో కోష్టం పూర్తిగా నేలగూలిన శబ్దం వినిపించింది. ముసలి తండ్రికి ఏమి ఆపద గలిగిందో? లేచాను నాకు బ్రతుకునిచ్చిన తండ్రి—ఏమైనాడో చూడాలి. 'వద్దండీ' అంది భార్య. పిల్లలుగోడుగా ఏడ్చారు. ఇవేవి నాకు వినిపించలేదు. సాగి ఒక ఐదారు అడుగులు వేశానోలేదో, దభీమని యింటి దూలం కూలింది. ఒక్కపెట్టున పిల్లలేడ్చారు—రెక్కపట్టుకొని ఆడది బావురుమంది. దిక్కుతోచక నాలోనేను బిక్కుబిక్కుమని యేడ్చాను.

గొడ్లకోష్టం క్షణం క్రిందట కూలిపోయింది. జడిలోకి తండ్రిపోయాడు. నాకొంప నిలువునా కూలింది. ఒక్కపెట్టున బిడ్డలేడ్చారు. రెక్కపట్టుకొని నాభార్య యేడ్చింది—దిక్కుతోచని స్థితిలో నేను బిక్కుబిక్కున యేడ్చాను.

'అమ్మా! ఎక్కడున్నావమ్మా!'—జవాబులేదు. అంతచీకటిలో అమ్మకోసం వెదికాను. అమ్మ యిదిగో ఈ మంచంలోనే వుంది. ఆమె ప్రాణం మాత్రం పోయింది. నన్నుగూర్చి ఆలోచనలు సలిపే వెన్నమనసున్న తలమీద నాకుటీరంలో దూలం మొరిగింది. నాకు గోరుముద్దలు పెట్టిన అమ్మ చేతివ్రేళ్ళమీద పెద్ద వాసము విరిగిపడింది. నాకు జోలపాడుతూ, పండించిన అమ్మ గుండెలమీద పెద్దగోడ బండలు పడ్డాయి. 'అమ్మా! అమ్మా! పలుకవా! నీ రాముణ్ణి! నేను పిలుస్తున్నానమ్మా! ఒకసారి చూడవమ్మా!'

ఫెళఫెళార్భటి మించింది. ధనధనారావాలు హెచ్చాయి. చుట్టూ గోడలు కూలే శబ్దము. ఎటువిన్నా భయంకర శబ్దము. చెదిరి పడుగుండెలు చిక్కబరుచుకున్నాను. బెదిరిపోయే మనసును పదిలపరచుకున్నాను.

ఇంతలో మోకాలి బంటిగా నీరువచ్చి చేరింది. అంతకంతకు మొలబంటివరకు వచ్చి పారింది. కన్నతల్లికి మనసులో కట్టకడపటి వీడ్కోలు చెప్పుకున్నాను. వానలో బయటికిపోయిన తండ్రిని లేనివానిగా జమకట్టుకున్నాను. ముద్దుకూతురు శారదను భుజంమీద ఎక్కించుకొన్నాను. చంటివానిని చంకలో యిరికించుకొన్నాను. ఈ యింటికీ నాకూ యిక రుణం తీరింది. నాకేదో మొండిధైర్యం సమకూరింది. పుట్టిపెరిగి పెద్దవాడినైన యింటిని వదలి, జల్లులో, జడిలో వెల్లువలో, పిల్లలతో, యిల్లాలితో వెలుపలికి వచ్చాను. వెల్లువలో, పిల్లలతో, యిల్లాలితో వెలువలికి వచ్చాను. వెల్లువల వీధిలో ప్రవేశించాను. దిక్కుతోచని కాళరాత్రి దిక్కులేని దీనులం క్రింద ప్రవాహంపైన వర్షం హృదయాల్లో నైరాశ్యం—పైకి మొండిధైర్యం.

ప్రాణరక్షణాధ్యేయం ముందు భయాలు నశించినాయ్—బాధలు లయించినాయ్—కోష్టంలో ఎద్దు, ఎడ్లకోసం

తండ్రి నీటగలసి పోయారు. నట్టింటిలో కన్నతల్లిపుట్టి మునిగింది. భార్యతో, బిడ్డలతో, రాతి హృదయంతో బయట బడ్డాను. ఏగమ్యం చేరబోతున్నానో! ఏ భవిష్యం ఎదురౌతుందో!

ఊళ్లో వాళ్లంతా ఏమైనారో? గుండ్లకమ్మ పొంగులే కొంప ముంచే శాయా? ఊరచెరువు నీరు ప్రజలపేరు మాపివేసిందా? ఆంధ్రదేశ మంతటికీ సాంద్ర వర్షాలుండేనా? తెలుగులంత నావలెనే దీనదశను పొందేరా? దేవా! దీనులైన నాతెలుగు ప్రజల్ని కాపాడు తండ్రీ!

ఇదేమిటి? ఈ వరదకు యింతనీరు ఎలా వచ్చింది? ఇది జలప్రళయమా? ఇల నాశమా? సమరుక్కుటల్లో శాంతి కూలిపోయినట్లు వరద వుధృతంలో నేను పడ్డాను. శాంతివెంట కూలిపోయే సత్యం లాగా నా యిల్లాలు నన్ను అనుసరించింది. చెట్టు పడటంతోనే చెదిరిపోయే పిట్టల్లాగా, పడిపోవడంలో మా బిడ్డలు విడిపోయారు. ఎలాగో భార్యా నేనూ లేచి నిలబడ్డాం—

'ఏమండీ బాబు'

'..........'

'ఏమండీ పాప'—ఆమె కంఠం వణికింది.

'.........'— నా శరీరమే వణికింది.


ఈ చీకట్లో వాళ్ళకోసం ఎక్కడని వెదకేది? ఈ వరదలో వాళ్లకోసం ఎటువేపు చూచేది? 'అమ్మా! గంగా! ఉన్న యిద్దరు బిడ్డల్ని ఒక్కసారే కబళించావా తల్లీ! ఇంకా విరియనిపువ్వులు— అమాయకమైన గువ్వలు—వీళ్లని మాకు వేరు చేయడం యిదేమిన్యాయం దేవా? కనుల దీపాలైన కనుగందులు దూరమయారు. ఇంకా బ్రదకడ మెందుకు? ఆశకు నిలయాలై, అనురాగల పూలు నా పసివారు, గంగలో కలసిపోయిన పిదప యింకా బ్రతకడం ఎందుకు? ఈ ప్రయాణం ఎందుకు?

బ్రతుకునిచ్చిన తల్లిదండ్రులు పోయారు—పసివారు గతించారు—నా పశువులు నాశనమైనాయి. ఇంకా జీవితం ఏందుకు? ఇంతలో మెరుపు — ఆమె ముఖంలో దైన్యం—అపును ఆమె దీనపు చూపుల్లో కరిగింది నామనస్సు—'నీకోసమైనా బ్రతుకుతాను—ఎంత బాధనైనా భరిస్తాను—' ఎంతకష్టమైనా మనకు ఎడబాటు లేదు—ఏకంగా మరణిద్దాం.' —అబలకు అభయమిస్తూ, గమ్యమెరుగని గమనం సాగించాము.

* * *

తెల్లవారింది. లోకమంతా వెల్లువలతో తెల్లవారింది, భూమి అంతా జలసముద్రమే. శవాలమయమే జలమంతా. తనబిడ్డల విషమస్థితికి ధరణి తల్లి యేడిస్తే కన్నీరు కాలువలు గట్టింది. మున్నీరుగా మారింది. కంటి చూపుమేర జలమే. సముద్రంలో తరంగాలలాగా జలములో శవాలు. ఎక్కడజూచినా శవాలు— మనుషులు, గేదెలు, గొర్రెలు, మహిషాలు — ఎద్దులు — ఆవులు—కుక్కలు — పందులు—అంతా మృత్యువు చిందులు.

ముసలివాళ్లు, పడుచువాళ్లు, పసివాళ్లు మృత్యుదేవి కోరలలో చిక్కి నూరేండ్లు పూర్తి చేసుకున్నారు. ఇక్కడ తారతమ్యంలేదు. ధనగర్వంలేదు జీవు మంటిమీద జలం నిండింది. ఎటుజూచినా జలమే. మింటినుంచి జలం కారుతుంది. అంతా సమానమనే సిద్ధాంతమే వుంది. కోటీశ్వరుని శవము ప్రక్క 'కుచేలుని'



నేనెందుకు బ్రతికాను

శవం — బ్రాహ్మణుని శవం చెంతగా హరిజనుని శవం — మేడల్లో నివసించే వాళ్ళు, గుడిసెల్లో వసించేవాళ్ళు కూడి మహా ప్రస్థానం చేస్తున్నారు. జాతివైర మిక్కడలేదు. మార్జాలము మూషికమూ రెండింటి శవాలు ప్రయాణం కలిసే చేస్తున్నాయి పాముపడగ నీడల్లో కప్ప ప్రయాణం చేస్తుంది. స్వార్థాలు స్పర్ధలు ఈర్ష్యలు అసూయలులేవు—ప్రాణభీతి, మానవతాగీతి మాత్రమే వున్నాయి.

మేమల్లాగే సాగుతున్నాము. ఆమె కరము నా భుజంమీద, నాచేయి ఆమె నడుముచుట్టూ—శవాలకు మధ్యగా జగమంతా మధ్యగా అలానే — అలానే—శవాల సరస్సులో జలవిహారం చేశాము—

పెండ్లి పీటలమీది నుంచి పెను తుఫానుకు చిక్కి బ్రహ్మముడి విడిపోని లేబ్రాయపు దంపతులు, పుట్టిన బిడ్డకు స్తన్యమివ్వ కన్నుమూసిన బాలెంత, స్నిగ్ధసుందరమైన ఎలజవ్వని శవం——రామాచారి శవంతో గదిసికొని పోయే మాదిగ శవం—గడ్డితిని బంగారం తిని గరిక పోచకూడా మోసుకపోలేని బంగారుసెట్టి శవం—వోట్లకోసం పదవి కోసం తపించిన రాజకీయ నాయకుని శవం—పక్షుల శవాలు, పశువుల కళేబరాలు— అంతా మృత్యుగుహ — అంతా మిత్తికిస్వాహా — సరిహద్దులుకొలబద్దలు లేవు అసమానత, అంతస్తులులేవు—

అదిగో నా తండ్రి శవం—పశువుల కోసం ప్రాణత్యాగం చేసిన మేటిరైతు శవం—ఆవెనక మూగజీవాలు — మరణంలో గూడా అవి యజమానిని విడువలేదు—'నాన్నా! కొడుకు కళ్ళముందు నా వెళ్ళ వలబోయే నిన్నుచూస్తూ ఏమీ చేయలేని అసమర్థుడిని నన్ను క్షమించు.'

తన మందులతో ఎందరికో ప్రాణ దానంచేసిన వైద్యుడు ప్రాణాలు కోల్పోయాడు —విద్యార్థుల మనస్సుల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగించిన శర్మ మాస్టారు చీకటిదారుల్లో ప్రయాణం — అంతిమ ప్రయాణం — చేస్తున్నాడు — ఇన్నా— అన్నా! ఎన్నో హృదయ విదారకదృశ్యాలు— ఎదలు పగిలించే దృశ్యాలు—వ్యథలు రగిలించే దృశ్యాలు—!

భూమిమీద పుట్టడంతోనే మరణించడం ఖాయమే— కాని ఈ విధంగా కడతేరిపోవడమా? ఒకరేవులో యిన్ని కుత్తుకలు తెగడమా! మరణించిన ఈమంద భాగ్యులతో ఎన్నెన్ని ఆశలు ఆశయాలు కోర్కెలు ప్రేమలు గంగలో కలిశాయో! కళలు విద్యలు ఎన్ని గంగలో కలిశాయో—

నేను, ఆమె, ఒకరికొకరం అభయమిచ్చుకుంటూ ఆశవాల సాగరంలో సాగిపోయాము. మాలాగే ప్రాణంకోసం అక్కడక్కడా మనుజులు —పశువులు—మా అప్పుల్లాగా ప్రాణాలుపోయిన శవాలు అన్నిచోట్ల—

ఎలాగోజ మేమొక చెట్టుమొదటికి చేరుకున్నాం—గొంతుబంటి నీటిలో అది మాకు కొంత రక్షణ యిచ్చింది.

అక్కడే కొన్ని గంటలు గడిపాము. అక్కడే వెలుతురు మాసింది. చీకటి వ్యాపించింది. నేను చెట్టుఎక్కాను. నా యిల్లాలు చేతులందిస్తే మెల్లగా చెట్టుపైకి చేర్చాను. మేమేకాదు ఆ చెట్టు కొన్ని పక్షులకు పాములకు ఆశ్రయమిచ్చింది. ఆ ప్రాణభీతిలో జాతి వైరానికి తావేదీ?

నిశీథంలో, విషాదంతో, భయంతో, ప్రాణభీతితో అలాగే గడిపాము— అల్లాగే తెల్లవార్చాము. తెల్లవారగనే వర్షపు హోరు కాస్తంత తగ్గింది. గాలి తీవ్రంగా సాగింది.

ఆడుగో! అల్లంతదూరంలో సుబ్బయ్య తాత! మా వూళ్ళో పురాణం చెప్పి, నైతిక పునరుద్ధరణ కోసం నడుంకట్టిన తాత! మానవతా భ్రాత! భగవాన్! అలాటి సజ్జనులనైనా రక్షింపగూడదూ! అరె! తాత ప్రాణ రక్షణకోసం కొట్టుమిట్టాడుతున్నాడు. అలాటివాణ్ణి రక్షించడం కంటె జీవితంలో మంచి పని వుండదు. నాలో మానవత చిందులు త్రొక్కింది, 'నుశీ యిక్కడేవుండు — తాతను రక్షించు కొస్తాను —చెట్టుమీంచి నీళ్ళలోకి దూకాను. ఈతనేర్చిన ఫలితం నేడుగదా పొందేను? తాతకోసం, తాత దిశగా ఈదాను — ఈదాను— ఎంత దూరమో —నాలుగు ఫర్లాంగులు కావచ్చు ప్రవాహం వాలులో అనుకూలమైంది.

తాతను చేరుకునేప్పటికి వారి ప్రాణాలు లోకపు ఎల్లలు దాటిపోయాయి. నా ప్రయత్నం బూడిదలో కలిసిపోయింది. నా త్యాగం నిరర్థకమైంది. నా కృషి ఫలించలేదు—తాత దాటిపోయాడు. నన్ను చూచాడు. 'బాబూ' అని కేకవేస్తూనే పోయాడు.

పోనీ! వానికోసం అశ్రువులు రాల్చే సమయంలేదు. సుశీల ఎలావుందో—తిరుగు ప్రయాణం చేశాను. వరద ఎదురు తన్నింది—గాలి ప్రతికూలమయింది. ఎలా నేనుపోవాలో తెలీలేదు. శక్తిని కూడ గట్టుకున్నాను. ప్రాణంపోయినా సుశీని చూడా లనుకున్నాను. ఎంత ప్రయత్నించానో చెప్పలేను—ఎలా ఈదానో వ్రాయలేను—ఎన్నిగంటలు పట్టిందో నుడువలేను—చేరాను — చెట్టును చేరాను. ఏదీ మా కాశ్రయమిచ్చిన వృక్షం—విరిగి పడింది—నా జీవితమే విరిగింది. చెట్టు కూలడంతోనే చెలియ కూలివుంటుంది. నా జీవితమే కూలింది.

అంతటి విలయంలో జంటగా పయనించిన సుశీల నన్ను ఏకాకినిచేసింది. అంతటి విపత్తులో ఆలంబనమైన వనిత గంగలో కలిసింది. ఎక్కడ నీకోసం వెదకగలను? ఎక్కడికి నీకోసం ఎదురుగ రాగలను. ఎన్నాళ్లో నన్ను పన్నీటిలో తేల్చి కన్నీటి కాల్వలో కలసిపోయావా? చెలీ! నీ మంజీర క్రేంకారాలు నా ఎడదలో నవరస తరంగాలే! నీ నీలవేణిలోని మల్లియలమాల నా మనస్సుకు మలయజమే! నీ నయనాంచనాల్లో వెన్నెలవాక నాకు చీకటిమూక పోకార్చే యినరేఖయే — నీ పరిష్వంగ సుఖంనాకు స్వర్గమే — నీవు నా భావాంబునిధిలో తరంగనివి — నా మానస సరోవరంలో మరాళానివి కమనీయభావాల కపురపు హారతివి — ఏ వ్వరో పుణ్యవశానో నా పంచలో చేరావు— నాలోని రసరాజ్య డోలికా వీచికవు—ఒకసారి నీమోము చూపించవా? కన్నెత్తి నన్ను చూడవా? నోరార పిలువవా? నా పిలుపులందుకోవా?

లోకంలో కోట్లకొలది నిర్భాగ్యులుండవచ్చు. నా వంటి దురదృష్ట జీవిలేడు. కన్నవారు కన్నుమూస్తే, వసివారు 'మరణిస్తే', భార్య విడిచిపోతే, స్వేచ్ఛకి ఆధారమైన ఎడ్లు తలిస్తే పొలాల్ని జలాల సముద్రాలైతే—నేనెందుకు బ్రతికాను? ఎంతటి నిర్భాగ్యుడను.

* * *

నేనెందుకు బ్రతికానో చెప్పనా? నేను జూచిన నిజపు మూటలను విప్పనా? కొన వూర్పుతో బ్రతుకున్న ఒక స్త్రీ కంఠంలోని బంగారు సొమ్ములను లాక్కుపోయిన మనిషి గుండెల్లోని దానవత్వాన్ని చూడడానికి—

కట్టుకున్న మగాడు గంగలో కలిస్తే అప్పులు బంధువులు ఆపదకు గురియైతే, భీకరహరిణేక్షణయై బెదిరిపోయిన మన మ్యాతో మసలే ఒక చిన్నదాన్ని బలాత్కరించి కామదాహము తీర్చుకొన్న ఘనుల్ని చూట్టానికి బ్రతికాను—

వరదలో కొంపకూలిన వారి అస్తులను పరామర్శ చాటున పరిగ్రహించిన మనుజశ్రేష్ఠులను చూడడానికి,

వరద బాధితులకై వందలు వేలు జమచేసి, ఇనుప పెట్టెల జేర్చి, కరుణామయుల్లాగా మొసలికన్నీరు గార్చే మహానుభావుల్ని చూడడానికి,

ఆకాశం నుండి ఒక విమానం భోజ్యమందిస్తే, దానికోసం మనుషులు కుక్కలు కాట్లాడుకొంటుంటే, వాళ్లను తరిమేసి పావులా కొక పొట్లమమ్మిన

నేనెందుకు బ్రతికాను

…మున్నావేతు'లను చూట్టానికి బ్రతికాను—

పదుగురకు పంచడానికి ప్రభుత్వం పంపించిన సాయం తన పంచలో పంచి మనీపర్సు నింపించిన బాపతులను వీక్షించడానికి, మనిషిలోని ఆర్తిని చూచి ధర పెంచి లాభమార్జించే వ్యాపారులను చూట్టానికి బ్రతికాను—

అందుకేగదు — ఇంకెందుకు బ్రతికానో చెప్తాను.

మూడురోజుల నుండి ముసిరిన జడిలో చిక్కి, క్షుద్బాధతో కడుపు మండిపోతుంటే, తనకు లభించిన కొంచెము కబళాన్ని, తనకంటె దీనుడైన వానికి పెట్టి తృప్తి పడ్డ ముసలివాని కన్నులలో కాంతుల్ని చూడడానికి బ్రతికాను. నా బ్రతుకు సఫలమైందనుకున్నాను.

వానలో గాలిలో తమ ప్రాణమర్పించి పాటివారిని రక్షించే త్యాగులున్నారని తెలిసికోడానికి, "

తమకున్న యింతలో ఒక కొంత ఆర్తులకు అందించే భవ్యులను కనడానికి,


ఈతి బాధకు గురైన ఏయీ ప్రాంతాల్లో సేవకై ధనాన్ని కాలాన్ని వెచ్చించిన బహుకొద్ది మంది అధికార అనధికార ప్రముఖులను చూడడానికి—

కళాసేవలో ప్రజాసేవను జోడించి, మా కష్టాలు బాపడానికి కళను వినియోగించిన కళాకారులను చూడడానికి—

●

రంగుల రాట్నం

బీవరు (BEAVER)



జమ్మికోనేటిరావు

"బీవరులాగా శ్రమించడం" అని ఇంగ్లీషు వాళ్లు తరుచు అంటూ ఉంటారు. బీవరులాగా తెలివిగా, శ్రమపడి ఫలితాన్ని సాధించే జంతువు మరొకటి లేదు. బహుశా మానవుడిని ఆవిధంగా పోలుతాయి.

బీవరు అనేది నీటిలో నివసించే స్తన్యజీవి. ఉడతలకి, కుందేళ్లకి దగ్గిర బంధువు. ఆహారంకోసం, తగిన వసతికోసం శత్రువుల నుంచి రక్షణకోసం, ఇది పడే శ్రమ జంతుకోటిలో అద్వితీయం. నదికి ఆనకట్ట కట్టి సరస్సుగా రూపొందించి, ఆ సరస్సుమధ్య కట్టెలతో, పుల్లలతో ఒక ఆశ్రయం నిర్మించుకొని నీటి అడుగున భూమిలోనుంచి దానిలోకి మార్గం ఏర్పరుచుకొని శత్రువుల నించి తనను తన సంతానాన్ని కాపాడుకోడానికి దీని ప్రయత్నం మొదటినించి కొద్దిగా చెప్పుకొందాం.

నది మధ్యలో ఆశ్రయ స్థలాన్ని—నీటిమట్టానికి 4, 5 అడుగుల లోతున ఉండేట్టు ఎంచుకొంటుంది. ప్రవాహానికి దిగువన ఒడ్డున ఉండే పెద్ద, చిన్న చెట్లను మొదలు కొరికి, నేలకు ఒరిగేట్టు చేస్తుంది. మహా వృక్షాలు కూడా దీని శ్రమకు పడిపోతాయి. అవి నీటివైపుకే పడిపోతాయికాని నేలవైపుకు కాదు. బహుశా చెట్లు ఆ వైపుకి బరువుగా ఉండడంవల్లనే [దానికి కారణం ఉంది] ఇది సాధ్యం అవుతుంది. కాని ఆవిధంగానే పడాలని బీవరు నిర్ణయించలేదు. అడ్డంగా పడిన మహావృక్షం, ఆనకట్ట అవుతుంది. ఆ తరవాత కొమ్మలని త్రుంచి కుప్పలు కుప్పలుగా అడ్డం వేస్తుంది. ఈ విధంగా 2 నుంచి 15 అడుగుల ఎత్తు వరకు ఆనకట్ట పెరుగుతుంది. నది నిడివిని బట్టి ఇది కొన్ని వందల అడుగుల వరకు నదికి అడ్డంగా వ్యాపిస్తుంది. ఇది తిన్నగా కాని, విల్లు ఆకారంలో వంగి కాని, S ఆకారంలో కాని ఉంటుంది. అనేక టన్నుల కలప చేరవేసి ఒక జలాశ్రయాన్ని ఏర్పరుస్తుంది.

జలాశ్రయానికి మధ్య, తన ఆశ్రయ స్థలాన్ని ముందే ఎంచుకొంటుంది. కదా నీటి అడుగునించి దానిలోకి సొరంగం తవ్వుకొంటుంది. దానిపైన కట్టె పుల్లలు వేసి గుట్టగా వేస్తుంది. లోపల నీటిమట్టానికి పైన గూడు, దానిలోకి నీటిలోంచి సొరంగం ఏర్పడతాయి. కట్టెల మధ్య మటితో తాపీ పని చేస్తుంది ఇది వర్షాకాలం తరవాతే చేసి, ఎండడానికి అవకాశమిస్తుంది లేకపోతే వర్షం తాకిడికి కరిగి పోతుందని దానికి తెలుసు ఈ గూడు జలాశ్రయానికి మధ్య, పైకి కనబడుతూ ఉంటుంది. గాలి చొరడానికి ఈ గూడు మధ్య ఒకరంధ్రం ఏదులుకొంటుంది.

బీవరు ఏర్పాటు చేసుకొన్న జలాశ్రయం కొన్ని ఎకరాలు ఉంటుంది. అప్పుడప్పుడు తన జలాశయంలో ఈదుకొనిపోయి మొక్కలు, కొమ్మలు తెచ్చి గూటిలో తింటాయి. పిల్లలకు నీటి తాకిడి లేకుండా ఎత్తైన ప్రదేశంలో గదులు, అరలు నిర్మిస్తాయి. ఇలాటి ఆశ్రయం ఏడాదికి ఏడాది పెరుగుతూ ఉంటుంది నిత్యం దానికి కావాలసిన మరమ్మత్తులు చేసుకొంటూ ఉంటాయి. నీటి అడుగు నేలలో కూడా వందలాది మీటర్ల పొడవు మార్గాలు ఏర్పరచుకొంటాయి.

బీవరు దంతాలు పని చేసిన కొద్దీ అరిగిపోవు. అంతకంతకూ వాడి అవుతూ ఉంటాయి. కాలివేళ్లు ఈదడానికి వీలుగా ఉంటాయి. తోక ఈదడానికి శత్రువుల ఉనికిని గ్రహించి ఇతరసభ్యులకు తెలపడానికి ఉపయోగపడుతుంది.

బీవర్లు సాధారణంగా జీవితమంతా ఒకే జతగా ఏకపత్నీ[పతి] వ్రతం—జరుపుతాయి. సంతానం ఎదిగి యుక్త వయస్సుకు రాగానే తన కొడుకులను కూడా మగ బీవరు ఉండనీయదు. అవి బయటకుపోయి తమతమ జతను ఎన్నుకొని వేరేఆశ్రయం నిర్మించుకోవలసిందే!



"తాళిబొట్టు"లో కృష్ణ, విజయలలిత, సూర్యకాంతం

<u>చిత్రసమీక్షలు:</u>

తాళిబొట్టు

తాళిబొట్టు ప్రాముఖ్యతకన్నా, అక్కా చెల్లెళ్ల అనుబంధానికి ఎక్కువ విలువ ఇచ్చే జయలక్ష్మీ ఆర్ట్సు వారి 'తాళిబొట్టు'లో అన్నిటికంటె చిత్రీకరణకి ఎక్కువ ప్రశంసలు లభిస్తాయి.

మాధవరావు దర్శకత్వంలో సన్నివేశాలు హృద్యంగమంగాను కథ పట్టుగాను నడిచింది. కథని రంజింప చెయ్యడానికి దర్శకుడు పడిన శ్రమ అడుగడుగునా కనిపిస్తుంది. కాని, కథ మరికొంచెం వేగాన్ని పుంజుకునే ప్రయత్నం చేసివుంటే చిత్రం ఇంకా బాగా రక్తి కట్టి వుండేది.

చెల్లెలి జీవితాన్ని సుఖమయం చెయ్యాలని అక్క కోరి కష్టాలు తెచ్చుకోవడమే ఈ చిత్రం కథావస్తువు. అయితే— అక్కా —చెల్లెళ్లు ఇద్దరు పాత్రలకీ అంతంలో సానుభూతి లభిస్తుంది. ఇదొక ప్రత్యేకతే ! అంతా చూశాక ఆ అక్కా చెల్లెళ్లిద్దరు ఒకే తల్లి పిల్లలయితే పాత్రలకి మరింత బలం వచ్చేది కదా అనిపించకపోదు!

ఇంతవరకు విజయలలిత ధరించిన పాత్రలు వేరు. ఇందులో పాత్ర వేరు. చెల్లెలు పాత్రకి ప్రాణం పోస్తూ విజయలలిత ప్రతిభతో కథానాయికల వరసలో చేరుకున్నది. ఆమె నటనని ప్రేక్షకులు సాదరంగానే స్వీకరిస్తారని ఆశించవచ్చు. కథానాయకుడు కాకపోయినా, మంచి ప్రజ్ఞ కనబరచాడు కృష్ణంరాజు. ముఖ్య పాత్రల్లో కృష్ణ, విజయనిర్మల, ప్రేక్షకుల సానుభూతిని బాగా చూరగొంటారు. ఇదే చిత్ర విజయానికి తోడ్పడుతుంది కూడా. రాజ్‌బాబు అందించిన హాస్యం చాలా ఉల్లాసంగాను ఉత్సాహంగాను వుండి చిత్రం ఆద్యంతమూ రసభరితం చేసింది. అతని జంటగా రమాప్రభ చక్కగా నటించింది. సూర్యకాంతం, నాగయ్య, బాలయ్య, పెరుమాళ్లు మొదలైనవారు ఇతర ముఖ్య పాత్రలని యథాశక్తి పోషించారు.

జుగుప్సాకరమైన సన్నివేశాలకి ఎక్కువ తావియ్యకుండా — నీట్‌గా (జ్యోతిలక్ష్మి వున్నప్పటికీ) ఎలాంటి సంకోచమూ లేకుండా సకుటుంబ పరివారంగా చూడ తగ్గ చిత్రంగా రూపొందించిన నిర్మాతల అభిరుచిని అభినందించితీరాలి.

ప్రముఖంగా చెప్పతగిన సంగీతాన్ని అందించారు మహదేవన్. ఈ చిత్రం పాటల ద్వారా మహదేవన్ మరో మెట్టు పైకెక్కారనే చెప్పాలి.

చిత్రానికి జీవంపోసిన సంభాషణలకి ఆత్రేయ బహుధా ప్రశంసార్హులు. ఎం.కె. రాజా ఫోటోగ్రఫీలో చిత్రం కొత్త సొంపులు కూర్చుకున్నది.

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం బాధ్యతల్ని గురుతరిగ నిర్వహించిన టి. మాధవరావు కృషి నిలుస్తుంది.

ఉత్తమాభిరుచి, కళాతృష్ణ వున్న నిర్మాత కె. వెంకటరామరాజు గారినుంచి మరిన్ని మంచి చిత్రాలను ఆశించవచ్చు! ఈ చిత్రం పూర్ణావారి ద్వారా విడుదలైంది. ●

అమ్మకోసం

త్యాగానికి మరో పేరు తల్లి. అంతటి నిష్కల్మషమైన, నిస్వార్థమైన ప్రేమ మరెవరినుంచీ లభించదు. అంజలీదేవి సమర్పించిన చిన్ని బ్రదర్స్‌వారి 'అమ్మకోసం' ఈ మాతృత్వంలోని మహత్తర శక్తిని మనసుల్లో నాటించింది.

ఇలాంటి పాత్రల్ని పోషించడంలో అంజలీదేవిది అందెవేసిన చెయ్యి. తల్లి పాత్రలో అంజలీదేవి — అంజలీదేవిలో మాతృత్వమూ సమ్మిళితమై — ఆమె మమకారపుజల్లులని ప్రేక్షకులమీద కురిపించడం ఈ చిత్రానికి విశేషాకర్షణే!

అంజలీదేవి టాలెంటు అవధుల్ని పరిశీలించడం కోసమా? అన్నంత ప్రాధాన్యతతో తక్కిన పాత్రల్ని తలదన్నుతూ 'అమ్మ' పాత్ర ప్రకాశించింది. ఆ పాత్రలో

చిత్రసమీక్ష

అంజలీదేవి ఎంతో నిండుగా సహజంగా నటించి సెంటిమెంటు (అతి అయినా)ను కాపాడారు.

మరో ముఖ్యమైన పాత్రని గుమ్మడి పోషించారు. ఈ పాత్రలో కొత్తదనముంది. ఏ పాత్రనైనా సజీవం చెయ్యగల గుమ్మడి నటన చిత్రం స్థాయిని పెంచింది. అలావే నాగభూషణం పాత్ర కొంత రిలీఫ్ నివ్వగల్గింది. ముఖ్య పాత్రలో కృష్ణ నటన చూడతగ్గది. విజయనిర్మల మనోహరంగా నటించింది. చివరిలో కథని ఒక కొలిక్కి తీసుకురావడానికి రాజ్‌బాబు పాత్ర అవసరమైనప్పటికీ — స్టైటిల్ చిత్రంగనక ఆ పాత్రని పట్టించుకుని వుండరు. కొత్తమ్మాయి భానురేఖ ఇందులో కొత్తగా కనిపిస్తూంది! ఆమె జతగాడుగా కృష్ణంరాజు అవధులమేరకు చక్కగా నటించాడు.

ఇక, కథను గురించి చెప్పాల్సొస్తే 'అమ్మకోసం' రాసిన కథ గనక వున్నంతలోనే కొత్తదనాన్ని చూపించాలని తాపత్రయపడినట్టు కనిపిస్తుంది తప్పితే ఆశించినంత ఫలితం రాలేదేమో అనిపించకపోదు. ప్రేక్షకుడ్ని అయోమయం పాలుచేయకుండా దర్శకుడు శ్రద్ధ చూపి వుంటే చిత్రం ఇంకా ఎంతయినా రక్తి కట్టివుండేది!

మొత్తంమీద మంచిచిత్రమనిపించుకునే ఈ చిత్రానికి సంభాషణలు రాసిన ఆత్రేయ బాగా ప్రశంస అందుకుంటారు. ప్రత్యగాత్మ పర్యవేక్షణలో—కథ రాసిన బి. వి. ప్రసాద్ దర్శకత్వం నిర్వహించారు. ఆదినారాయణరావుగారి సంగీత సారథ్యంలో ఇంకా మంచి పాటలకోసం ప్రేక్షకులు ఎదురుచూడ్డంలో తప్పులేదేమో! వి. యస్. ఆర్. స్వామి కెమెరా నిర్వహించారు. 'అమ్మకోసం' నిర్మాత చిన్నారావ్. లక్ష్మీ ఫిలింస్ విడుదల.

—సితంజా

వరదబాధితుల సహాయ నిధికి విజయలలిత నృత్యం

గుమ్మడి పెద్ద పారిశ్రామిక వేత్త; ఆయన ఏకైక కుమార్తె విజయలలిత; భగవంతుడు విజయలలితకు అందచందాలనే గాక ఆటపాటలను కూడా ప్రసాదించాడు. ఆమె మనస్సు వెన్నలాటిది. అనాథలకు, నిరాశ్రయులకు సహాయపడడం ఆమె దినచర్యల్లో ఒకటి.

ఒకరోజు కొంతమంది గుమ్మడిగారింటికి వచ్చి 'వరద బాధితుల సహాయనిధి'కి ద్రవ్య సహాయాన్ని అర్థించారు; ఆయన ఒక చెక్కు ఇస్తూ, తన

సినిమా

కుమార్తె డ్యాన్సు ప్రోగ్రామునుకూడా పెట్టుకోమని సలహా ఇస్తారు. తండ్రి మాటను విజయలలిత కాదనలేక పోయింది. 'వరదబాధిత సహాయనిధి' సహాయార్థం డ్యాన్సు ప్రోగ్రాము నిచ్చింది.

సింతపూల రయిక తొడిగి
సింగారం సీరె గట్టి
సిగనిండ పూలు పెట్టి
సితరమయిన తిరునాళ్లకు
అమ్మనద్దంటే వెళ్లాను
మంగళగిరికి.

ఈ నృత్య సన్నివేశాన్ని డ్యాన్సు డైరెక్టరు కె. ఎస్. రెడ్డి చక్కగా చిత్రీకరించారు. విజయలలితకు తోడుగా సుశీల అనే అమ్మాయి అభినయించింది. ఈ డ్యాన్సు పాటను ఉషశ్రీ వ్రాయగా, అశ్వత్థామ అధ్వర్యంలో ఈశ్వరి ఆలాపించింది. ఈ ఘట్టం 'పసిడిమనసులు' చిత్రంలో కనిపిస్తుంది. ఈ చిత్రానికి సుబ్రహ్మణ్యం నిర్దేశకుడు; చిన్నపరెడ్డి నిర్మాత. నవయుగా పిక్చర్స్ ద్వారా విడుదలకానున్న ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను శోభన్‌బాబు, శారద, గుమ్మడి, విజయలలిత, పద్మాంజలి, రాజబాబు, మీనాకుమారి, మాలతి, పుష్పకుమారి. ఏడిద నాగేశ్వరరావులు పోషిస్తున్నారు.



“అగ్ని పరీక్ష”లో యల్. విజయలక్ష్మి

పాటతో ప్రసన్నుడైన ప్రియుడు

రాజశ్రీ కాంతారావులు అన్యోన్యంగా ప్రేమించుకున్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా పెండ్లి చేసుకోవా లనుకున్నారు. ప్రతి రోజూ యిద్దరూ కలిసేవాళ్లు; తియ్యటి కలలు కంటూ వూహా ప్రపంచంలో గాలిమేడలు కట్టేవాళ్లు. ఎప్పుడూ నవ్వుతూ కనిపించే కాంతారావు ఒకరోజున కోపంగా వున్నట్టు, రాజశ్రీ పసిగట్టింది. 'ఎందుకండీ అలా కోపంగా కన్పిస్తున్నారు; మీరలా వుంటే నేను సహించగలనా చెప్పండి' అంటూ కాంతారావును సముదాయ పర్చింది. కాంతారావు కోపం తగ్గలేదు. రాజశ్రీ వూరుకుందా? వూరుకుంటే ఎలా? ఏం చేసింది?

నను కాదని ముందుకు పోలేవు
నాకన్నులలోనే వున్నావు ఓ ప్రియా
కలికి అలిగిన అందం, అది
పులికి పడినా అందం

మగరాయుడానికి అలుకేలరా
ఓ నెలరాయుడా మబ్బు తెరలేలరా

అంటూ కాంతారావును ప్రసన్నుణ్ణి చేసుకుంది. ఈ విచిత్ర శృంగార సన్నివేశాన్ని జి. విశ్వనాథం 'ఖడ్గవీర'కు గాను చిత్రీకరించారు. శ్రీ చంద్ర సూర్యనారాయణ సమర్పించే 'ఖడ్గవీర'కు టి. వి. రాజు సంగీతాన్ని కె. ఎం. నాయుడు నిర్మాణ నిర్వహణను, విశ్వనాథం దర్శకత్వాన్ని చేపట్టారు. జయలక్ష్మి పిక్చర్స్ విడుదలచేసే 'ఖడ్గవీర'ను జె. ఎం. కృష్ణంరాజు, కె. శోభనాచలంగార్లు నిర్మిస్తున్నారు.

రాబిన్ హుడ్‌గా కాంతారావు

శ్రీ చంద్ర సూర్యనారాయణ విజయరాణి మూవీస్ పేరిట రాబిన్‌హుడ్ సాహస కృత్యాల ననుసరించి ఒక వీర, ధీర, శృంగారరస ప్రధానమైన జానపద చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాబిన్‌హుడ్‌గ శ్రీ కాంతారావు నటించనున్న ఈ చిత్రానికి జి. కె. మూర్తి సంభాషణలను, టి. వి. రాజు సంగీతాన్ని జి. విశ్వనాథం దర్శకత్వాన్ని నిర్వహించగలరని తెలుస్తోంది.

కన్నకూతురిపట్ల కసాయివానిలా ప్రవర్తించిన తండ్రి

కుటుంబరావు (నాగభూషణం) పార్వతమ్మ (మాలతి) గార్లకు యిద్దరు కుమార్తెలు. జ్యేష్ట పుత్రిక దేవకికి పెండ్లయింది. అగర్భ శ్రీమంతుడయిన కుటుంబరావు అల్లుణ్ణి యిల్లరికం వుంచుకుందా మనుకుంటాడు తన కుమార్తెను అత్తవారింటికి పంపడు. ఒకరోజు కుటుంబరావు వ్యాపార సంబంధంగా బొంబాయి వెళ్ళాడు. ఇదే అదనుకొని పార్వతమ్మ తన కుమార్తె దేవకిని ఆమెభర్త రఘుయింటికి పంపిస్తుంది. అవిటి భర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఆదర్శ గృహిణిగా తన ధర్మాన్ని నిర్వర్తిస్తూవుంది. బొంబాయి నుండి కుటుంబరావు తిరిగిరాగానే



"పెత్తందార్లు"లో ప్రభాకరరెడ్డి, విజయలలిత

తన కుమార్తె కనిపించక పోయేసరికి ప్రళయకాల రుద్రుడవుతాడు తన కు దేవకికి ఏలాటి సంబంధం లేదని పరిపెట్టుకుంటాడు.

తన భర్తకు వైద్యసహాయం చేస్తే, మామూలు మనిషి అవుతాడనే నమ్మకం దేవకికి కల్గింది. వైద్యానికి డబ్బు అవసరమయింది. అభిమానాన్ని చంపుకుని తన తండ్రిదగ్గరకు వెళ్లి ధన సహాయాన్ని కోరింది. కన్నతండ్రి కసాయివాడిలాగా ప్రవర్తించాడు. 'నువ్వెవ్వరు', అని కన్నకూతుర్ని ప్రశ్నించాడు. దాంతో పూరుక్కోక సూటిపోటి మాటలతో దేవకి మనస్సును నొప్పించాడు. 'క్షమించండి నాన్నా నేను మీకు కష్టం కల్గించివుంటే మన్నించండి' అంటూ దీనంగా వెళ్లిపోయింది. ఈ కరుణ రసాత్మకమయిన ఘట్టాన్ని దర్శకుడు అయ్యన్‌మూర్తి 'ఆడజన్మ'కుగాను చిత్రీకరించారు. ఈ సన్నివేశంలో దేవకికిగా జమున నటించింది. ఇందులో దేవకి భర్త రఘుగా హరనాథ్ నటిస్తున్నారు. శ్రీ డి. వి. రాజు నిర్మిస్తున్న ఈచిత్రంలోని ముఖ్యపాత్రలను జమున, గీతాంజలి, మాలతి, హరనాథ్, నాగభూషణం, రాజబాబు, నాగయ్యగార్లు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కన్నప్ప కెమరాను, దుర్గా నాగేశ్వరరావు సహాయదర్శకత్వాన్ని



"అమ్మకోసం"లో అంజలీ దేవి



"ఖడ్గవీర"లో కాంతారావు, జ్యోతిలక్ష్మి

నిర్వహిస్తున్నారు.

* * *

ప్రముఖ నవలా రచయిత్రి కోడూరు కౌసల్యాదేవి వ్రాసిన ప్రసిద్ధ నవల 'సుప్రభాతం' సుప్రజావారి రానున్న చిత్రానికి కథాంశం అయింది. భమిడిపాటి రాధాక్రిష్ణ మాటల విభాగానికి కర్త అయితే, నిర్మాణ నిర్దేశకత్వానికి అయ్యన్ మూర్తి భర్త. కథానాయిక పాత్రను జమున పోషించగలరని, షూటింగు సెప్టెంబరులో 'ప్రారంభం కాగలదని

సినిమా

దర్శక నిర్మాత అయ్యన్‌మూర్తి వెల్లడించారు.

* * *

శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ శ్రీకాంత్ ప్రొడక్షన్స్, శ్రీరాజ్ ఆర్ట్స్ ఫిలింస్, వి. జి. డి. పిక్చర్స్, పద్మశ్రీ పిక్చర్స్ వారి రానున్న చిత్రాలకు సంభాషణలు సమకూర్చుతున్నారు. ఆయన వ్రాసిన 'కీర్తిశేషులు' నాటకాన్ని సినిమాటిక్‌గా తయారుచేస్తున్నట్లు వెల్లడించారు. 'ఒకేసారి' ఎక్కువ చిత్రాలకు పని చెయ్యడంవల్లయే ఒక్కదానికి పరిపూర్ణ న్యాయం చేకూరదనే భావం నాకుంది. అందుకే నేను చాలా చిత్రాలను అంగీకరించలేదు' అన్నారు భమిడిపాటి.

ఒకపూటే భోజనం

గత నెలలో శ్రీమతి జమునను చూచి నప్పటికి, ఈ నెలలో ఆమెను చూచి నప్పటికీ ఆమె పర్సనాలిటీలో ఎంతో మార్పు కనిపించింది. హీరో నాగేశ్వరరావుగారి లాగే, ఈమెకు కూడా వయస్సు పెరుగుతున్నకొద్దీ, గ్లామర్ కూడా పెరగడం ఆశ్చర్యంగా వుంది. జమునముఖంలో ప్రత్యేక ఆకర్షణ గోచరిస్తోంది. ఇటీవల వాహినీ స్టుడియోలో ఆమెను 'ఆడజన్మ' షూటింగు సమయంలో కలిసాను. 'ఏమిటండీ, మీరు రాను రాను క్రొత్త హీరోలాగా కనిపిస్తున్నారే. మీ గ్లామర్ నిత్యనూతనంగా వుండడానికి గల కారణాన్ని చెప్పగలరా?' అని ప్రశ్నించాను. ఆమె నవ్వి 'మరేం లేదండీ. మన మనస్సు నిష్కళంకంగా వుండడం ఒకటి. ఎవర్నీ నొప్పించకుండా వుండడం మరొకటి. ఇవిగాక నేను ప్రతిరోజూ వుదయం పూట షటిల్‌కాక్ ఆడుతున్నాను. వ్యాయామం చేస్తున్నాను. ఉదయం టిఫిన్ తీసుకోక, ఒకపూట భోజనం చేస్తాను. రాత్రుళ్లు వెజిటేబుల్ సూప్‌తో సరిపెట్టుకుంటాను.' అంది.

జమున సెట్లోవుంటె చాలా సరదాగా వుంటుంది. నవ్వుతూ నవ్విస్తూ, జోక్స్ విసురుతూ గంటలను నిముషాలు చెయ్యగలిగే సామర్థ్యం వుంది. తనేమో, తన పనేమో చూసుకుంటూ అనవసర ప్రసంగాలకు దూరంగా వుండడం ఈమెలోని ప్రత్యేక లక్షణం. ఉత్తమ నటిలాగానే గాక, వుత్తమ యిల్లాలుగా ప్రశంసింపబడే జమున వుత్తమ వ్యక్తి కూడా.


* * *

మనకున్న బాక్సాఫీస్ దర్శకులందరూ హిందీ చిత్రరంగానికి సన్నిహితులు కావడంచేత, మనకు దర్శకులు కరువయ్యారు. బాక్సాఫీస్ దర్శకులుగా వినుతికెక్కిన శ్రీయుతులు తాతినేని ప్రకాశ

సినిమా డైరీ

- "శ్రీకృష్ణవిజయం" చిత్రానికిగాను నటిహేమమాలిని చేసిన నృత్యాన్ని శ్రీ కామేశ్వరరావు ప్రసాద్‌స్టుడియోలో ఏప్రిల్ 1, 2, 3 తేదుల్లో చిత్రీకరించారు.
- "ఆడజన్మ" షూటింగు వాహినీలో మార్చి 23 నుండి 31 వరకు జరిగింది. శ్రీ అయ్యన్ మూర్తి దర్శకత్వంలో జమున, నాగభూషణం, మాలతి, రాజబాబు, [illegible]జలి పాల్గొన్నారు
- "కోడలు దిద్దిన కాపురం" రికార్డింగు మార్చి 30న వాహినిలో శ్రీ వి. శివరాం అధ్వర్యంలో జరిగింది. శ్రీ టి. వి. రాజు సంగీతసారథ్యంలో ఈశ్వరి, బాలసుబ్రహ్మణ్యంలు పాడారు.
- "చిట్టితల్లి" షూటింగు ఏప్రిల్ 1 నండి 3 వరకు గోల్డెన్‌లో జరిగింది. శ్రీ జి. కె. మూర్తి దర్శకత్వంలో భారతి, హరనాథ్, బేబిరాణి పాల్గొన్నారు.
- "దసరాబుల్లోడు" షూటింగు యొక్క మొదటి షెడ్యూలు పూర్తయింది. శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ దర్శకత్వంలో నాగేశ్వరరావు, వాణిశ్రీ, పద్మనాభం, చంద్రకళ పాల్గొన్నారు.
- మాతా పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రానికి శ్రీ పి. సి. రెడ్డి దర్శకుడు. కథానాయిక జమున, ముఖ్యపాత్రలను హరనాథ్, పద్మిని, శ్రీ అక్కినేని కుమారుడు ధరించగలరని తెలుస్తోంది.


తప్పక చూడండి!
వీర, శృంగార హాస్యరస ప్రధానమైన మహోజ్జ్వల చిత్రం!
శ్రీగౌతమ్ పిక్చర్స్ వారి
ఆలీబాబా 40 దొంగలు
దర్శకత్వం
బి.విఠలాచార్య
నిర్మాత
యన్.రామబ్రహ్మం
VIJAYA
డిస్ట్రిబ్యూటర్స్ ఆంధ్ర గౌతమిపిక్చర్స్, సీడెడ్: విజయాపిక్చర్స్, నైజాం శ్రీనేషనల్ ఆర్ట్ పిక్చర్స్, మైసూరు సదరన్ మూవీస్



“భలేపాప”లో బేబిరాణి, కె. ఆర్. విజయ

రావు, ఆదుర్తి సుబ్బారావు, ప్రత్యగాత్మ, మధుసూదన రావుగార్లు హిందీ నిర్మాతలకు ఆప్తులయ్యారు. తెలుగురంగం ద్వారా లైమ్‌లైటులోకి వచ్చిన యీ ప్రముఖ దర్శకులు పాలుకు ఒక చిత్రాన్నయినా డైరెక్టుచెయ్యడం సమంజసం. ఈ ప్రముఖ దర్శకులవద్ద శుశ్రూషచేసిన కొందరు నేటి తెలుగు చిత్రరంగపు బిజీ దర్శకులయ్యారు. శ్రీ తాతినేని రామా

సినిమా

రావు, శ్రీ పి. సి. రెడ్డి, శ్రీ వి. రామచంద్రరావు గార్లకు మంచి డిమాండ్ వుంది. ప్రజల టేస్టును ఒక ప్రక్క, నిర్మాతల పెట్టుబడిని మరొకప్రక్క దృష్టిలో పెట్టుకుని, మంచి చిత్రాలని అందివ్వగలరని ఆశించవచ్చు.



“పగ సాధిస్తా”లో విజయలలిత, కృష్ణ

‘ఇదే సమయం’

హరనాథ్ కు అన్నీ వున్నాయ్. అదృష్టం కూడా వుంది. కానీ హరనాథ్ కోరదగిన స్థానంలో లేడేనన్న బాధ చాలామందికి వుంది. కారణం ఎవ్వరికీ తెలియదు. హరనాథ్‌కు సుందరరూపం వుంది; మంచి వాయిస్ వుంది; భావయుక్తంగా సంభాషణలను చెప్పే సామర్థ్యం వుంది. ఏ పాత్రకయినా సరిపడే పర్సనాలిటీ వుంది. ఏ పాత్రనయినా పోషించగలడనే నమ్మకం వుంది. హరనాథ్ నటిస్తే నిర్మాతల డబ్బుకు లోటు రాదనే ధైర్యం వుంది. ప్రజల్లో కూడా హరనాథ్ కు మంచి ఫాలోయింగ్ వుంది.



శ్రీ జి. ఎ. రావుగారి కుమార్తె, శ్రీ వి. ఎస్. మూర్తిగారి శిష్యురాలు అయిన కుమారి సుబ్బలక్ష్మి భరతనాట్యం అరంగేట్రం ఇటీవల ప్రముఖుల సమక్షంలో జరిగింది. డా॥ సి. వి. రాజమన్నార్ ప్రదర్శనకు వచ్చి చిరంజీవిని ఆశీర్వదించారు.

ఇప్పుడు పత్రికలో ఎక్కడవిన్నా హరనాథ్ పేరే. చాలామంది హరనాథ్ ను హీరోగా పెట్టుకోవా అనుకుంటున్నారు.

* * *

ఇటీవల నటుడు శోభన్‌బాబు రాత్రింబవళ్లు షూటింగుల్లో పాల్గొన్నాడు. జీవనం (బంగారుతల్లి) అవుట్‌డోర్‌లో పాల్గొన్నాడు. ఓవర్ ఎగ్జర్షన్ కారణంగా మంచాన పడ్డాడు. ఇప్పుడు ఫర్వాలేదు. స్వస్థత చేకూర్చుకుంటున్నాడు.

ప్రస్తుతం శోభన్ డజను చిత్రాల్లో నాయకపాత్రను ధరిస్తున్నాడు.

*   *   *

యువద్భారత ప్రశస్తి నందుకున్న దర్శకుడు శ్రీ చాణక్య. ఆయన పట్టిందల్లా బంగారం. సిరుకూడా ఎక్కువగా వర్క్ చెయ్యడంవల్ల అస్వస్థతకు గురి అయ్యారు. డాక్టర్ల సలహాపై పక్షం రోజులు విశ్రాంతి తీసుకుంటున్నారు. 'బంగారు తల్లి' చిత్రాన్ని శ్రీ చాణక్య అత్యద్భుతంగా రూపొందించారు.

*   *   *

శ్రీ విశ్వేశ్వరరావు జ్యోతిసినీ సిండికేటు

మీకు తెలుసా?

ప్రముఖ దర్శక నిర్మాత శ్రీ శ్రీధర్ తాము నిర్మించనున్న హిందీచిత్రంలో ఒక కొత్తమ్మాయిని పరిచయం చెయ్యబోతున్నారు. ఆమె పేరు అనుపమ. (మరాఠీ నటి)

నటి హేమ మాలిని 15 హిందీ చిత్రాల్లో కథానాయిక నటిస్తున్నదట. ఒకప్పుడు వైజయంతిమాలకు వున్న డిమాండ్ యిప్పుడు ఈమెకు వున్నదట.

నటి జయంతి ప్రసవించిన తర్వాత నటించనున్న కన్నడ చిత్రం ఏప్రిల్ 15 న (షూటింగు) ప్రారంభమవుతుంది.

బ్యానర్‌లో పెద్ద తారాగణంతో నిర్మించిన 'పెత్తందర్లు' ఏప్రిల్ ఆఖరి వారంలో విడుదలవుతుంది. శ్రీ రామారావు కథానాయకుడుగా శ్రీ సి. ఎస్. రావ్ డైరెక్టు చేసిన ఈ సాంఘిక చిత్రంలోని ప్రధాన పాత్రలను సావిత్రి, విజయనిర్మల, సంధ్యారాణి, హేమలత, రమాప్రభ, నాగభూషణం, రేలంగి, ప్రభాకరరెడ్డి మరియు శోభన్‌బాబు పోషించారు.

*   *   *

తెలుగు ప్రేక్షకులకు సరోజాదేవిమీద ప్రత్యేక అభిమానంవుంది. అందుకే ఆమె నాయికగా నటించిన చాలా చిత్రాలు వందరోజుల పండుగను జరుపుకున్నాయి.



"పసిడి మనసులు"లో శోభన్‌బాబు, విజయలలిత

ఆ తర్వాత ఆమెకు పెండ్లయింది. పెండ్లయిన తర్వాత సరోజాదేవి నాయికగా నటించిన మొదటి తెలుగు చిత్రం భవానీ ఫిలింస్‌వారి 'మాయనిమమత'. శ్రీ బాపయ్య సంతులు నిర్మించిన' ఈ చిత్రంలో శ్రీ రామారావు నాయకుడు. ఈ చిత్రానికి సూరి మాటలను, అశ్వత్థామ సంగీతాన్ని' ఎల్లప్ప చాయను నిర్వహించారు. శ్రీ ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి నిర్వహణలో నిర్మితమయిన 'మాయనిమమత' లోని ప్రధాన పాత్రలను శోభన్‌బాబు, నాగభూషణం, రాజబాబు, లక్ష్మి, రమాప్రభ, హేమలతలు పోషించారు.

*   *   *


శ్రీ ఎన్. టి. ఆర్. హీరోగా నటిస్తున్న శ్రీ కాంత్ ప్రొడక్షన్స్‌వారి షూటింగు శ్రీ సి. ఎస్. రావ్ దర్శ



"మూగప్రేమ"లో వాణిశ్రీ



చంద్రమోహన్‌కి డా॥ గాలి బాలసుందరరావుగారి కుమార్తె చి॥ సౌ. జలంధరకు మద్రాసులో వివాహం జరిగినప్పుడు తీసిన ఫోటో



“ఖడ్గవీర”లో రాజశ్రీ, కాంతారావు

సినిమా

కత్వంలో మార్చి 17 న. సినిస్‌లో ప్రారంభమైంది. శ్రీ సుందరలాల్ నహతా నిర్మించే ఈ చిత్రం తమిళంలో బహుళ ప్రజాదరణ నందుకుంది. తెలుగు చిత్రానికి భమిడిపాటి మాటలను వ్రాశారు.

* * *

శ్రీ నందమూరి నాయకుడిగా నటించే మరొక చిత్రం 'శ్రీకృష్ణ విజయం'. ఇందులో నాయికలు ముగ్గురు. శ్రీ ఎం. ఎస్. రెడ్డి నిర్మించే ఈ పౌరాణికానికి శ్రీ కామేశ్వరరావు దర్శకుడు. షూటింగు మార్చి 25 న ప్రసాద్‌లో ప్రారంభమైంది.

అనేక బాక్సాఫీస్ చిత్రాలను నిర్మించిన శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ దర్శకత్వం నెరవుతున్న 'దసరా బుల్లోడు' చిత్రం యొక్క షూటింగు అమలాపురంలో మార్చి 26 న ప్రారంభమైంది. ఈ షెడ్యూలులో శ్రీ అక్కినేని, వాణిశ్రీ, పద్మనాభం, చంద్రకళ పాల్గొన్నారు.

* * *

'గోవుల గోపన్న' చిత్రాన్ని నిర్మించిన శ్రీ శ్రీధరరావు జూన్‌లో మరొక సాంఘికాన్ని ప్రారంభించే ప్రయత్నాలను పూర్తి చేశారు. శ్రీ నాగేశ్వరరావు నాయక పాత్రను పోషించడానికి అంగీకరించారు. ఈ చిత్రాన్ని వి. రామచంద్రరావు డైరెక్టు చెయ్యగలరని తెలుస్తుంది.

* * *

శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి నిర్మించిన 'ధర్మదాత' చిత్రంలో శ్రీ అక్కినేని ద్విపాత్రాభినయం అపూర్వంగా వున్నట్టు రషెస్ చూసిన వారి అభిప్రాయం. శ్రీ సంజీవి దర్శకత్వంలో తయారయిన ఈ చిత్రంలోని ముఖ్య భూమికలను నాగేశ్వరరావు, నాగభూషణం, పద్మనాభం, రేలంగి, జానకి, కాంచన, అనితలు ధరించారు. శ్రీ చలపతిరావు సమకూర్చిన సంగీతపు బాణీలన్నీ హిట్ కాగలవని పాటలు విన్న వాళ్ళు చెప్తున్నారు.

* * *

నటి, నిర్మాత, దర్శకురాలయిన

శ్రీమతి సావిత్రి తల్లి సుభద్రమ్మ తమ 52 వ యేట దైవ సాన్నిధ్యా నందు కున్నారు.

* * *

నవభారత్ ప్రొడక్షన్స్ తాతినేని రామారావు దర్శకత్వంలో అతి త్వరలో ఒక సాంఘికాన్ని ప్రారంభిస్తారు. ఈ చిత్రంలోని నాయిక పాత్రలకు కొత్త తారలను పెడదామనే వుద్దేశ్యం నిర్మాతలు పి. వి. సుబ్బారావు, గుళ్లపల్లి నాగేశ్వరరావుగార్లకు కల్గింది. ఈ చిత్రానికి హీరో నాగేశ్వరరావుగారు. మంచి పర్సనాలిటీ వున్న అమ్మాయిలు ఆ పాత్రలకు ప్రయత్నించవచ్చు.

—శ్రీనివాస్

అవీ..ఇవీ...

ఉగాది కల్చరల్ అకాడెమీ

స్థానిక ఉగాది కల్చరల్ అకాడెమీ పద్మభూషన్ ముళుకుట్ల రామబ్రహ్మం, పద్మశ్రీ ఘంటసాల, పద్మశ్రీ రేలంగి, ఊర్వశి శారద గార్లను రామారావు కళామంటపంలో ఘనంగా సత్కరించారు. సభకి మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జి. రామానుజంగారు అధ్యక్షత వహించారు. శ్రీ కస్తూరి రంగాచారిగారు సన్మానితులకు మొమెంటోలను అందజేశారు. శ్రీయుతులు బి. ఎన్. రెడ్డి, గుమ్మడి, ధూళిపాళ, కె. వి. చలం, కార్తికేయన్ మొదలైన వారు ప్రసంగించారు. వినోద కార్యక్రమం అనంతరం కార్యదర్శి శ్రీ ఎం. పి. శ్రీరాములుగుప్త వందన సమర్పణ చేశారు.


* * *

పూనా ఆంధ్రసంఘం వార్షికోత్సవం ఈమధ్యనే జరిగింది. ఆటలపోటీలు నాటికల పోటీలు జరిగాయి.

ఈ క్రింది వారిని 1970 వ సంవత్సరానికి కార్యవర్గం సభ్యులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు శ్రీ జి. ఎల్. వెంకట్రామం, ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. సత్యనారాయణ, కార్యదర్శి శ్రీబి. ఎన్. ప్రకాశరావు, కోశాధికారి శ్రీ వి. వి. రమణరావు, శ్రీ జి. కృష్ణారావు, శ్రీ బి. శంకరరావు. శ్రీ ఎం. సుబ్బారావు శ్రీ ఎ, సుబ్రహ్మణ్యం శ్రీ కొండన్న కూడ ఎన్నికైనారు.

* * *

ఆంధ్రా అసోసియేషన్ నాగపూర్ వారు మార్చి 13,14,15 తేదులలో కీ. శే. భుజంగరావు వాయుడు స్మారక నాటిక పోటీలను జరిపారు.



ఖమ్మంమెట్టు ఆంధ్రపత్రిక ఏజంటు శ్రీ కారంసెట్టి చిన్న నరసయ్యగారి ప్రథమ పుత్రిక చి॥ సౌ॥ శ్రీదేవికి, శ్రీ రేణుగుంట్ల వీరయ్యగారి ద్వితీయ పుత్రుడు చి॥ ఆంజనేయులుకి ఇటీవల వైభవంగా వివాహం జరిగింది. వివాహ మహోత్సవానికి పలువురు ప్రముఖులు విచ్చేసి వధూవరులని ఆశీర్వదించారు.

తారకా ఆర్గనైజర్స్

'తారకా ఆర్గనైజర్స్', హైదరాబాదువారు 'సాధారణ' ఉగాది సందర్భంగా, రాష్ట్రస్థాయిలో నిర్వహించిన 'వచన కవితా పోటీ'లోని విజేతలు:—

అత్యుత్తమ కవిత : 'ఆఖరి మజిలీ' కవి : శ్రీ శాంతిస్వరూప్, హైదరాబాదు.

ఉత్తమ కవితా బహుమతులు పొందినవారు:
శ్రీ బి. పాండురంగారెడ్డి—కర్నూలు
శ్రీ వి. నాగేశ్వరరావు— ఏలూరు.
శ్రీ వై. . ఎస్. వి. ప్రసాదరావు—ఏలూరు
శ్రీ పి. హెచ్. పాండురంగమూర్తి—హైదరాబాదు.
శ్రీ వై. వి. రామకృష్ణారావు—హైదరాబాదు.
శ్రీ పి. హెచ్. చంద్రం—హైదరాబాదు.
శ్రీ పి. గోపిమోహనరావు—ఉజ్జయిని.
కుమారి వి. రాజేశ్వరి—తిరుపతి.
కుమారి నగరం ఉమ— సికింద్రాబాదు.



ఉగాది కల్చరల్ అకాడమీ వారు శ్రీ రేలంగికి పద్మశ్రీ బిరుదు వచ్చిన సందర్భంగా సన్మానం జరిపినప్పుడు ఆయనకి మొమెంటోని అందజేస్తున్న అకాడెమీ స్థాపకులు శ్రీ కస్తూరి రంగాచారి.

తోడుకోసం

రచన: శ్రీ గంధవరపు వెంకట్రావు, క్రౌన్ 8వొ, 294 పేజీలు. వెల: రూ 5. ప్రచురణ: రవిచంద్రా పబ్లికేషన్స్, రాజాం, [శ్రీకాకుళం జిల్లా].

పుస్తకాలు

ఇటీవల రాజకీయపు ఒడుదుడుకులతో కావలసినంత పేరు తెచ్చుకున్నది. హైదరాబాదు అటువంటి హైదరాబాదు వాతావరణంతో, ప్రాంతీయపు పదజాలంతో చిత్రంగా తయారైన, విచిత్రమయిన నవల ఇది.

అసలీ నవలను రచయిత సాంఘికంగా చేదామనుకున్నారో, డిటెక్టివ్‌గా చిత్రిద్దామనుకున్నారో కాని, మొత్తంమీద అట్లూ ఇటూ కాకుండా తయారయింది.

నాయిక అరుణకు అఖండమైన తెలివితేటలు అంటగట్టడంలోనూ, నాయకుడు పాలరాముడికి అనమానమయిన భుజబలం ఆపాదించటంలోనూ రచయిత చాలా శ్రమపడ్డారు.

రెండు కాపరాలు స్థిరపడటం, మరిరెండు పెళ్ళిళ్ళు జరగటం, సంఘంలో చెడు అనేది పూర్తి మంచితనంగా మారిపోవడం— ఇవి దాదాపు మూడు వందల పేజీలలో చెప్పుకోతగ్గ విశేషాలు.

ఇందులో వచ్చే పాత్రలు పేర్లు— ఆర్.ఎస్.ఎన్. గోపాలం, టి. ఎన్. ఆచార్యరెడ్డి వంటివి విడూరంగానూ ఎబ్బెట్టుగానూ కనిపిస్తాయి.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం అవసరమా?— అనే ప్రశ్నకు అవసరంలేదు అని రచయిత నాయిక ముఖతా చెప్పిస్తున్నారు.

రచయిత కృషి అభినందనీయం.

ఇడియట్ (సంయుక్త నవల)

రచన: శ్రీయుతులు పురాణం సుబ్రహ్మణ్య శర్మ, గొల్లపూడి మారుతీరావు, కొమ్మూరి వేణుగోపాలరావు, క్రౌన్ 8 వొ 459 పేజీలు, వెల: రూ 7. ప్రచురణ: అరుణ పబ్లిషింగ్‌హౌస్, ఏలూరురోడ్డు, విజయవాడ—2.

వెర్రి వెయ్యి విధాలన్నారు. అయినా, ఎవరి వెర్రి వాళ్ళకానందం. అదే కవచమయింది ఈ నవలలో రంగమ్మకు. సి. పి. ఎస్.రావు గార్నీ, పిల్లల్నీ ఒక ఆటాడించి అంటే ముట్టనట్టున్నదంటే, ఇంతకు మించిన గొప్పవేదాంతం మరొహటుందా?—

అభిమానం పుడితే, నెత్తెక్కించుకోవటం, బుద్ధి తిరిగితే పడదిట్టి పొయ్యడం. ఆవిడ వంటా పెట్టూ ఎవరికీ రావు. ఆవిడ విసిరేసినట్టు గిన్నెలూ చెంబులూ మరెవరూ గిరాటేయలేరు కూడా.

పెద్దవాడు కృష్ణ ఇల్లు పట్టడం మానేశాడు. కుసుమని ప్రేమించాడు. పెళ్ళాడి ఇల్లటం ఉండిపోయాడు. కన్నకూతురు శ్యామల వాడెవడి వలలోనో పడి, చెడి, చివరికి కులంగాని కులంలో కలిసిపోయింది. రెండోవాడు మోహన్ మరీ బరితెగించిపోయాడు, కొడీ మూకల్లో కలిశాడు. ఇవన్నీ చూసి రావుగారు మంచం పట్టినా రంగమ్మ మట్టుకి చలించలే. రావుగారి జబ్బు తగ్గినా రంగమ్మ వెర్రి మాత్రం కుదరలేదు. పైగా ముదిరింది. పిచ్చాసుపత్రిలో చేరిన రంగమ్మ తనని చూడటానికి వచ్చిన రావుగారితో మీరు కూడా రాకూడదూ ఇక్కడికి? అంటుంది. ఈ ఒక్క ముక్కలో ఎంత అర్థమయినా వుంది.

కనకలత, జగదాంబ చక్కని పాత్రలు.

డాక్టర్, పానకాలరావుని స్వర్గానికి పంపిస్తూ పురాణంవారు అందించిన కథకు మారుతీరావు చిన్న ఫ్లాష్‌బ్యాక్ ఇచ్చి కొమ్మూరి వారికి బదలాయించారు. కొమ్మూరి వారు కథను కంచికి పంపిస్తూ, ఇడియట్‌ను అలానే మిగిల్చారు.

మొదట్లో నడక కాస్త మంద మనిపిస్తుంది. రాను రాను టెంపో పుంజుకుని పాఠకులను ఆకట్టుతుంది. రక్తికట్టిన ఈ సంయుక్త నవల యువకులను తప్పక ఆకర్షిస్తుంది.

(1) చిత్రకారుడి భార్య

రచన: శ్రీ మురయా, 164 పేజీలు.

(2) చేదు నిజాలు

శ్రీమతి పరిమళాసోమేశ్వర్, 144 పేజీలు. ఒక్కొక్కటి రెండేసి రూపాయలు. ప్రచురణ: యం. శేషాచలం అండ్‌కో., మద్రాసు, మచిలీపట్నం, సికింద్రాబాదు.

మనిషిని పోలిన మనిషి ఉన్నట్టే, కథను పోలిన కథలు ఈనాడు మనకి తారసపడు తున్నాయి. ఇప్పుడీ మొదటి నవల చదువుతూంటే లోగడ చదివిన దుఃఖితులు అనే నవల చట్టున జ్ఞాపకానికి వస్తుంది. కారణం?— అదీ ఒక చిత్రకారుణ్ణి గురించిన కదే. ఇతివృత్తంలో రెండింటి ఎక్కువ తేడాలు కనిపించవు. అయితే— ఎత్తుబడిలో, నడకలో, పాత్రల పరిచయంలో, రచనా విధానంలో దేని విశిష్టత దానిదే.

'దుఃఖితులు'లో బొమ్మల భద్రం కటిక దారిద్ర్యాన్ని ఈదుకు వస్తే, మురయాగారి శ్యామసుందరం ఐశ్వర్యంలో మునిగి తేలాడు. నాయకులిద్దరూ గౌతమబుద్ధుడిలా నిష్క్రమించినవారే. అయినా, రెండు రచనల కథావస్తువు ఒకటే అయినప్పుడు పాఠకుల ఆసక్తి తగ్గిపోవటానికి సావకాశముంది.

'చేదునిజాలు' చక్కటి రచన. స్త్రీ హృదయాన్ని వీణతో పోలుస్తారు. తంత్రులను తగుమాత్రం సారించి లాగితే మృదుమధుర నాదాలు వినవస్తాయి, మోటుగా లాగితే ధ్వనులు వికృతం కావడమేగాక తంత్రులు తెగిపోయే ప్రమాదముంది.

సరిగ్గా ఇదే ప్రమాదం జరిగింది రోజా విషయంలో. శర్మ ఏరికోరి మతాంతరంగా రోజాను పెళ్ళి చేసుకున్నాడు. కాని, ఏం లాభం?—తను సుఖపడలేదు, ఆమెని సుఖపెట్టలేదు. ఇందులోని మనస్తత్వాన్ని గ్రహించి మననం చేసుకోవటం, గుణపాఠాలను నేర్చుకోవటం ఈనాటి యువతీ యువకులకు ఎంతయినా అవసరం.

—శివకుమారి

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

